SRI GAYATRI AYURVEDIC MULTI SPECIALITY CENTRE
GIAYS
శ్రీ గాయత్రి ఆయుర్వేదిక్ మల్టీస్పెషాలిటీ సెంటర్

D.No. 58-15-124, Santhinagar, NAD 'x' Road, Visakhapatnam-530016. Ph : 9247011553
Email: srigayatriayurvedavskp@gmail.com

APTEL RNI NO: 62061/2015

# వార్తావళి

తెలుగు దినపత్రిక

వివాహ మరియు గృహ సంబంధమైన శుభ ముహూర్తములు మరియు పుట్టిన తేది, సమయం, పుట్టిన ప్రాంతం నక్షత్రములు బట్టి జాతకములు వ్రాయబడును
బులుసు వెంకట సుబ్రహ్మణ్యం
M.A. Astrology
#135/B,Sector-3, Ukkunagaram, Vizag-32
e*mail : bulusu333@gmail.com
Ph : 70320 34001, 85001 59006

విశాఖపట్నం : శనివారం 10 అక్టోబర్ 2020 | ఎడిటర్ : బులుసు వెంకట సుబ్రహ్మణ్యం | VAARTAVALI TELUGU DAILY | పేజీలు : 8 | రూ. 1.00 | సంపుటి 5 | సంచిక 226

## ఆరోగ్యశ్రీ ఆస్పత్రులలో మెరుగైన వైద్య సేవలందాలి






**అమరావతి, వార్తావళి, అక్టోబర్ 9:** రాష్ట్రంలో కోవిడ్–19 నివారణ చర్యలపై క్యాంప్ కార్యాలయంలో సీఎం శ్రీ వైయస్ సమీక్ష జరిపారు. డిప్యూటీ సీఎం, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని, సీఎస్ నీలం సాహ్ని, డీజీపీ గౌతమ్ సవాంగ్, వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ అనిల్ కుమార్ సింఘాల్, వైద్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కాటమనేని భాస్కర్‌తో పాటు, వైద్య ఆరోగ్య శాఖకు చెందిన పలువురు సీనియర్ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. సమీక్షా సమావేశంలో సీఎం శ్రీ వైయస్ జగన్ ఏమన్నారంటే ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో అత్యంత నాణ్యతతో కూడిన వైద్య సేవలందాలి. దీనిపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి. అన్ని ఆస్పత్రుల్లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. అన్ని ఆస్పత్రుల్లో ఆరోగ్యమిత్రల (హెల్ప్‌డెస్క్)ను నియమించారా? వారెలా పని చేస్తున్నారన్నది అధికారులు చూడాలి. ఒక రోగి ఆస్పత్రికి రాగానే ఆరోగ్యమిత్రలు వారి సమస్య తెలుసుకోవాలి, ఎక్కడికి పోవాలో సూచించాలి. ఆ ఏర్పాట్లు చేయాలి. ఆరోగ్యమిత్రలు తప్పనిసరిగా ప్రొటోకాల్ ప్రకారం పని చేయాలి. ఒక ఆస్పత్రిలో రోగి చికిత్సకు తగిన వైద్య సదుపాయాలు లేకపోతే, ఏ ఆస్పత్రిలో ఆ సదుపాయాలు ఉన్నాయన్నది ఆరోగ్యమిత్ర చూడాలి. అక్కడి వారితో మాట్లాడాలి. వైద్యులతో కూడా మాట్లాడాలి. ఆ విధంగా రోగిని అక్కడికి వారే స్వయంగా పంపించాలి. ఆ ఆస్పత్రిలో చేర్పించాలి. రోగికి అవసరమైన వైద్యం అందుతుందా? లేదా? అన్నది చాలా ముఖ్యం. అది మనం ఆరోగ్యశ్రీ పథకం నుంచి ఆశిస్తున్నాం. ఆరోగ్యమిత్రల పని ఆ విధంగా ఉండాలని కోరుతున్నాము. ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలు, వైద్యుల అందుబాటు, ప్రమాణాలతో కూడిన ఔషధాలు, ఆహారం, శానిటేషన్, ఆరోగ్యమిత్ర (హెల్ప్ డెస్క్).. ఈ ఆరు ప్రమాణాలు అన్ని ఆస్పత్రుల్లో ఉండాలి. ఆరోగ్యశ్రీ ఆస్పత్రులన్నింటిలో ఆ ప్రమాణాలు ఉండి తీరాలి. అదే విధంగా కోవిడ్ ఆస్పత్రుల్లో కూడా నాణ్యతతో కూడిన వైద్యం, వైద్య సదుపాయాలు, మంచి ఆహారం, శానిటేషన్ తప్పనిసరిగా ఉండాలి. కాబట్టి దీనిపై వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి. ఆ ప్రమాణాలు పాటించని ఆస్పత్రులకు కొంత సమయం ఇవ్వాలి. అప్పుడు కూడా అవి మారకపోతే ఆ తర్వాత ప్యానెల్ నుంచి తొలగించాలి. తమకు కోవిడ్ సోకిందని ఎవరైనా భావిస్తే ఏం చేయాలి? ఎవరిని సంప్రదించాలన్నది అందరికీ తెలియాలి. అందుకు ఇప్పుడు మనకు 104 కాల్ సెంటర్ ఉంది. ఆ సర్వీస్ చాలా బాగా పని చేయాలి. అందుకే తప్పనిసరిగా రోజూ మాక్ కాల్స్ చేయాలి. ఇప్పటి వరకు 20.5 లక్షల ఎన్–95 మాస్కులు, 24.5 లక్షల పీపీఈ కిట్లు జిల్లాలకు పంపించడం జరిగింది.

## పాసవాన్‌కు రాష్ట్రపతి, ప్రధాని నివాళి



**ఢిల్లీ:** అనారోగ్యంతో కన్నుమూసిన కేంద్రమంత్రి, లోక్ జనశక్తి పార్టీ(ఎల్‌జేపీ) వ్యవస్థాపక అధ్యక్షుడు రాంవిలాస్ పాసవాన్‌కు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ నివాళులర్పించారు. ఇటీవల గుండెకు శస్త్రచికిత్స చేయించుకొన్న పాసవాన్ గురువారం సాయంత్రం ఎయిమ్స్‌లో తుదిశ్వాస విడిచారు. ఈ ఉదయం భౌతికకాయాన్ని ఢిల్లీలోని ఆయన నివాసానికి తరలించారు. అక్కడ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ప్రధాని మోదీ, భాజపా జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ తదితరులు పాసవాన్ పార్థివదేహానికి అంజలి ఘటించారు. ఆయన కుటుంబసభ్యులను ఓదార్చారు. కేంద్రమంత్రి మృతికి సంతాప సూచకంగా రాష్ట్రపతిభవన్, పార్లమెంట్‌పై జాతీయ జెండాలను అవనతం చేశారు. శనివారం పట్నాలో పాసవాన్ అంత్యక్రియలు జరగనున్నాయి. వర్తమాన రాజకీయాల్లో అత్యంత శక్తిమంతమైన దళిత నాయకుడిగా ఎదిగిన పాసవాన్ గురువారం సాయంత్రం కన్నుమూశారు. ఈ విషయాన్ని ఆయన కుమారుడు, లోక్‌సభ సభ్యుడు చిరాగ్ పాసవాన్ ట్విటర్ ద్వారా వెల్లడించారు. బిహార్ ఎన్నికల సమయంలో పాసవాన్ మృతిచెందడం ఆ పార్టీ వర్గాలను శోకసంద్రంలో ముంచింది.

## దగ్గు జ్వరానికి ముందే ఈ 4 లక్షణాలు బయటపడతాయి !




కరోనా మహమ్మారి ప్రస్తుతం ప్రపంచంలోని ప్రతి ఒకరిని ప్రాణ భయం ఎలా ఉంటుందో చూపిస్తుంది. ఈ మహమ్మారి సోకి వేలకొద్ది ప్రజలు పిట్టల్లా రాలిపోతున్నారు. రోజు ప్రపంచ వ్యాప్తంగా లక్షల్లో పాజిటివ్ కేసులు వెలుగులోకి వస్తున్నాయి. అయితే కరోనా సోకినా విషయం ఎంత వేగంగా తెలుసుకోగలిగితే అంత ప్రమాదం తప్పుతుంది అని వైద్యులు చెప్తున్నారు. ఈ వైరస్ పట్ల అస్సలు నిర్లక్ష్యం వద్దు. దీనికి సంబంధించి ఏ చిన్న లక్షణం బయటపడినా.. వెంటనే చికిత్స తీసుకోండి. ఇతరులకు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు పాటించండి. ఎందుకంటే.. కరోనా వైరస్ అందరిలో ఒకేలా ఉండదు. ఒక్కొక్కరిపై ఒక్కో రకమైన ప్రభావాన్ని చూపుతుంది. ముఖ్యంగా 60 ఏళ్లు పైబడిన వృద్ధులు డయాబెటీస్ తదితర వ్యాధులతో బాధపడేవారు తప్పకుండా జాగ్రత్తలు పాటించాలి. అలాగే చిన్న పిల్లలు ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలి. కాబట్టి ప్రతి ఒక్కరూ కరోనా పై అవగాహన పెంచుకోవాలి. దగ్గు జ్వరం గొంతు నొప్పి వేధిస్తుంటే తప్పకుండా కరోనా పరీక్ష చేయించుకోవాలి. అయితే ఈ లక్షణాలు కంటే ముందే మరికొన్ని ముందస్తు లక్షణాలు కరోనాను సూచిస్తాయట. అవేంటో తెలుసుకుంటే.. వైరస్ మిమ్మల్ని పూర్తిగా స్వాధీనం చేసుకొనే లోపే కరోనా ను మీ నుండి తరిమి కొట్టవచ్చు. ఆ లక్షణాలు ఏమిటో ఇప్పుడు చూద్దాం.. ఇప్పటివరకు కరోనా వస్తే.. జ్వరం దగ్గు గొంతు నొప్పి అని ప్రధాన కారణాలే చెప్పేవారు. అవే కాకుండా కొంతమంది కరోనా బాధితుల్లో వేరే లక్షణాలు కూడా కనిపిస్తున్నాయట. తలనొప్పి వాసన రుచి చూడలేకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తున్నాయట. ఈ నేపథ్యంలో కరోనా కేవలం శ్వాసకోశ వ్యవస్థ మీదే కాకుండా కొంతమంది బాధితుల్లో నాడీ వ్యవస్థపై కూడా ప్రభావం చూపుతుందని నిపుణులు చెప్తున్నారు. ఈ సందర్భంగా 4 రకాల నాడీ సమస్యలను గుర్తించారు. అన్నాల్స్ ఆఫ్ న్యూరోలజీ అధ్యయనంలో పేర్కొన్న వివరాల ప్రకారం.. కరోనా బాధితుల్లో ఎక్కువ మందికి నాడీ సంబంధ లక్షణాలు కనిపిస్తున్నాయని స్టడీలో తెలిపారు. తలనొప్పి మైకం స్ట్రోక్ అప్రమత్తంగా ఉండలేకపోవడం వంటి నాలుగు లక్షణాలు వారిలో కనిపిస్తున్నాయట. మరికొందరు బాధితుల్లో వాసన రుచి చూడలేకపోవడం వంటి సమస్యలు కనిపిస్తున్నాయి.

## ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్‌కు బెయిల్ మంజూరు



బీహార్ రాష్ట్ర అసెంబ్లీకి త్వరలో ఎన్నికలు జరుగనున్నాయి. ఈ తరుణంలో ఆ రాష్ట్ర ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ) చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్‌కు జార?ండ్ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. గడ్డి కుంభకోణం (దాణా స్కాం)లో లాలూ ప్రసాద్ దోషిగా తేలారు. దీంతో ఆయన జైలు జీవితం గడుపుతున్నారు. ఈ క్రమంలో ఈ బీహార్ మాజీ ముఖ్యమంత్రికి జార?ండ్ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. అయితే, లాలూ ప్రసాద్ యాదవ్ ఇప్పటికే దాణా కుంభకోణం కేసులో దోషిగా తేలి జైలుశిక్ష అనుభవిస్తున్నారు. మరోవైపు దుమ్కా ఖజానా కేసు కూడా ఇంకా పెండింగ్‌లోనే ఉంది. ఈ నేపథ్యంలో లాలూకు ప్రస్తుతం బెయిల్ మంజూరైనా జైలు నుంచి బయటకు వచ్చే అవకాశం మాత్రం లేదు.


## ఏపీలో మొట్టమొదటి పైలెట్ ట్రైనింగ్ సెంటర్



ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటి పైలట్ శిక్షణా కేంద్రం ఏర్పాటు కానుంది. హైదరాబాద్ బెంగుళూరు ఎయిర్ పోర్టులకు సమీపంలో ఉన్న కర్నూలు ను రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. మరోవైపు కర్నూలు ఎయిర్ పోర్టును విజయదశమి సమయానికి అందుబాటులో తీసుకువచ్చేలా ప్రయత్నాలు చేస్తున్నారు. రాష్ట్ర విభజన అనంతరం నవ్యాంధ్రప్రదేశ్ ఒక్కొక్కటీ సమకూర్చుకుంటోంది. ఇందులో భాగంగా తొలి పైలట్ శిక్షణా కేంద్రాన్ని కర్నూలులో ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఇటు హైదరాబాద్ అటు బెంగుళూరు ఎయిర్ పోర్టులకు సమీపంలో ఉండటం త్వరలో కర్నూలు ఎయిర్ పోర్ట్ అందుబాటులోకి రానుండటంతో ఇక్కడ పైలెట్ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు రాష్ట్ర ప్రభుత్వ ఏవియేషన్ సలహాదారు ఏపీ ఎయిర్పోర్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎండీ వి.ఎన్.భరత్ రెడ్డి తెలిపారు. లట్ శిక్షణా కేంద్రం ఏర్పాటు కోసం మూడు సంస్థలు ముందుకు రావడంతో..ఫైనాన్షియల్ బిడ్లు పిలవనుంది ప్రభుత్వం. ఈ శిక్షణా కేంద్రానికి సంబంధించిన మౌళిక సదుపాయాల్ని ఆ సంస్థే సమకూర్చుకోవల్సి ఉంటుందని..కర్నూలు ఎయిర్ పోర్టు ల్యాండ్ ఉపయోగించుకున్నందుకు ఎయిర్ పోర్టు కార్పొరేషన్ కు అద్దె చెల్లించాల్సి ఉంటుందని కార్పొరేషన్ తెలిపింది.కేంద్ర పౌర విమానయాన సంస్థ నుంచి అనుమతులు రాగానే కర్నూలు ఎయిర్ పోర్టు ను విజయదశమికి అందుబాటులోకి తీసుకువస్తామని కార్పొరేషన్ వెల్లడించింది. ఉడాన్ పథకం కింద కర్నూలు నుంచి చౌకగా విమాన సర్వీసులు నడపడానికి ట్రూజెట్ సంస్థ మూడు రూట్లు దక్కించుకుంది. కర్నూలు నుంచి విజయవాడ విశాఖ బెంగళూరు నగరాలకు విమాన సర్వీసులు నడపనుంది. ఇప్పటికి పగటి పూట మాత్రమే విమానాలు నడుపుతారు. రెండవ దశలో రాత్రి వేళ కూడా సర్వీసులు ప్రారంభిస్తారు. ఇకపోతే దాదాపు 970 ఎకరాల్లో 160 కోట్లతో ఏపీఏడీసీఎల్ కర్నూలు ఎయిర్పోర్టును నిర్మించింది. 2 వేల మీటర్ల పొడవు 30 మీటర్ల వెడల్పుతో రన్వేను అభివృద్ధి చేశారు.

## ఎన్నికల ప్రచారాలు షురూ

### కోవిడ్ నిబంధనల్ని సవరించిన కేంద్రం



**న్యూఢిల్లీ:** ఇది ఎన్నికల సీజన్. అక్టోబర్, నవంబర్‌లలో బిహార్ అసెంబ్లీ ఎన్నికలతో పాటుగా 11 రాష్ట్రాల్లో 56 స్థానాలకు, బిహార్‌లోని ఒక పార్లమెంటు సీటుకి ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో రాజకీయ పార్టీల ప్రచారానికి కేంద్రం పచ్చ జెండా ఊపింది. సెప్టెంబర్ 30న ఇచ్చిన అన్‌లాక్ 5 నిబంధనల్ని కేంద్ర హోంశాఖ సవరిస్తూ గురువారం కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. ఎన్నికలు జరిగే అన్ని రాష్ట్రాల్లోనూ రాజకీయ పార్టీలు ర్యాలీలు నిర్వహించడానికి అనుమతినిచ్చింది. ఈ ఉత్తర్వులు వెంటనే ఆమల్లోకి వస్తాయని హోంశాఖ స్పష్టం చేసింది.అక్టోబర్ 15 వరకు ఎలాంటి ఎన్నికల సభలు నిర్వహించవద్దని సెప్టెంబర్ 30న విడుదల చేసిన అన్‌లాక్ 5లో పేర్కొన్న కేంద్ర హోంశాఖ వాటిని సవరించింది. ఎన్నికల ర్యాలీలో 200 మంది వరకు పాల్గొనవచ్చునని తెలిపింది. ఇక ఏదైనా భవనం లోపల ఎన్నికల సమావేశాలు నిర్వహిస్తే సగం హాలు వరకు మాత్రమే జనానికి అనుమతినివ్వాలని వెల్లడించింది. ఇక ఎన్నికల ర్యాలీలో పాల్గొనే ప్రతి ఒక్కరూ మాస్కులు ధరించడం, భౌతిక దూరం పాటించడం వంటివి తప్పనిసరిగా చేయాలని కేంద్రం మార్గదర్శకాల్లో స్పష్టం చేసింది.

## ఎంపీ అభయ్ భరద్వాజ్ ఆరోగ్యం విషమం



**ఢిల్లీ :** బీజేపీ ఎంపీ అభయ్ భరద్వాజ్ ఆరోగ్యం విషమించింది. కోవిడ్ బారినపడడంతో తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. దీంతో గత 40 రోజులుగా ఎంపీ అభయ్ గుజరాత్ రాజ్‌కోట్‌లోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే ఆరోగ్యం విషమించడంతో మెరుగైన వైద్యం కోసం ఎయిర్ అంబులెన్సులో చెన్నైకి తరలించారు. కృత్రిమ ఊపిరితిత్తుల సహాయంతో ఆయనకు చికిత్సనందిస్తున్నారు. అహ్మదాబాద్ నుంచి వెళ్లిన ప్రత్యేక వైద్య బృందం ఆయన్ను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. భరద్వాజ్ శరీరంలో ఆక్సిజన్ స్థాయిలు పడిపోయినట్లు వైద్యులు చెబుతున్నారు. పరిస్థితిని బట్టి ఎక్మో చికిత్స అందించే అవకాశం ఉందని తెలిపారు. అయితే ఆయన ఆరోగ్యంపై మరికొంత సమయం గడిస్తే తప్పా ఏమీ చెప్పలేమని పేర్కొన్నారు. ప్రస్తుతం ఐసీయాలో ప్రత్యేక వైద్య బృందం చికిత్స అందిస్తున్నట్లు డాక్టర్ పటేల్ వెల్లడించారు. గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు సిఆర్ పాటిల్ నిర్వహించిన రోడ్‌షోలో పాల్గొన్న అనంతరం అభయ్ భరద్వాజ్‌కు కరోనా పాజిటివ్ అని నిర్ధారణ అయ్యింది. అయితే వయోభారం, అంతకు ముందే ఇతర అనారోగ్య సమస్యలు ఉండటంతో కోలుకోవడం కష్టతరమైంది. గత 40 రోజులుగా చికిత్స అందించినా పరిస్థితి మెరుగు అవ్వకపోగా మరింత క్షీణించింది. మరోవైపు సిఆర్ పాటిల్ కరోనా నుంచి బయటపడ్డారు. వారం రోజుల అనంతరం ఆయన అహ్మదాబాద్ లోని అపోలో ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు.

### పాఠకులకు విజ్ఞప్తి

www.vaartavali.com వెబ్‌సైట్‌లో వార్తావళి దినపత్రిక ఇంటర్నెట్ పేపర్ వస్తుందని చెప్పడానికి వార్తావళి దినపత్రిక యాజమాన్యం తెలియపరుస్తున్నది. ఈ అవకాశాన్ని పాఠకులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవల్సిందిగా కోరుతున్నాము.

## వచ్చే నెల్లో కోవిడ్ వ్యాక్సిన్!




**లండన్:** వచ్చే నెల నుంచి దేశంలో అందరికీ కరోనా వ్యాక్సిన్ ఇచ్చేందుకు బ్రిటన్ సమాయత్తమవుతున్నట్లు తాజాగా లీకైన ఎన్‌హెచ్ఎస్(నేషనల్ హెల్త్ సర్వీస్) డాక్యుమెంట్లు వెల్లడిస్తున్నాయి. దేశంలో ఐదు వ్యాక్సినేషన్ కేంద్రాలను ఆరంభించి క్రిస్మస్‌కల్లా పూర్తిస్థాయిలో వీటి ద్వారా రోజూ వేలమందికి టీకాలు అందించాలని ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. లండన్, లీడ్స్ తదితర ఐదు చోట్ల ఈ మాస్ పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేసి, ముందుగా కరోనా సోకే ప్రమాదం అధికంగా ఉన్నవారికి టీకాలను అందిస్తారు. ఐదు ప్రధాన కేంద్రాలతో పాటు దేశవ్యాప్తంగా సంచార యూనిట్లను ఏర్పాటు చేసి దేశంలో ప్రతి ఒక్కరూ వ్యాక్సినేషన్ పొందేలా చూస్తారని సదరు పత్రాలు వెల్లడించాయి. అవసరమైతే వ్యాక్సిన్ పంపిణీలో మిలటరీ సైతం పాలుపంచుకుంటుందని తెలిసింది. ముందుగా కేర్‌హోమ్ వర్కర్లు, కేర్‌హోమ్స్‌లో ఉండే వృద్ధులు, ఆరోగ్యశాఖ వర్కర్లు, 80ఏళ్లు పైబడిన వృద్ధులకు వ్యాక్సిన్ ఇచ్చి అనంతరం వయసు ఆధారంగా వ్యాక్సినేషన్ చేపడతారని జాయింట్ కమిటీ ఆన్ వ్యాక్సినేషన్ గైడ్‌లైన్స్ వెల్లడిస్తున్నాయి. ఏడాది చివరకు ప్రయోగదశల్లో ఉన్నవాటిలో కనీసం రెండు వ్యాక్సిన్లైనా అందుబాటులోకి వస్తాయని ఎన్ హెచ్ఎస్ అంచనా వేస్తోంది. వీటిలో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ వ్యాక్సిన్‌పై ఆశలు అధికంగా ఉన్నాయి. క్రిస్మస్ నాటికి ఈ వ్యాక్సిన్‌కు అన్ని రెగ్యులేటరీ అనుమతులు రావచ్చని అంచనా. ఇప్పటికే ప్రభుత్వం 10 కోట్ల వ్యాక్సిన్ డోసులను ఆర్డరు చేసిఉంచింది.

విలేకరులు కావలెను

'వార్తావళి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
చిత్తూరు, తిరుపతి, నగరి, మదనపల్లి, శ్రీకాళహస్తి
నియోజకవర్గాల ఇన్‌చార్జులుగా పనిచేయుటకు కమీషన్ పద్ధతిలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను. ఆసక్తి గల వారు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
7032034001, 8500159006

త్వరలో 'వార్తావళి' తెలుగు దినపత్రిక యూ ట్యూబ్ చానల్ ప్రారంభమవుతుంది. ఎపిలో వివిధ జిల్లాల్లో, నియోజకవర్గాల వారీగా విలేకరులు కావెలెను.
యూ ట్యూబ్ చానల్‌లో పనిచేయుటకు ఆసక్తి గల అభ్యర్థులు కావలెను.
bulusu333@gmail.com
మెయిల్‌కి తమ బయోడాటా పంపించగలరు. 8500159006 నెంబరుకు సంప్రదించగలరు
YouTube

# జాతీయం- అంతర్జాతీయం

## అలా ఐతే నేను డిబేట్‌లో పాల్గొనను: ట్రంప్



**వాషింగ్టన్:** కరోనా వైరస్ బారినపడిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలోనే ఉన్న విషయం తెలిసిందే. అయితే, వచ్చేవారం ప్రత్యర్థి జో బైడెన్‌తో జరగనున్న ప్రెసిడెన్షియల్ డిబేట్‌ను వర్చువల్ పద్ధతిలో జరపాలని ప్రెసిడెన్షియల్ డిబేట్స్ కమిషన్ (సీపీడీ) నిర్ణయించింది. దీనిపై అధ్యక్షుడు ట్రంప్ స్పందించారు. ఫాక్స్ న్యూస్‌తో మాట్లాడిన ఆయన.. 'వర్చువల్ పద్ధతిలో జరిగే డిబేట్‌లో పాల్గొని నా సమయాన్ని వృథా చేసుకోను. ఇది మాకు అంగీకారం కాదు' అని స్పష్టంచేశారు. ఈ సమయంలో సంవాదాన్ని నిర్వహించే కమిషన్‌ను కూడా ట్రంప్ తప్పుబట్టారు. తన ప్రత్యర్థి బైడన్‌ను రక్షించేందుకు సీపీడీ ప్రయత్నిస్తోందని ఆరోపించడం గమనార్హం. ఇప్పటికే ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయిన అనంతరం కొవిడ్ నిబంధనలు పాటించట్లేదనే విమర్శలను ట్రంప్ ఎదుర్కొంటున్నారు. అధ్యక్ష భవనంలోనూ మాస్కు లేకుండానే దర్శనమిస్తున్నారనే వాదన కూడా ఉంది. ఇదిలా ఉంటే.. అమెరికాలో అధ్యక్ష పదవికి పోటీపడే నాయకులు బహిరంగంగా చర్చించడం గతకొన్నేళ్లుగా ఆనవాయితీగా వస్తోంది. ఎన్నికల ముందు మూడుసార్లు జరిగే ఈ ముఖాముఖి చర్చలను కమిషన్ ఆన్ ప్రెసిడెన్షియల్ డిబేట్స్ (సీపీడీ) నిర్వహిస్తుంది. దీనిలో భాగంగా ఈసారి సెప్టెంబర్ 29న ఇద్దరు అభ్యర్థులు డొనాల్డ్ ట్రంప్, జోబైడెన్ మధ్య జరిగిన సంవాదం వాడీవేడీగా సాగింది. ఇది జరిగిన రెండు రోజులకే ట్రంప్ కరోనా బారిన పడ్డారు. ఈ నేపథ్యంలో అక్టోబర్ 15, 22 తేదీల్లో జరిగే మరో రెండు చర్చలను వర్చువల్ పద్ధతిలో నిర్వహించాలని సీపీడీ నిర్ణయించింది. దీనిపై అధ్యక్షుడు ట్రంప్ విముఖత వ్యక్తం చేస్తున్నారు. తొలి డిబేట్‌ను ఫాక్స్ న్యూస్ చేపట్టగా.. వచ్చే రెండు డిబేట్‌లను సీ-స్పాన్, ఎన్‌బీసీ వార్త సంస్థలు నిర్వహించనున్నాయి.

## భారత్ మాకెప్పుడూ మిత్ర దేశమే



**న్యూఢిల్లీ:** ఆఫ్గనిస్తాన్‌లో శాంతి కోసం కృషి చేస్తున్న హై కౌన్సిల్ ఫర్ నేషనల్ రీకన్సీలియేషన్ ఆఫ్ ఆఫ్ఘనిస్థాన్ ఛైర్మన్ అబ్దుల్లా అబ్దుల్లా.. నరేంద్ర మోదీని కలిసి, యుద్ధంతో చిన్నాభిన్నమైన తమ దేశంలో శాంతిని పునరుద్ధరించడానికి జరుగుతున్న కృషిని వివరించారు. మనోహర్ పారికర్ ఇనిస్టిట్యూట్ ఫర్ డిఫెన్స్ స్టడీస్ అండ్ ఎనాలసిస్‌లో జరిగిన సమావేశంలో అబ్దుల్లా మాట్లాడారు. ఆఫ్ఘనిస్తాన్‌లో శాంతి ప్రక్రియ కొనసాగడానికి భారత దేశం సహాయం కొనసాగిస్తుందని మోదీ హామీ ఇచ్చినట్లు అబ్దుల్లా ట్వీట్ చేశారు. ఆఫ్ఘనిస్తాన్‌తో సంబంధాలను బలోపేతం చేసుకోవడానికి మోడీ కట్టుబడి ఉన్నారని విదేశీవ్యవహారాల శాఖ అధికార ప్రతినిధి అనురాగ శ్రీవాస్తవ తెలిపారు. ఆఫ్ఘనిస్తాన్‌లో శాంతి ప్రక్రియకి మద్దతు కూడగట్టడానికి ఐదు రోజుల పర్యటనకు అబ్దుల్లా భారత దేశం వచ్చారు.జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో అబ్దుల్లా సుదీర్ఘ చర్చలు జరిపారు. భారత్ ఎప్పటికీ తమకు మిత్రదేశమేనని అబ్దుల్లా అన్నారు. నాలుగు దశాబ్దాలకుపైగా యుద్ధం తరువాత కూడా దేశంలో అంతర్గత సంఘర్షణల విషయంలో సైనిక పరిష్కారానికి తావులేదని అబ్దుల్లా తేల్చి చెప్పారు. ఇప్పటికే ఆఫ్ఘన్ పునర్‌నిర్మాణం కోసం భారత దేశం పదిహేను వేల కోట్ల సాయాన్ని అందించింది. ఇటీవల తాలిబన్లతో అమెరికా చేసుకున్న శాంతి ఒప్పందంలో భాగంగా అమెరికా ఆఫ్ఘనిస్తాన్ నుంచి తన బలగాలను ఉపసంహరించుకోవాల్సి ఉంది. 2001 సంవత్సరం నుంచి ఆఫ్ఘనిస్తాన్‌లో ఇప్పటి వరకు అమెరికా 2400 మంది సైనికులను కోల్పోయింది. ప్రజల ఆకాంక్షలను గౌరవించడానికి ఆఫ్ఘనిస్తాన్‌లోని అన్ని రాజకీయ పార్టీలు ఒక తాటిపైకి రావాలని ఇండియా ఆకాంక్షిస్తూ ఉంది.

## అమెరికాలో కరోనా వ్యాప్తిలో కొత్త మార్పు



అమెరికాలో కరోనా వైరస్ మహమ్మారి కొత్త మార్గాల్లో విస్తరిస్తోంది. విభిన్న మార్గాల్లో వ్యాప్తి చెందుతోంది. అమెరికాలో వ్యాధి విస్తరించే రేటు చాలా చురుకుగా ఉందని వాషింగ్టన్ ఆధారిత పాన్ అమెరికన్ హెల్త్ ఆర్గనైజేషన్ (పాహెూ) డైరెక్టర్ కారిస్సా ఎఫ్. ఎటియన్నే తెలిపారు. బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన ఈ విషయాన్ని పేర్కొన్నారు. అమెరికాలో 17 మిలియన్లకు పైగా కోవిడ్ -19 కేసులు నమోదయ్యాయని ఎటియన్నే ధృవీకరించారు 574000 మందికి పైగా మరణించారని వివరించారు. ఈ గణాంకాలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని కేసులలో సగం కావడం గమనార్హం. ఇక అన్ని మరణాలలో సగానికి పైగా అమెరికాలోనే ఉండడం ఆందోళన కలిగి స్తోంది. ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యధికంగా నష్టపోయిన దేశంగా అమెరికా ఉంది. 7547929 కేసులు 211753 మరణాలు అమెరికాలో నమోదయ్యాయి. "బ్రెజిల్ మరియు అమెరికా దేశాల్లో కొత్త కేసులు బాగా ప్రబలుతున్నాయి. క్యూబా మరియు జమైకా వంటి వ్యాప్తిని సమర్థవంతంగా నిలువరిస్తున్నాయి. వాస్తవానికి గత 60 రోజులలో కరేబియన్లోని 11 దేశాల్లో తీవ్రంగా కరోనా వ్యాపించింది. ఈ దేశాలు విదేశీయానాలు తిరిగి తెరిచినందున కేసులు పెరుగుతున్నాయని ఎటియన్నే ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## బీమా కోరేగావ్: స్టాన్ స్వామి అరెస్టు

**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన భీమా కోరేగావ్ కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ మరో సామాజికవేత్తను అరెస్ట్ చేసింది. జార?ండ్ రాజధాని రాంచీలో ఫాదర్ స్టాన్ స్వామి (83)ని ఎన్‌ఐఏ అధికా రులు శుక్రవారం అరెస్టు చేశారు. ఆయన ఇంట్లో సోదాలు నిర్వహించారు. కాగా, ఆదివాసీల హక్కుల కోసం స్టాన్ స్వామి గత కొన్నేళ్లుగా పోరాటం చేస్తున్నారు. భీమా కోరేగావ్ కేసులో అరెస్టైన రోనా విల్సన్, అరుణ్ ఫెరారియతో స్తాన్ స్వామికి సంబంధం ఉన్నట్టు ఎన్‌ఐఏ అధికారులు ఆధారాలు సేకరించినట్టు సమాచారం. అయితే, ఎలాంటి వారెంట్ లేకుండా స్టాన్ స్వామిని అరెస్టు చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



## ఎట్టకేలకు కోవాక్స్‌లో చేరిన చైనా!




**బీజింగ్:** కరోనా వైరస్‌కు వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసి అన్ని దేశాలకు సమానంగా అందించడమే లక్ష్యంగా ఏర్పాటైన కోవాక్స్ కూటమిలో చేరేందుకు చైనా కూడా సిద్ధమైంది. ఈ మేరకు శుక్రవారం ఆ దేశ విదేశాంగశాఖ అధికార ప్రతినిధి ప్రకటన చేశారు. తొలుత ఈ కూటమిలో చేరేందుకు డ్రాగన్ నిరాకరించిన విషయం తెలిసిందే. అందరికీ సమానంగా వ్యాక్సిన్ అందాలన్న లక్ష్యంతోనే కోవాక్స్‌లో చేరుతున్నట్లు చైనా తెలిపింది. వ్యాక్సిన్ అభివృద్ధి చేసే సామర్థ్యం ఉన్న ప్రతి దేశం దీనిలో చేరాలని పిలుపునిచ్చింది. అయితే, ఈ కూటమిలో చైనా సహకారం ఎలా ఉండనుందనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. ప్రపంచ మానవాళి సంక్షేమం కోసమే చైనా వ్యాక్సిన్ తయారుచేస్తోందని గతంలో ఆ దేశ అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం చైనాలో మూడు రకాల కరోనా వ్యాక్సిన్లు క్లినికల్ ట్రయల్స్ మూడో దశకు చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో చైనా.. కూటమిలో చేరడం గమనార్హం. వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసిన దేశాల నుంచి దాన్ని కొనుగోలు చేసి, ప్రపంచవ్యాప్తంగా పారదర్శకంగా సరఫరా చేయాలన్న లక్ష్యంతో కోవాక్స్ ఏర్పాటైంది. అమెరికా మాత్రం దీనిలో చేరేందుకు విముఖత వ్యక్తం చేసింది. ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికాలోని అల్పాదాయ దేశాలు సైతం వేగంగా, పారదర్శకంగా, అందరితో సమానంగా కొవిడ్ టీకాను పొందేందుకు ఈ కూటమి కృషి చేస్తోంది. 2020 చివరికల్లా 200 కోట్ల డాలర్లు సమీకరించాలని దీనిలో చేరిన దేశాలు లక్ష్యంగా పెట్టుకొన్నాయి. దీని ద్వారా వ్యాక్సిన్ పరిశోధనలు, అభివృద్ధి, తయారీ, పంపిణీ సామర్థ్యం పెంచేందుకు ఆర్థిక సాయం అందనుంది. ఇప్పటికే అభివృద్ధి దశలో ఉన్న అనేక టీకా ప్రాజెక్టులను కోవాక్స్ పరిధిలోకి తీసుకొచ్చారు.

## ప్రతి ఐదుగురిలో ఆ అనారోగ్య సమస్యలు



ఒకసారి కరోనా బారినపడి కోలుకుంటే మరోసారి ఇక ఎటువంటి సమస్యలు ఉండవని చాలామంది భావిస్తున్నారు. ఇష్టారాజ్యంగా బయట తిరిగేస్తున్నారు. మళ్లీ సమస్యలు రావు..అన్నది నిజం కాదని తాజాగా ఒక పరిశోధన తేల్చింది. కరోనా బారినపడి కోలుకున్న వారికీ అనారోగ్య సమస్యలతో పాటు దీర్ఘకాలిక సమస్యలు కూడా ఉత్పన్నం అయ్యే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రతి ఐదుగురిలో నలుగురికి.. సుమారు 80 శాతం మందికి అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నట్లు చెబుతున్నారు. కోవిడ్ సోకి ట్రీట్ మెంట్ పూర్తి చేసుకున్న వాళ్ళలో అత్యధికులకు నరాలకు సంబంధించిన సమస్యలు ఎదురవుతున్నాయని అమెరికాకు చెందిన పరిశోధనా బృందం తేల్చింది. ప్రతి ఐదుగురిలో నలుగురికి సుమారు 80 శాతం మందికి వాసన కోల్పోవడం రుచి తెలియకపోవడం కండరాల నొప్పులు తలనొప్పితీవ్ర అలసట అయోమయం వంటి రకరకాల సమస్యలు ఎదురవుతున్నాయని ఈ రీసెర్చ్ చేపట్టిన బృంద సభ్యుల్లో ఒకరైన చికాగోలోని నార్త్ వెస్టన్ మెడిసిన్ లో న్యూరో ఇన్ఫెక్షన్ డిసీజ్ విభాగం చీఫ్ ఇగోర్ కొరాల్నిక్ వ్యాఖ్యానించారు.

## ప్రపంచానికే ఔషధాల్ని ఉత్పత్తి చేస్తున్నాం!



**ఢిల్లీ:** భారత్, కెనడాల మధ్య సత్సంబంధాల్ని ఇరు దేశాల ప్రజాస్వామ్య విలువలే నడుపుతున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఈ మేరకు మోదీ గురువారం కెనడాలో నిర్వహించిన వార్షిక పెట్టుబడుల సమావేశంలో మాట్లాడారు. భారత్, కెనడాల మధ్య వాణిజ్య, పెట్టుబడుల సంబంధాల్ని బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. 'భారత్, కెనడాల మధ్య ఉన్న ప్రజాస్వామ్య విలువలే రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల్ని నడిపిస్తున్నాయి. ప్రపంచానికి ఔషధాల్ని ఉత్పత్తి చేయడంలో భారత్ కీలక పాత్ర పోషిస్తోంది. దాదాపు 150 దేశాలకు మేం మందుల్ని సరఫరా చేస్తున్నాం. ఈ ఏడాది మార్చి నుంచి జూన్ వరకు దేశం మొత్తం లాక్‌డౌన్ ఉన్నప్పటికీ వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు 23శాతం పెరిగాయి. దేశంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను (ఎఫ్‌డీఐ) సరళీకృతం చేశాం. బాండు మార్కెట్‌ను అభివృద్ధి చేసేందుకు గణనీయంగా సంస్కరణలను చేపట్టాం' అని వెల్లడించారు. అదేవిధంగా మోదీ మాట్లాడుతూ.. 'కరోనా వైరస్ సంక్షోభాన్ని ఎదుర్కొన్న నేపథ్యంలో మేం పేదవారిని, చిన్న వ్యాపారస్థుల్ని ఆదుకునేందుకు ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించాం. మేము చేపట్టిన ఈ సంస్కరణలు మరింత ఉత్పాదకతను పెంచుతాయి. కార్మిక రంగంలో పలు కీలక సంస్కరణలు కార్మికులు, యాజమాన్యం మధ్య మరింత స్నేహపూర్వక వాతావరణం ఏర్పడేలా చేశాం. ఈ మార్పు సులభతర వాణిజ్యానికి దోహదం చేస్తుంది. కరోనా సమయంలో చాలా దేశాలు సప్లై చైన్, పీపీఈ కిట్స్ కొరత వంటి సమస్యలు ఎదుర్కొన్నాయి. కానీ భారత్ అలాంటి సమస్యల్ని దరి చేరనీయలేదు. అలాంటి సమస్యలపై మేం పరిష్కారాన్ని చూపించాం' అని అన్నారు.

## ట్రంప్, బైడెన్.. రెండో డిబేట్ జరిగేనా?

### వర్చువల్‌కు ఒప్పుకోని ట్రంప్.. నిర్ణయం మార్చలేమన్న కమిషన్



**వాషింగ్టన్:** అమెరికా అధ్యక్ష అభ్యర్థులు డొనాల్డ్ ట్రంప్, జో బైడెన్‌ల మధ్య రెండో ముఖాముఖిపై సందిగ్ధత నెలకొంది. ట్రంప్ ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా రెండో డిబేట్‌ను వర్చువల్ పద్ధతిలో జరపాలన్న కమిషన్ ఆన్ ప్రెసిడెన్షియల్ డిబేట్స్ (సీపీడీ) నిర్ణయాన్ని ట్రంప్ వ్యతిరేకించారు. వర్చువల్‌గా నిర్వహిస్తే తాను పాల్గొనబోనని చెప్పారు. మరోవైపు సీపీడీ కూడా తన నిర్ణయంపై స్పష్టంగా ఉంది. డిబేట్‌పై మరోసారి ఆలోచించలేమని గట్టిగా చెప్పింది. షెడ్యూల్ ప్రకారం అక్టోబరు 15న ట్రంప్, బైడెన్ మధ్య రెండో డిబేట్ జరగాల్సి ఉంది. అయితే కొవిడ్ బారిన పడిన అధ్యక్షుడు ట్రంప్ ప్రస్తుతం శ్వేతసౌధంలో వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. ఈ నేపథ్యంలో బైడెన్‌తో జరిగే రెండో ముఖాముఖిని వర్చువల్ విధానంలో జరపాలని సీపీడీ గురువారం నిర్ణయించింది. కాగా.. దీన్ని ట్రంప్ తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ విషయంపై ఫాక్స్ న్యూస్‌తో మాట్లాడిన ఆయన.. 'వర్చువల్ పద్ధతిలో జరిగే డిబేట్‌లో పాల్గొని నా సమయాన్ని వృథా చేసుకోను. ఇది మాకు అంగీకారం కాదు' అని స్పష్టం చేశారు. బైడెన్‌ను రక్షించేందుకే సీపీడీ ఇటువంటి నిర్ణయాలు తీసుకుంటోందని ఆరోపించారు. సీపీడీ తన నిర్ణయాన్ని మార్చుకోవాలని అన్నారు. ట్రంప్ వ్యాఖ్యలపై డిబేట్స్ కమిషన్ స్పందించింది. డిబేట్‌లో పాల్గొనే వారి ఆరోగ్యం, భద్రతను దృష్టిలో పెట్టుకుని ముఖాముఖిని వర్చువల్‌గా నిర్వహించాలని నిర్ణయించినట్లు పేర్కొంది. ఇప్పుడు తమ నిర్ణయాన్ని పునఃపరిశీలించే ఆలోచన లేదని.. డిబేట్ వర్చువల్‌గానే జరుగుతుందని స్పష్టం చేసింది. మరోవైపు బైడెన్ మాత్రం వర్చువల్ డిబేట్‌కు సుముఖత వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ట్రంప్, బైడెన్‌ల మధ్య రెండో ముఖాముఖి జరుగుతుందా లేదా అనేదానిపై సందిగ్ధత నెలకొంది. అమెరికా అధ్యక్ష పదవికి పోటీపడే అభ్యర్థులు బహిరంగంగా చర్చించడం గతకొన్నేళ్లుగా ఆనవాయితీగా వస్తోంది. ఎన్నికల ముందు మూడుసార్లు జరిగే ఈ డిబేట్‌లను సీపీడీ నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా ట్రంప్, బైడెన్‌ల మధ్య తొలి సంవాదం సెప్టెంబరు 29న జరిగింది. ఆ తర్వాత రెండు రోజులకే ట్రంప్ కరోనా బారినపడ్డారు. ఈ నేపథ్యంలో మిగతా రెండు చర్చలను వర్చువల్‌గా నిర్వహించాలని సీపీడీ నిర్ణయించింది.

## పన్నెండేళ్ల బాలికపై కజిన్స్ అత్యాచారం



**అహ్మదాబాద్:** దేశంలో చిన్నారులు, బాలికలు, మహిళలపై అకృత్యాలు పెరిగిపోతున్నాయి. కామాంధుల పశుప్రవృత్తి కారణంగా ఎంతో మంది బలైపోతున్న ఉదంతాలు తరచుగా జరుగుతూనే ఉన్నాయి. మైనర్లు సైతం ఇలాంటి అత్యాచారాలకు పాల్పడటం ఆందోళనకర అంశంగా పరిణమించింది. తాజాగా గుజరాత్‌లో ఇలాంటి ఓ అమానుష ఘటన వెలుగుచూసింది. వావి వరసలు మరిచిన ముగ్గురు బాలురు, పన్నెండేళ్ల బాలికపై లైంగిక దాడికి పాల్పడగా.. ఆమె గర్భం దాల్చింది. బాధిత కుటుంబం ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితులపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. వివరాలు.. నవ్‌సరి జిల్లాకు చెందిన బాధితురాలి తండ్రి వ్యవసాయ కూలీగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో ఐదు నెలల క్రితం బాలిక ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో ఆమె కజిన్ అయిన బాలుడు లైంగిక దాడికి పాల్పడ్డాడు. అనంతరం ఈ విషయాన్ని తన మరో ఇద్దరు కజిన్లతో పంచుకున్నాడు. తనకేమీ భయం లేదని, తన గురించి వాళ్ల అమ్మానాన్నలకు చెబితే చంపేస్తానని బాధితురాలిని బెదిరించినట్లు చెప్పాడు. దీంతో వారు సైతం బాలికపై అత్యాచారానికి పాల్పడటంతో ఆమె భయంతో మిన్నకుండిపోయింది. అయితే కొన్ని రోజుల క్రితం బాలికకు అనారోగ్య సమస్యలు తలెత్తడంతో ఆస్పత్రికి తీసుకువెళ్లగా, ఆమె నాలుగు నెలల గర్భవతి అన్న విషయం బయటపడింది. దీంతో బుధవారం ఆమెను ఆస్పత్రిలో చేర్చుకుని వైద్యులు చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు సదరు ఆస్పత్రికి చేరుకుని బాధితురాలు, ఆమె తల్లిదండ్రుల వాంగ్మూలం నమోదు చేసుకున్నారు. ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారని, వారిని త్వరలోనే అరెస్టు చేస్తామని తెలిపారు. పోక్సో చట్టం కింద జువైనల్స్‌పై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.


## ఘజియాబాద్‌లో బీజేపీ బంధువు దారుణ హత్య

**ఘజియాబాద్ :** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఎమ్మెల్యేకి చెందిన బంధువును శుక్రవారం ఆగంతకులు కాల్చి చంపారు. ఉత్తరప్రదేశ్ ఘజియాబాద్‌లోని తన ఇంటి సమీపంలో ఈ ఘటన జరిగింది. రోజువారి మార్నింగ్ వాక్‌లో భాగంగా తన పనుల్లో ఉండగా, గుర్తుతెలియని ఇద్దరు దుండగులు వచ్చి అతనిపై కాల్పులు జరిపారు. దీంతో బాధితుడి అక్కడికక్కడే



ప్రాణాలు కోల్పోయాడు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన వెనక కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. బాధితుడు మురద్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన బిజెపి ఎమ్మెల్యే అజిత్ పాల్ త్యాగి బంధువు. కాల్పుల ఘటనతో సదరు ఎమ్మెల్యేకి సైతం భద్రత పెంచారు.

## త్వరలోనే దేశవ్యాప్తంగా 5జీ సేవలు:అంబానీ



కర్లో దునియా ముఠ్ఠీమే అంటూ....చాలామంది ప్రజల అరచే తిలోకి ప్రపంచాన్ని తెచ్చిపెట్టిన ఘనత రిలయన్స్ ధీరూభాయ్ అంబానీదే. ఆ తర్వాత జియో జీ భర్ కే అంటూ కారు చౌకగా మొబైల్ డేటాతో పాటు ఫోన్‌ను సామాన్యులకు అందించారు. ఈ తర్వాత 4జీ రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన జియో దెబ్బకు తట్టుకోలేక చాలా టెలికాం కంపెనీలు నష్టాలను చవిచూశాయి. ఇదే ఊపులో కొంతకాలంగా సొంతగా 5జీ సొల్యూషన్స్ ను డెవలప్ చేస్తోన్న జియో తాజాగా ఆ సేవలను అందించేందుకు సిద్ధమైంది. ప్రపంచ స్థాయి సేవల్ని అందించే విధంగా 5జీ టెక్నాలజీని రూపొందించామని దేశవ్యాప్తంగా 5జీ సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ తెలిపారు. 5జీ సాంకేతికతను దేశంలోనే అభివృద్ధి చేశామని జియో 5జీని ప్రధాని మోడీ పిలుపునిచ్చిన 'ఆత్మనిర్భర భారత్' కు అంకితం ఇస్తున్నామని అంబానీ అన్నారు. టీఎం ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన 'డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ వరల్డ్ సిరీస్ 2020' వర్చువల్ భేటీలో పాల్గొన్న అంబానీ జియో ప్రస్థానాన్ని వివరించారు. జియో రాక ముందు భారత్ ల కేవలం 2జీ టెక్నాలజీమాత్రమే ఉందని ఆ తర్వాత రిలయన్స్ డిజిటల్ విప్లవం ప్రజల్లోకిదూసుకుపోయిందని అంబానీ అన్నారు. ప్రపంచంలోనే అతి తక్కువ డేటా టారిఫ్లు మెరుగైన సేవలు ఉచిత వాయిస్ కాల్స్ అందించామన్నారు. 2016లో జియో ప్రారంభించే నాటికి డేటా వినియోగంలో 155వ స్థానంలో ఉన్న భారత్...ఆ తర్వాత అనతికాలంలోనే తొలి స్థానం కైవసం చేసుకుందని అన్నారు. ప్రతి సెకనుకు ఏడుగురు కస్టమర్లు జియోలో చేరారని జియో వచ్చాక నెలకు 30 రెట్లు అధికంగా డేటా వినియోగం జరుగుతోందన్నారు.




## మంత్రి బొత్స ప్రకటన మరీ విడ్డురంగా ఉంది: భీశెట్టి



**విజయనగరం, వార్తావళి, అక్టోబర్ 9:** దేశంలో ఎంతో కీర్తి ప్రతిష్టలు కలిగి 141 ఏళ్ళసుదీర్ఘ చరిత్ర కలిగిన విజయనగరం మహారాజా కళాశాల ప్రైవేటీకరణ వైపు అడుగులు పడుతుంటే,రాష్ట్ర పురపాలక శాఖమంత్రి బొత్స సత్యనారాయణ మాన్సస్ నిర్ణయాలకు ప్రభుత్వంకి సంబంధం లేదని చెప్పడం మరీ విడ్డురంగా ఉందని లోక్సత్తాపార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు. శుక్రవారం పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ విద్యను సామాన్యులకు అందించాలనే ఉద్దేశంతో మహారాజులు 1879లో కాలేజీలు ఏర్పాటు చేశారని ఎంతోమంది గొప్ప వారు చదువుకున్న ఈ కళాశాల పై నీలి నీడలు కమ్ముకున్నాయని ప్రభుత్వం ఆదేశాలు తోనే ప్రైవేటు చెయ్యడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని వివరాలు మీడియా ద్వారా ప్రజలముందుకు వస్తుంటే మంత్రి వాస్తవాలు చెప్పకుండా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అశోకగజపతి,సంచితలు తప్పులు చేస్తుంటే మంత్రిగా సరిదిద్దే బాధ్యత తీసుకోవాలని మాన్సస్ చైర్మన్ గా సంచిత గజపతిరాజు ని ఎవరు నియమించారని ప్రభుత్వం కాదా అని భీశెట్టి ప్రశ్నించారు,మాన్సస్ సంస్థలు ఎండోమెంట్ పరిధిలో ఉండి ప్రభుత్వం ఎయిడెడ్ కళాశాలలను నడుపుతుందనే విషయం మంత్రికి తెలియంది కాదని... అశోక గజపతి రాజు,సంచితలు మధ్య మాన్సస్ సంస్థలు నలిగిపోతున్నాయని ప్రజలు భావిస్తున్నారని మంత్రి బొత్స ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తో మాట్లాడి మాన్సస్ విద్యా సంస్థలుని ప్రభుత్వం నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని భీశెట్టి కోరారు, ఎమ్మార్ కాలేజీ లోఇంటర్ డిగ్రీ ప్రవేశాల నిలిపివేయాలని యాజమాన్యం నిర్ణయం తీసుకోవడం సరికాదని ఆయన అన్నారు.

## విద్యాభివృద్ధి కోసం విప్లవాత్మకమైన మార్పులు

### ఉప ముఖ్యమంత్రి పుష్ప శ్రీవాణి



**కురుపాం, వార్తావళి, అక్టోబర్ 9:** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోసం విప్లవాత్మకమైన మార్పులు తీసుకొస్తున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పాముల పుష్ప శ్రీవాణి తెలిపారు. బాలల బంగారు భవిత కోసం ఎన్నటికీ తరగని, ఎవరూ దోచుకోలేని ఆస్తిగా విద్యను ప్రతీ పేద కుటుంబానికి అందిస్తున్నారని చెప్పారు. తండ్రి తర్వాత అమ్మ తరుపు నుంచి పిల్లల భవిష్యత్తు గురించి అంతగా ఆలోచించే మేనమామ తరహాలోనే పేద పిల్లలను గురించి ఆలోచిస్తున్నారని కితాబిచ్చారు. కురుపాంలోని ఏపీ మోడల్ స్కూల్లో శుక్రవారం నిర్వహించిన జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పుష్ప శ్రీవాణి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వైసీపీ అరకు పార్లమెంటరీ అధ్యక్షులు శత్రచర్ల పరీక్షిత్ రాజు, జిల్లా విద్యశాఖాధికారి నాగమణి, పార్వతీపురం ఐటీడీఏ పిఓ కూర్మనాథ్ తదితరులు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రసంగించిన పుష్ప శ్రీవాణి తన చిన్న నాటి పాఠశాలను గుర్తు చేసుకున్నారు. మాతృభాష అయిన తెలుగుతో పాటుగా బంగారు భవిష్యత్తును అందించే ఆంగ్ల మాధ్యమాన్ని కూడా అందుబాటులోకి తీసుకొచ్చారని, ప్రస్తుతం తెలుగుతో పాటుగా ఇంగ్లీషులోనూ పాఠాలున్న మిర్రర్ ఇమేజ్ పుస్తకాలను ఇచ్చారని గుర్తు చేసారు. ఈ సందర్భంగానే కురుపాం నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన విద్యార్థులకు పుష్ప శ్రీవాణి జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో వై.సి.పి అరకు పార్లమెంటరీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు, ఐ.టి.డి.ఎ, ప్రాజెక్ట్ అధికారి ఆర్.కూర్మనాథ్, జిల్లా విద్యాశాఖాధికారి నాగమణి, ట్రైబల్ వెల్ఫేర్ డి డి కిరణ్ కుమార్,పి. హెచ్.ఓ చిట్టిబాబు, డిప్యూటీ డి. ఇ. ఓ మోహన రాయుడు, ఎ. ఎం.సి చైర్మన్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఎంపిడివో లు, తహశీల్దార్లు, ఎం.ఇ.ఓ లు, వివిధ శాఖల అధికారులు విద్యార్థిని విద్యార్థులు తల్లి,దండ్రులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ నూతన భవనాన్ని ప్రారంభించిన మంత్రి బొత్స



**విజయనగరం, వార్తావళి, అక్టోబర్ 9:** రెడ్ క్రాస్ సంస్ద ద్వారా జిల్లా ప్రజలందరికీ అవసరమైన సేవలు అందేలా కృషి చేయడం జరుగుతోందని రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖామాత్యులు బొత్స సత్యనారాయణ తెలిపారు. నెహ్రూ యువ కేంద్ర ఆవరణలో రూ.86 లక్షల వ్యయంతో నిర్మించిన రెడ్ క్రాస్ భవనాన్ని శుక్రవారం మంత్రి ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రెడ్ క్రాస్ భవనం నుండి సేవలు అందించేందుకు అవసరమైన ఎక్విప్ మెంట్ ను కూడా వెంటనే ఏర్పాటు చేసుకోవాలని కలక్టర్ కు సూచించారు. అందుకు అవసరమైన ఎక్విప్ మెంట్ వివరాలు, నిధుల సమీకరణ కోసం ప్రతిపాదనలను పంపాలని కలక్టర్ కు తెలిపారు. ఇందుకు అవసరమైన నిధులను సిఎస్ఆర్ కింద సమకూర్చుకొనుటకు గల అవకాశాలను కూడా ప్రతిపాదించాలన్నారు. పూర్తిస్థాయిలో సేవలు అందించేందుకు సిద్ధం చెయ్యాలన్నారు. అనంతరం భవన ఆవరణలో మంత్రి, పార్లమెంటు సభ్యులు బెల్లాన చంద్రశేఖర్, స్థానిక శాసనసభ్యులు కోలగట్ల వీరభద్ర స్వామి, జిల్లా కలక్టరు డా. ఎం. హరి జవహర్ లాల్, జిల్లా సూపరింటెండెంట్ బి. రాజకుమారితో కలిసి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సంస్ద జిల్లా శాఖ చైర్మన్ కె.ఆర్.డి. ప్రసాదరావు, సెక్రటరీ కె. సత్యం, సంయుక్త కలక్టరు (ఆసరా) జె. వెంకటరావు, మున్సిపల్ కమిషనర్ ఎస్.ఎస్. వర్మ, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ విక్రమాదిత్య, రెడ్ క్రాస్ సంస్ద సభ్యులు పాల్గొన్నారు.

## అమ్మవారి సిరిమాను జాతర ఏర్పాట్లుపై మంత్రి బొత్స సమీక్ష



**విజయనగరం, వార్తావళి, అక్టోబర్ 9:** ఉత్తరాంధ్ర ఇలవేల్పు పైడితల్లి అమ్మవారి సిరిమాను జాతర ఏర్పాట్లుపై మంత్రి బొత్స సత్యనారాయణ కలక్టరుకార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. పాల్గొన్న ఎంపీ బెల్లాన చంద్ర శేఖర్, స్థానిక ఎమ్మెల్యే కోలగట్ల వీర భద్ర స్వామి, కలెక్టర్ ఎం హరి జవహర్ లాల్.ఎస్పీ రాజకుమారి. అధికారులు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్ర స్వామిమాట్లాడుతూ కోవిడ్ నేపథ్యంలో అమ్మ వారి జాతరకు జన రద్దీ లేకుండా నిర్వహించాలి.పూరి, తిరుమల బ్రహ్మోత్సవాలు ఏవిధంగా కొవిడ్ నిబంధనలు మేరకు నిర్వహించిన తీరులో సిరిమాను ఉత్సాహం పరిమిత సంఖ్యలో వాహన సేవలకు సంబంధించిన వారికి అనుమతి ఇవ్వాలని నిర్ణయించారు. తోలేళ్ళు రోజున నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు రద్దు చేయాలి. అమ్మవారి జాతర ఒక్క రోజు పండుగ కాదు, నెల రోజుల పాటు జరుగుతున్న నేపథ్యంలో ఓకేరోజుకాకుండా ప్రతి రోజూ దర్శనం చేసుకోవచ్చునని ప్రజల్లో అవగాహన కల్పించాలి.

## నవరాత్రి బ్రహ్మోత్సవాలకు తిరుమల కొండలు ముస్తాబు



**తిరుపతి, వార్తావళి, అక్టోబర్ 9:** నవరాత్రి బ్రహ్మోత్స వాలకు తిరుమల కొండలు ముస్తాబవుతున్నాయి. ఈ నెల 16 నుంచి 24వ తేదీ వరకు జరగనున్న నవరాత్రి బ్రహ్మో త్సవాలకు తిరుమల ముస్తాబవు తోంది. గత నెలలో జరిగిన వార్షిక బ్రహ్మోత్సవాలను ఆలయానికే పరిమితం చేసి ఏకాంతంగా నిర్వహించిన టీటీడీ నవరాత్రి బ్రహ్మో త్సవాలకు మాత్రం పరిమిత సంఖ్యలో భక్తులను గ్యాలరీ ల్లోకి అనుమతిస్తున్నారు. స్వామివారి వాహనసేవలను మాడవీధుల్లో జరపాలని నిర్ణయించింది. భక్తులు భౌతిక దూరం పాటించేలా నాలుగు మాడవీధుల్లో సర్కిల్ మార్కింగ్ పనులు గురువారం పూర్తిచేశారు. నవరాత్రి బ్రహ్మోత్సవాలకు 15న అంకురార్పణను నిర్వహించనున్నారు.

## సోషల్ సైంటిస్టు మాన్యశ్రీ కాన్షీరాం 14వ వర్ధంతి



**విజయనగరం, వార్తావళి, అక్టోబర్ 9:** బహుజనసమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్షీరాం 14వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు డాక్టరు పి.వెంకట రమణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోన్ -1 కో ఆర్డినేటర్ సోము. రాంబాబు పాల్గోని కాన్షీరాం చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ అంబేద్కర్ గారి నిజమైన వారసునిగా ఒక రక్తపు బొట్టు చిందించకుండా రాజ్యాధికారం ఎలా సాదించవచ్చో దేశంలో అతి పెద్ద రాష్ట్ర మైన ఉత్తర ప్రదేశ్ కు బెహన్ కుమారి మాయావతి గారిని సి.యమ్. ని చేసి సాదించి చూపించారు. రమణ మాట్లాడుతూ దేశంలో అణగారిన వర్గాలు ను, మహిళలు పై దాడులు హత్యాచారాలు పోరాటాలతో సాదించలేమని కేవలం అధికారం తో వీటన్నిటి ని ఆపగలమని మహనీయులు కాన్షీరాం గారు చెప్పారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్యదర్శి ఆర్జి.శివ ప్రసాద్,ఉపాధ్యక్షులు సిరిగిడి.శివ,25వ డివిజన్ అభ్యర్థి గోవిందమ్మ, ప్రధాన కార్యదర్శి కొమ్ము సోములు, విజయనగరం నియోజకవర్గం అధ్యక్షులు బిలాల్ అహ్మద్, కార్యదర్శి బికారి, బహుజన శ్రామిక సంఘ్ బండి.రవి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ హక్కుల సాధన సమితి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడుగా చాట్ల రమణ నియామకం



**శ్రీకాకుళం, వార్తావళి, అక్టోబర్ 9:** శ్రీకాకుళం జిల్లా బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడుగా చాట్ల రమణ ఎన్నికయ్యారు.ఈ మేరకు గురువారం బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు పెద్దెమ్ శెట్టి వెంకటేశ్వరరావు నియామక.పత్రం అందించారు. ఈ సందర్భంగా చాట్ల రమణ మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో బీసీల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. జిల్లా అధ్యక్షుడుగా నన్ను నియమించి న రాష్ట్ర అధ్యక్షుడు పెద్దెమ్ శెట్టి వెంకటేశ్వరరావుకు అభినందనలు తెలిపారు.

## బీసీ హక్కుల సాధన సమితి రాష్ట ఉపాధ్యక్షుడుగా గొర్లె సూరిబాబు నియామకం



**విజయనగరం, వార్తావళి, అక్టోబర్ 9:** బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గొర్లె సూరిబాబు నియామకం అయ్యారు.ఈ మేరకు గురువారం రాష్ట్ర అధ్యక్షుడు పెద్దెమ్ శెట్టి వెంకటేశ్వరరావు నియామకం పత్రం అందించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు గా నియామకం అయిన గొర్లె సూరిబాబు మాట్లాడుతూ బీసీ హక్కుల కోసం పోరాటం చేస్తామన్నారు.బీసీలకు రాజ్యాధికారం కోసం పని చేయడానికి తనవంతు ప్రయత్నం చేస్తామన్నారు. దేశం లో బీసీ జనాభా అత్యధికంగా ఉన్న రాజ్యాధికారానికి దూరంగా ఉన్నారన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు గా నియమించడం తో బీసీల అభివృద్ధి కి మరింత కృషి చేయడానికి మరింత బాధ్యత పెరిగిందన్నారు.నన్ను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు పెద్దెమ్ శెట్టి వెంకటేశ్వరరావు గారికి ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామన్నారు.

## పోలీసెట్-2020 ప్రవేశ పరీక్షా ఫలితాలు విడుదల



**అమరావతి, వార్తావళి, అక్టోబర్ 9:** పోలీసెట్-2020 ప్రవేశ పరీక్షా ఫలితాలు ప్రకటించిన ఏపీ స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. అనంత రాము, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ ఎమ్ ఎమ్ నాయక్ విడుదల చేశారు. శుక్రవారం మధ్యాహ్నం ప్రసాదంపాడులోని సాంకేతిక విద్యా సంస్థ కమిషనర్ కార్యాలయంలో ఫలితాలు విడుదల సెప్టెంబర్ 27న నిర్వహించిన ఈ పాలిటెక్నిక్లో ప్రవేశాలు కోసం పరీక్షలు నిర్వహించారు. మొత్తం 88732 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో 71631 (84.85%) మంది హాజరు అయ్యారు. బాలురు 50706 మంది, బాలికలు 20925 మందికి గాను బాలురు 42313 (83.45%) మంది, బాలికలు 18467 (88.25%) మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రవేశపరీక్షలు రాసిన షెడ్యూల్ కులాలకు చెందిన 9293 మంది, షెడ్యూల్ ట్రైబ్ కు చెందిన 2972 దరఖాస్తు చేసుకున్నారు. 100 శాతం మంది అర్హత సాధించారు. ప్రవేశ పరీక్ష ఫలితాలులో 2017 లో 78.20%, 2018 లో 80.19%, 2019లో 84.33%, 2020 84.85% ఉత్తీర్ణత సాధించారు. 84 ప్రభుత్వ కాలేజీల్లో 16155 సీట్లు, 2 ఎయిడెడ్ కాలేజీల్లో 598 సీట్లు, 185 ప్రవేట్ కాలేజిలో 49989 సీట్లు అందుబాటులో ఉన్నాయి.

## నీటి సమస్య వెంటనే నీటి సమస్య పరిష్కరించాలి

### రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్ బి. అంజాద్బాష



**కడప, వార్తావళి, అక్టోబర్ 9:** ఖలీల్ నగర్ 34వ డివిజన్లో నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు ఎస్ బి. అంజాద్బాష సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం ఉప ముఖ్యమంత్రి వర్యులు 34వ డివిజన్ ఖలీల్ నగర్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలంలో వరదలు వచ్చి వాగులు వంకలు పొంగుతుంటే ఖలీల్ నగర్లో మంచినీటి సమస్య ఉందని ప్రజలు చెప్పడం చాలా బాధాకరంగా ఉందన్నారు. ఈరోజు సాయంత్రం లోపల ఈ ప్రాంతంలో నీటి సమస్య పరిష్కరించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. కరెంటు సమస్య ఉన్నట్లయితే వెంటనే పరిష్కరించి నీటి సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని ట్రాన్స్కో డీఈ కి సూచించారు. కడప నగరంలో ఎక్కడ కూడా తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఈ ఈ భాస్కరరావు, ఏఈ అంజలి కుమార్, డి ఈ శ్రీనివాసులు, వైఎస్ఆర్సిపి నాయకులు దాసరి శివప్రసాద్, 31వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి అజ్మతుల్లా, నగర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు అహ్మద్ పాల్గొన్నారు.

## వైద్యులను సత్కరించటం అమితానందాన్ని కలిగిస్తోంది



**కడప, వార్తావళి, అక్టోబర్ 9:** అమీర్ బాబు స్వగృహంలో నేడు వారు కోవిడ్ 19 రోగులకు చేసిన అమోఘమైన సేవలకు గుర్తింపుగా రాష్ట్ర తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి, పోలుదాసు కృష్ణమూర్తి గారు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వి.ఎస్. అమీర్ బాబు గారు, పోలుదాసు కృష్ణమూర్తి గారు మాట్లాడుతూ యావత్తు ప్రపంచాన్ని ఆందోళనకు గురిచేసిన కరోనా మహమ్మారి కష్టకాలంలో తమ కుటుంబ బాంధవ్యాలను, ఐహిక సుఖాలను త్యజించి కరోనా రోగులకు సేవ చేసిన ఈ వైద్యులను సన్మానించడం నాకెంతో ఆనందాన్ని కలిగిస్తోందని కృష్ణమూర్తి గారు అన్నారు. స్వంత కుటుంబ సభ్యులే కరోనా బారిన పడిన వారిని అంటరాని వారుగా చూసే సమయంలో మానవ సేవే మాధవ సేవగా భావించి... అనునిత్యం కంటికి రెప్పలా చూసుకుంటున్న వైద్యులు మహోన్నతులని కొనియాడారు. పరమ పవిత్రమైన రంజాన్ మాసంలో కూడా కరోనా రోగులకు సేవాలందించి ప్రత్యక్ష దైవాలుగా ప్రజల మన్ననలు పొందారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ఫార్మర్ శ్రీనివాసులు, వి.ఎస్.జమీల్, మాజీ జిపి గుర్రప్ప, ఈశ్వరయ్య, ఆమూరి బాలదాసు, జలతోటి జయకుమార్, మాసా కోదండ రామ్, కొమ్మలపాటి, నాసర్ అలీ, ఓబులేసు పాల్గొన్నారు.



గుర్ల మండలం పెద బంటుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "వైయస్సార్ విద్య కానుక" కార్యక్రమంలో పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు వైఎస్ఆర్ కానుక కిట్లు పంపిణీ చేసిన విజయనగరం పార్లమెంట్ సభ్యులు!! బెల్లాన చంద్రశేఖర్ (పెదబాబు) విజయనగరం జిల్లా రాజకీయ వ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాస్రావు (చిన్న శ్రీను) నాఫెడ్ డైరెక్టర్ కె.వి సూర్య నారాయణ రాజులిగుర్ల మండల పార్టీ అధ్యక్షులు శీర అప్పల నాయుడు, పార్టీ నాయకులు పోట్నూరు సన్యాసినాయుడు పాఠశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**- వార్తావళి, పార్వతీపురం**



కలెక్టర్ కార్యాలయం చేరుకున్న మంత్రి బొత్స సత్యనారాయణ, శాసన సభ్యులు కోలగట్ల వీరభద్రస్వామి, పలువురు దివ్యాంగ బాలలకు వినికిడి పరికరాలు పంపిణీ

**- వార్తావళి, జియ్యమ్మవలస**



కురుపాంలో ఎపి మోడల్ స్కూల్లో జగనన్న విద్యా కానుక కార్యక్రమంలో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి పుష్ప శ్రీ వాణి, జిల్లా విద్యాశాఖ అధికారి నాగమణి, అరకు పార్లమెంట్ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి ఆర్.కూర్మనాథ్.

**- వార్తావళి, కురుపాం**

## కన్వర్జేన్స్ పనులకు అత్యంత ప్రాధాన్యత నివ్వాలి

### ప్రత్యేకాధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్

**విజయనగరం, వార్తావళి, అక్టోబర్ 9:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గ్రామ సచివాల యాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్ఆర్ వెల్నేస్ కేంద్రాలు, అంగన్వాడి కేంద్రాలకు సంబంధించిన భవన నిర్మాణాలకు అత్యంత ప్రాధాన్యత నివ్వాలని జిల్లా కలెక్టర్ డా. ఎం. హరి జవహర్ లాల్ ఆదేశించారు. ఆ మేరకు నియోజక వర్గాల ప్రత్యేకాధికారులకు ఆదేశాలు జారీచేసారు. జిల్లాలో 664 గ్రామ సచివాలయాలు, 628 రైతు భరోసా కేంద్రాలు, 509 వెల్నెస్ కేంద్రాలు, 804 అంగన్వాడి కేంద్రాలను నిర్మించేందుకు లక్ష్యంగా నిర్ణయించామని అయితే ఇప్పటికీ గ్రౌండ్ కాకుండా అనేక భవనాలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ పనులను పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా, గిరిజన సంక్షేమ శాఖల ఇంజినీరింగ్ అధికారుల ద్వారా చేపట్టడం జరుగుతోందని ఆయా ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షించుకొని పనులు వచ్చే మార్చి 31లోగా అన్ని గ్రౌండ్ అయ్యేలా చూడాలని ప్రత్యేకాధికారులను ఆదేశించారు. అందుకోసం స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ వేగంగా పనులు జరిగేలా చూడాలన్నారు. భూసంబంధిత సమస్యల కోసం స్థానిక తహశీల్దార్లతో చర్చించుకోవాలని సూచించారు. నియోజక వర్గ ప్రత్యేకాధికారులు పనుల పురోగతిపై ప్రతి శనివారం నివేదికను నిర్ధేశించిన ప్రొఫార్మాలో అందజేయాలని ఆదేశించారు. జిల్లాలో గల తొమ్మిది నియోజక వర్గాలలో 74 గ్రామ సచివాలయ భవనాలు, 225 రైతు భరోసా కేంద్రాల భవనాలు, 231 వెల్నెస్ భవనాలు మొత్తం 529 భవనాల గ్రౌండ్ కాలేదని, వీటిని త్వరితగతిన గ్రౌండింగ్ చెయ్యాలన్నారు.



గుంటూరు జిల్లాలో దారుణం జరిగింది. జామకాయ కోశాడనే కోపంతో అన్నపై తమ్ముడు గొడ్డలితో అతి కిరాతకంగా దాడి చేశాడు. వెల్దుర్తి మండలం కొత్తపుల్లారెడ్డి గూడేనికి చెందిన కేతావత్ నాగేశ్వరరావు పక్కనే ఉన్న తమ్ముడు ఇంట్లోని చెట్టుకున్న జామకాయ కోశాడు. దీంతో తమ్ముడు శంకర్నాయక్ కోపంతో ఊగిపోయాడు.. గొడ్డలి తీసుకుని అన్నపై దాడిచేసి గాయపరిచాడు.

**- వార్తావళి, గుంటూరు**

# సంపాదకీయం

## మొగ్గుచూపే ధోరణి

కరోనా వైరస్ మహమ్మారి భూగోళంపై పంజా విసరడం మొదలుపెట్టి ఏడు నెలలు కావస్తోంది. దాని తీరు అర్థం చేసుకోవడంలో, అరికట్టడంలో వైద్యరంగ నిపుణులు ఇప్పటికీ పూర్తిగా విజయం సాధించలేకపోయారు. వాక్సిన్ అందుబాటులోకొచ్చేవరకూ ఇది తప్పదు. అంతవరకూ అందరూ ఆ మహమ్మారి విషయంలో అప్రమత్తంగా వుంటూ తగిన ముందు జాగ్రత్తలు తీసుకోవాల్సిందే. నీట్, జేఈఈ ప్రవేశ పరీక్షల నిర్వహణపై సుప్రీంకోర్టు సోమవారం వెలువరించిన తీర్పును ఈ నేపథ్యంలో చూడాలి. ప్రవేశ పరీక్షలు వాయిదా వేయడం కుదరదని, అవి యథాప్రకారం వచ్చే నెలలో నిర్వహిం చాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. 11 రాష్ట్రాలకు చెందిన 11మంది విద్యార్థులు దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ అరుణ్ మిశ్రా నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఈ తీర్పునిచ్చింది. ఆ వైరస్ కనుమరుగు కావడానికి ఎంతకాలం పడుతుందో తెలియని ప్రస్తుత పరిస్థితుల్లో వాయిదా వేయడం ఎలా సమర్థనీయమని ధర్మాసనం ప్రశ్నించింది. సమస్యలెన్నివున్నా జీవనం సాగుతూ వుండా ల్సిందేనని వ్యాఖ్యానించింది. నీట్, జేఈఈలపైనే కాదు... విశ్వవిద్యాలయాలు డిగ్రీ ఫైనలియర్ పరీక్షలను సెప్టెంబర్ నెలాఖరుకల్లా పూర్తి చేయాలంటూ యూజీసీ గత నెల 6న జారీచేసిన నోటిఫి కేషన్‌పైనా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. అలాగే ఆయుష్ పోస్టుగ్రాడ్యుయేట్ ప్రవేశ పరీక్ష నిర్వహణపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ పిటిషన్ దాఖలైంది. విశ్వవిద్యాలయాల పరీక్షల నిర్వ హణపై కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కూడా వెనకాడుతున్నాయి. కరోనా వైరస్ మహమ్మారిపై పౌరుల్లో నెలకొన్న భయాందోళనలకు ఈ పిటిషన్లు అద్దం పడుతున్నాయి. మన దేశంలో కరోనా కేసుల సంఖ్య పెరిగింది. రోజూ దాదాపు 60,000 కొత్త కేసులు నమోదవుతున్నాయి. అన్ని రాష్ట్రాల్లోనూ కరోనా పరీక్షల సంఖ్య పెరగడం, ప్రజల్లో చైతన్యం పెరిగి అనారోగ్యంపాలైతే స్వచ్ఛందంగా పరీక్షకు సిద్ధపడటం వల్ల ఈ స్థాయిలో కేసులు వెల్లడవుతున్నా యనుకోవచ్చు. కరోనాకు ఇంతవరకూ మందు లేదు. అయితే దాన్ని అరికట్టడంలో తోడ్పడుతున్నాయని నిర్ధారణ అయిన వేరే వ్యాధుల ఔషధాలను వ్యాధిగ్రస్తులకు వినియోగిస్తున్నారు.రోగి లక్షణాలను బట్టి వివిధ మందులతో చికిత్స చేస్తున్నారు. కరోనా వచ్చి తగ్గినవారిలో లభించే సీరమ్‌తో కూడా రోగులకు చికిత్స అందిస్తున్నారు. వీటన్నిటివల్లా రికవరీ రేటు చెప్పుకోదగ్గ రీతిలో పెరిగింది. అదే సమయంలో కొన్ని రాష్ట్రాలు కరోనా నిర్ధారణ పరీక్షల విషయంలో ఇంకా వెనకబడేవున్నాయి. వెల్లడైన కేసులతో పోలిస్తే వ్యాధిగ్రస్తులు మూడు రెట్లు ఎక్కువ వుండొచ్చని హైదరాబాద్ నగరంలో పరిశోధన చేసిన సీసీఎంబీ సంస్థ అంచనా వేస్తోంది. మొన్న మే నెలవరకూ ఆ వ్యాధిని అరికట్టడంలో విజయం సాధించినట్టే కనిపించిన కేరళలో ఆ తర్వాత క్రమేపీ కేసుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. ఇవన్నీ పరిస్థితుల తీవ్రతను తెలియజేస్తున్నాయి. రెండురోజులక్రితం ప్రపంచ ఆరోగ్య సంస్థ చేసిన ప్రకటన కూడా గమనించదగ్గది. ప్రస్తుతం 20-40 ఏళ్ల వయసులోవున్నవారి వల్ల కరోనా వైరస్ వేగంగా విస్తరిస్తోందని ఆ సంస్థ హెచ్చ రించింది. ఈ వయసువారు కరోనా బారినపడినా లక్షణాల జాడ లేకపోవడంతో యథేచ్ఛగా తిరుగు తున్నారని, పర్యవసానంగా వ్యాధి వ్యాపిస్తోందని వివరించింది. పరీక్షలు నిర్వహించే ముందు ఇలాంటి అంశాలన్నీ పరిగణనలోకి తీసుకోక తప్పదు. విద్యార్థుల కెరీర్ చాలా ముఖ్యమే. నీట్, జేఈఈ పరీక్షలు ఏప్రిల్, మే నెలల్లో జరగాల్సివుంది. ఈ పరీక్షలేమిటి... సీబీఎస్ఈ వార్షిక పరీక్షలు మొదలుకొని దాదాపు అన్ని పరీక్షలూ అప్పటినుంచీ వాయిదాలు పడుతూనే వున్నాయి.కొన్ని రాష్ట్రాలు చేసేది లేక టెన్త్, ఇంటర్ విద్యార్థులను పరీక్షలతో సంబంధం లేకుండా ఉత్తీర్ణులను చేయాల్సివచ్చింది. తరగతుల నిర్వహణ సమస్యగా మారడంతో ఆన్‌లైన్ బోధనవైపు మొగ్గుచూపే ధోరణి పెరిగింది. ఇలాంటి పరిస్థితుల్లో విద్యార్థుల కెరీర్ అయోమయంలో పడుతుందన్న ఒక్క కారణంతో ప్రవేశ పరీక్షలు యథావిధిగా జరపాలనడంలో సహేతుకత ఏమిటో అర్థంకాదు. నీట్‌కు 17 లక్షలమంది, జేఈఈకి 11 లక్షలమంది హాజరుకావాల్సివుంది. ఈ పరీక్షల్ని పకడ్బందీ జాగ్రత్తలు తీసుకుని జరుపుతామని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చారు. పరీక్షా కేంద్రాల వద్ద అధికారులు పటిష్టమైన ఏర్పాట్లు చేస్తారనడంలో సందేహం లేదు.

## అక్టోబర్ 10 రచయిత ఆర్‌కే నారాయణ్ జననం

**680 : ముహమ్మద్ ప్రవక్త మనుమడు హుసేన్ ఇబ్న్ అలీ ఇబ్న్ అబీతాలిబ్ మరణం (జ.626).**

**1731 : బ్రిటిష్ తత్వవేత్త మరియు శాస్త్రవేత్త హెన్రీ కేవిండిష్ జననం (మ.1810).**

**1906 : ప్రముఖ భారతీయ రచయిత ఆర్.కే. నారాయణ్ జననం (మ.2001).**

**1908 : అన్ని పాత్రలలో రాణించిన అద్భుతమైన సహాయ నటుడు ముదిగొండ లింగమూర్తి జననం (మ.1980).**


**1908 : స్త్రీ పాత్రధారణలో గొప్ప పేరు సంపాదించుకున్న నటనాగ్రేసరుడు బుర్రా సుబ్రహ్మణ్యశాస్త్రి జననం.**

**1960 : ప్రముఖ తెలుగు సినిమా ప్రతినాయకుడు, హాస్యనటుడు రఘు బాబు జననం.**

**1990 : వరంగల్లు సమీపంలో ఒక రైలు బోగీకి నక్సలైట్లు నిప్పంటించిన సంఘటనలో 60 మందికి పైగా మరణించారు.**

**2011 : ప్రఖ్యాతిగాంచిన భారతీయ గజల్ గాయకుడు జగ్జీత్ సింగ్ మరణం (జ.1941).**


ఆర్.కే. నారాయణ్ మద్రాస్ (ప్రస్తుత చెన్నై)లో జన్మించాడు. ఇతని తండ్రి ఒక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు. నారాయణ్ అదే పాఠశాలలో కొన్నాళ్ళు చదివాడు. ఉద్యోగరీత్యా తండ్రి తరచూ బదిలీ అవుతూ ఉండడంతో, నారాయణ్ తన బాల్యంలో కొన్నాళ్ళు అమ్మమ్మ పార్వతి వద్ద పెరిగాడు.ఆ సమయంలో, ఒక నెమలి, ఒక అల్లరి కోతి ఇతనికి ఆప్తమిత్రులుగా ఉండేవి. అమ్మమ్మ ఇతనికి కుంజప్ప అనే ముద్దుపేరు పెట్టింది. చుట్టాల్లో ఆ పేరే స్థిరపడి పోయింది. ఆమె నారాయణ్‌కు గణితం, పురాణాలు, భారతీయ శాస్త్రీయ సంగీతం, సంస్కృతం నేర్పించింది. ఇతని తమ్ముడు ఆర్.కె.లక్ష్మణ్ ప్రకారం, కుటుంబ సభ్యులు అందరు సాధారణంగా ఇంగ్లీషులోనే సంభాషించేవారు. నారాయణ్, అతని తోబుట్టువులు ఏదైనా వ్యాకరణ తప్పులు చేస్తే, కుటుంబసభ్యులు సహించేవారు కాదు. అమ్మమ్మతో ఉన్నప్పుడు, నారాయణ్ పురసవాకం లోని లూథరన్ మిషన్ స్కూల్, సి.ఆర్.సి. హై స్కూల్, క్రిస్టియన్ కాలేజీ హై స్కూలు వంటి వాటిలో చదివాడు.నారాయణ్ ఒక పుస్తకాల పురుగు. ప్రారంభ దశలో ఇతడు డికెన్స్, వోడ్ హౌస్, ఆర్థర్ కోనన్ డోయల్, థామస్ హార్డీ రాసిన పుస్తకాలని చదివాడు.నారాయణ్ తండ్రి మహారాజ కళాశాల ప్రాంగణంలో ఉన్న ఉన్నత పాఠశాలకు బదిలీ కావటంతో ఆయన కుటుంబసమేతంగా మైసూరుకు మారాడు. పాఠశాలలోని గ్రంథాలయంతో పాటు, తండ్రి స్వంత గ్రంథాలయం కూడా అందుబాటులో ఉండటంతో, పుస్తకాలు చదవటంలో ఇతడికి ఆసక్తి ఏర్పడింది. స్వయంగా తానే రాయటం కూడా అలవాటు చేసుకున్నాడ్య. ఉన్నత పాఠశాల విద్య ముగించాక, నారాయణ్



విశ్వవిద్యాలయ ప్రవేశ పరీక్ష తప్పి, ఇంటిలోనే చదువుకుంటూ, రాసుకుంటూ ఒక సంవత్సరం గడిపి, తర్వాత 1926 సంవత్సరము పరీక్షలో ఉత్తీర్ణుడై మైసూరు మహారాజ కళాశాలలో చేరాడు. బేచలర్ పట్టా పొందడానికి నారాయణ్ నాలుగు సంవత్సరాలు తీసుకున్నాడు. ఇది మామూలు కంటే ఒక ఏడాది ఎక్కువ. మాస్టర్ డిగ్రీ చదవడం వల్ల సాహిత్యంలో ఉన్న ఆసక్తి తగ్గిపోతుందని ఒక మిత్రుడు చెప్పడంతో, కొంత కాలం ఇతడు ఒక పాఠశాల ఉపాధ్యాయునిగా ఉద్యోగం చేసాడు. అయితే, ప్రధానోపాధ్యాయుడు ఇతడిని వ్యాయామ ఉపాధ్యాయుని స్థానంలో పని చేయమని చెప్పినప్పుడు, ఇతడా ఉద్యోగాన్ని మానేశాడు. తనకు తగిన పని రచనలే అని ఈ అనుభవం వల్ల తెలుసుకుని, ఇంట్లోనే ఉండి నవలలు రాయడం ప్రారంభించాడు.ఇతని మొదటి రచన డెవెలప్మెంట్ అఫ్ మారిటైం లాస్ అఫ్ 17త్ సెంచురీ ఇంగ్లాండ్ అనే పుస్తక పరిచయం. ఆ తర్వాత ఆంగ్ల పత్రికలకు కథలు వ్రాయడం ప్రారంభించాడు. తన ఆఖరి సంవత్సరాలలో నారాయణ్, దాదాపు ప్రతిరోజూ సాయంత్రం, ది హిందూ సంపాదకుడైన ఎన్.రామ్‌తో గడిపేవారు. ఇతడు చెన్నైలో తన 94వ వయస్సులో 2001 మే 13వ తేదీన మరణించాడు.

## శ్రీ వామన విజయం!

మహిమాన్వితమైన శ్రీవామన చరిత్రను విన్నవారు నిశ్చయంగా సమస్త పాపాల నుండి బయటపడతారు. అప్పుడు వారి కష్టాలు, దుఃఖాలు వాటంతటవే నశించి పోతాయి. శ్రీవామన చరిత్ర ఫలశ్రుతిని తెలుపుతూ శ్రీశుకదేవుడు, దేవతా ప్రీత్యర్థం చేసే కర్మలలోగాని, పితృదేవతల ప్రీత్యర్థం చేసే కర్మలలోగాని, వివాహం వంటి సాంఘిక కర్మల లో గాని వామన చరిత్రను కీర్తిస్తే వారి కార్యం నిర్వి ఘ్నంగా అత్యంత శుభప్రదమ వుతుందని తెలియజేశాడు.



**'ఛలయసి విక్రమణే బలి మద్భుత వామన**
**పదనఖనీర జనిత జనపావన**
**కేశవధృత వామనరూప జయజగదీశ హరే'**

'ఓ కేశవా! ఓ జగదీశా! వామనరూపాన్ని ధరించిన ఓ హరీ! నీకు జయము జయము. మహోన్నతమైన అడుగులతో నువు బలి మహారాజు ఆట కట్టించావు. నీ పాద పద్మముల నుండి బయల్వెడలిన గంగా జలంతో ఈ జగత్తులోని సకల జీవులను ఉద్ధరించావు' అన్నది ఈ శ్రీవామన స్తుతి భావన. 12వ శతాబ్దానికి చెందిన సుప్రసిద్ధుడైన శ్రీ జయదేవ గోస్వామి 'శ్రీవామనదేవుని విజయం' గురించి 'దశావతార స్తోత్రం'లో రచించారు. ఈ విధంగా దేవదేవుడైన శ్రీహరి దశావతారాలలో ఒకా నొక సుప్రసిద్ధ అవతారంగా శ్రీ వామనదేవుడు భక్తుల హృదయాలలో నిలిచిపోయాడు. కవులతో విశే షంగా కీర్తనలు అందుకొన్నాడు. తెలుగువారికి సుపరి చితమైన 'ఇంతింతై వటుడింతయై మఱియు దానింతై నభోవీథిపై..' అనే శ్రీ భక్త పోతనామాత్యుల విరచితమైన భాగవతంలో కూడా శ్రీవామన విజయం రమ్యంగా వర్ణితమైంది. శ్రీవామన చరితం గురించి ప్రామాణికంగా తెలుసుకోవాలంటే శ్రీవ్యాసదేవ విరచితమైన శ్రీమద్భాగవతంలోకి వెళ్లాల్సిందే. అందులో శ్రీవామనదేవుని ప్రస్తావన మొదటి స్కంధంలోను, దశమ స్కంధంలోను కొద్దిగా వచ్చినా, 8వ స్కంధంలో విస్తారంగా వర్ణితమైంది. వేదవి భజన, పురాణాలు, బ్రహ్మసూత్రాలు, ఉపనిషత్తులు, మహాభారతం చివరగా శ్రీమద్భాగవతాన్ని అందించిన శ్రీవ్యాసదేవుడు పూర్ణసంతుష్టిని పొందినట్లు భాగవతంలో స్పష్టంగా ఉంది. ఇందులోని మొదటి అధ్యాయంలో భగవంతుని అవతారాలలో భాగంగా శ్రీవామనావతారం 'పదిహేనవది.'.

**పంచదశం వామనకం కృత్వాగాదధ్వరం బలేః**
**పదత్రయం యాచమానః ప్రత్యాదిత్సు స్త్రిపిష్టపమ్**

'పదిహేనవ అవతారంలో భగవానుడు వామనదేవుని రూపాన్ని స్వీకరించి బలి మహారాజు ఏర్పాటు చేసిన యజ్ఞస్థలిని సందర్శించాడు. త్రిభువన రాజ్యాన్ని తిరిగి పొందాలని హృదయంలో తలచినప్పటికీ ఆ దేవదేవుడు కేవలం మూడు అడుగుల నేలను మాత్రమే దానంగా పొందాడు'.

**మూడుసార్లు పుత్రునిగా భగవంతుడు:**

ద్వాపర యుగాంతంలో శ్రీకృష్ణుడు దేవకీ వసుదేవులకు అష్టమ సంతానంగా మథురలోని కారాగారంలో జన్మించాడు. అప్పుడు సాక్షాత్తుగా చతుర్భుజాలు, శంఖచక్రగదాపద్మాలు, వనమాల, కిరీట కుండలాలు, పీతాంబరాలతో వారికి దర్శనమిచ్చాడు. "మీరు స్వాయంభువ మన్వంతరంలో పృశ్నిసుతవులుగా జన్మించారు. ప్రజాసృష్టి చేయమని బ్రహ్మదేవుడు ఆజ్ఞాపించినప్పుడు మీరిద్దరు ఎంతో ఇంద్రియ నిగ్రహంతో తీవ్ర తపస్సు చేశారు. 12,000 దేవతా సంవత్సరాలు తపస్సు చేశాక మీకు నేను దర్శనమిచ్చాను. 'నావంటి పుత్రుని పొందాలని' వరం కోరారు. ఫలితంగానే పృశ్నగర్భంలో నేను అవతరించాను. మీరు తర్వాతి యుగంలో 'అదితి కశ్యపులు'గా జన్మించారు. అప్పుడు మళ్లీ నేను మీకు 'వామనదేవుని'గా ఆవిర్భవించాను. ఉపేంద్రుడిగా ప్రసిద్ధి చెందాను. ఇక, ఇప్పుడు ద్వాపరయుగంలో 'దేవకీ దేవులు'గా జన్మించిన మీకు మూడవసారి పుత్రుని అయ్యాను. నా మాటలు సత్యం. మీ పూర్వజన్మలను గుర్తు చేయడాకే ఈ విష్ణురూపంలో మీ ముందు కు వచ్చాను' అని భగవంతుడు వారితో అన్నాడు. శ్రీమద్భాగవతంలోని దశమ స్కంధంలో శ్రీకృష్ణుని ఆవిర్భావ వేళ ఈ విషయం వెల్లడైంది. పృశ్ని-సుతవులనే దంపతులకు భగవంతుడు మూడుసార్లు పుత్రుడుగా లభించాడు. వారిలో ఒకరే శ్రీవామనదేవుడు.

## గుహుని అనుమానం

(నిన్నటి తరువాయి)



అతన్ని అంతదూరం నుండే గమనించాడు సుమంత్రుడు. భరతుణ్ణి సమీపించాడు. చెప్పాడిలా."రాకుమారా! రాముని మిత్రుడూ, నిషాధిపతి గుహుడు నీ దర్శనానికి వస్తున్నాడు. అతనికి రాముడు ఎక్కడున్నదీ తెలుసు. అలాగే ఇక్కడి ఈ అడవిదారులన్నీ తెలుసు. అతన్ని ఆప్యాయంగా పలకరించి, అభిమానించండి.""తప్పకుండా" అన్నాడు భరతుడు. "మీరే వెళ్ళి అతనికి స్వాగతం పలకండి." అన్నాడు. భరతుడు చెప్పినట్టుగానే సుమంత్రుడు, గుహునికి స్వాగతం పలికాడు. బంధు మిత్రులతో అతన్ని తోడుకుని వచ్చాడు. భరతుని ముందుంచాడు. గుహుణ్ణి గుచ్చి కౌగిలించుకున్నాడు భరతుడు. ఆ స్పర్శ రాముణ్ణి తలపునకు తెచ్చింది. సంతోషించాడు గుహుడు. చెప్పాడిలా."భరతకుమారా! ఈ ప్రాంతం చాలా బాగుంటుంది. మనసుకీ, శరీరానికీ హాయినీ, ఓదార్పునీ కలిగిస్తుంది. ఇక్కడ మీరు ఎన్ని రోజులు విడిది చేయదలచుకుంటే అన్ని రోజులూ చేయవచ్చు. అయితే ఒక్క మాట! ఇక్కడ ఉన్నన్ని రోజులూ మా ఆతిథ్యాన్ని మీరు తప్పక అంగీకరించాలి." సమాధానంగా నవ్వాడు భరతుడు."మీకు, మీ పరివారానికీ, సైనికులకీ కావాల్సిన మాంసాది ఆహారపదార్థాలన్నీ సిద్ధంగా ఉన్నాయి. స్వీకరించండి. అంతేకాదు, మీ కోరిక మేరకు మా బోయలు మీకిష్టమైన ఎలాంటి పదార్థానైనా తీసు కుని వస్తారు. మొహమాటపడకుండా కావాల్సింది అడిగి తెప్పించుకోండి." "తప్పకుండా" అన్నాడు భరతుడు. గుహుణ్ణి దగ్గరగా తీసుకున్నాడు."మిత్రమా! నేను వీలైనంత త్వరగా అన్న రాముణ్ణి చూడాలి. దయచేసి, మమ్మల్ని ఎంత వేగంగా నువ్వు గంగ దాటిస్తే మేమంత అదృష్టవంతులం." అన్నాడు. సమాధానంగా సాలోచనగా చూశాడు గుహుడు. సన్నగా నవ్వాడు. అతని నవ్వులోని అంతరార్థం గ్రహించలేక పోయాడు భరతుడు. "సభాసదులారా! నా నిర్ణయాన్ని చెబుతున్నాను, వినండి. నేను అన్న రామచంద్రుణ్ణి తీసుకుని రావడానికే అడవులకు వెళ్తున్నాను. ఆయన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తీసుకొస్తాను. ఆయన వచ్చేవరకూ కాళ్ళా వేళ్ళా పడతాను. ఒకవేళ ఆయన రానంటే... నేను కూడా లక్ష్మణునిలా అన్న రామచంద్రుణ్ణి అంటిపెట్టుకుని అక్కడే అడవుల్లో ఉండి పోతాను.""అంత మాటెందుకు రాకుమారా?" సభాసదులు వారించారతన్ని."రాముణ్ణి చేరుకునేందుకు రాదారులు సిద్ధంగా ఉన్నాయి. నేను బయల్దేరుతున్నాను. నాతో ఎవరు వచ్చినా నాకెలాంటి అభ్యంతరమూ లేదు." అన్నాడు భరతుడు. సుమంత్రుణ్ణి చూశాడు."చెప్పు కుమారా?" సమీపించాడతన్ని సుమంత్రుడు."మనం అన్న రాముని దగ్గరకు వెళ్తున్నాం, సైన్యాల్ని సమాయత్త పరచండి.""అలాగే" అన్నాడు సుమంత్రుడు. అక్కణ్ణుంచి నిష్క్రమించాడు. భరతుడు చెప్పినట్టుగానే సైన్యాల్ని సిద్ధం చేసి వచ్చాడు."రాకుమారా! మీకు అభ్యంతరం లేదన్నారుగా, మీతో పాటు రాముని కోసం మేమూ వస్తాం." అన్నారు సభాసదులు. అతనిసహా ముందుకు నడిచారు. సన్నగా నవ్వుతూ వసిష్ఠుడు కూడా వారిని అనుసరించాడు.ఆ రాత్రి గడిచింది. తెల్లారింది.శత్రుఘ్నునిసహా రథం ఎక్కి చిత్రకూటానికి బయల్దేరాడు భరతుడు. మహర్షి వసిష్ఠాదులూ, మంత్రి సామంత్రులూ అతన్ని అనుసరించారు. కౌసల్య, సుమిత్రాది రాజపత్నులు కూడా భరతుని అనుమతితో రాముని కోసం పరుగుదీశారు. అంతఃపురంలో కైక ఒక్కతే ఉండిపోయింది. తప్పు ఒప్పుకుని, కొడుకుని అనుసరించాలనుకున్నదిగాని, మంథర మాలిమితో అంతలోనే మనసు మార్చుకుంది. అంతఃపుర గవాక్షంలో నిల్చుని చూడసాగింది. అంతా వరసకట్టి వెళ్ళిపోతున్నారు. తానొక్కతే ఒంటి పిల్లి రాకాసిలా ఉండిపోయాననుకున్నది. ఎవరి కోసం భర్తను పోగొట్టుకుందో, ఎవరి కోసం ప్రేమను పంచి, పెంచిన రాముణ్ణి కాదనుకుందో ఆ వ్యక్తి భరతుడే తనని కాదన్నాడు. ఛీకొట్టాడు. నువ్వు నా తల్లివి కాదు, నేను నీ కొడుకుని కాదన్నాడు. తనని రాజుగా చూడలేవన్నాడు. రాజు రామచంద్రుడే! ఆయనే ఈ రాజ్యాన్ని పాలిస్తాడు, గట్టిగా మాట్లాడితే అన్న పనుపున తాను అరణ్యవాసం చేస్తానన్నాడు. సోదరప్రేమకి ప్రతీకగా నిలిచాడు. పేగుబంధాన్ని తెంచేశాడు. ఇక ఎవరి కోసం ఈ పట్టు? ఎవరిని ఉద్ధరించడానికి? భోరుమంది కైక."ఎందుకు తల్లీ ఏడుస్తావు? ఓపికపట్టు, అంతా మనం అనుకున్నట్టుగానే జరుగుతుంది." అంది మంథర. కైకను దగ్గరగా తీసుకోబోయింది. అంతకు ముందు ఆమె కౌగిలి, మల్లెపొదలో దాగినట్టుగా అనిపిస్తే... ఇప్పుడు ఆమె కౌగిలి, కొండచిలువ చుట్టుకుంటున్నట్టనిపించింది. తనని అల్లుకోబోతున్న మంథర చేతుల్ని పట్టుకుని విసిరికొట్టింది కైక. రెండు అడుగులు వెనక్కి జరిగింది. ఆశ్చర్యపోయింది మంథర. "తల్లీ" అంటూ చేతులు జాచింది. దగ్గరకు రాబోయింది. "వద్దు! దగ్గరకు రాకు." అన్నది కైక. కనుమరుగవుతున్న రాజపత్నులను చూసి, ఏడుస్తూ అటు పరుగందు కుంది. వస్తున్న కైకను చూశారు కౌసల్యా సుమిత్రలు. చేయి అందించారు. రథంలోకి తీసుకున్నారామెను. సవతుల రథాన్నెక్కి కూర్చున్న కైకను చూసి, తల కొట్టుకుంది మంథర. తర్వాత చేతికర్రతో అంతఃపురగోడల్ని కసిదీరా కొడుతూ అరవ సాగింది. ఆమె అరుపులు అయోధ్య అంతటా ప్రతిధ్వనించాయి. శ్మశానంలో పిశాచకేళిని తలపించిం దామె ప్రవర్తన.తొమ్మిదివేల ఏనుగులు, లక్ష అశ్వాలు, ఆయుధాలు ధరించిన అరవై వేల మంది పదాతిసైన్యం ముందు నడుస్తోంటే వారిని వెన్నంటారు పౌరముఖ్యులు. అంతా భరతుని కనుసైగలో ప్రయాణిస్తున్నారు. సూర్యాస్తమయం వేళకి గంగాతీరంలో శృంగిభేరపుర సమీపంలో మజిలీ చేశారు.

(మిగతా రేపటి సంచికలో)

## రాత్రులు వేడినీటితో స్నానం చేయడం వల్ల ఎన్ని ప్రయోజనాలో తెలుసా?



ఈ రోజుల్లో చాలామంది ఉదయం పూట స్నానం చేసి రాత్రులు స్నానం చేయకుండానే పడుకుంటున్నారు. కొంతమంది మాత్రం అలసిపోవడం వల్ల స్నానం చేస్తే రిలాక్స్ అవ్వొచ్చని స్నానం చేస్తున్నారు. కానీ అప్పుడు తేడా తెలుస్తుంది స్నానం చేసినవారికి చేయనివారికి. స్నానం చేసిన వారు తొందరగా నిద్రలోకి జారుకుంటారు. చేయని వారు అటూ ఇటూ మసులుతుంటారు. అంతేకాదు ఆ స్నానమేదో గోరువెచ్చని నీటితో చేస్తే మరిన్ని ప్రయోజనాలున్నాయింటున్నారు నిపుణులు. మరి అవేంటో తెలుసుకుందాం.రాత్రివేళలో ఉష్ణోగ్రతలు పడిపతాయి. వాతావరణం చల్లగా మారుతుంది. అదే గోరువెచ్చని నీటితో స్నానం చేస్తే శరీర ఉష్ణోగ్రతను పెంచుతుంది. ఇలా చేయడం వల్ల మెలటోనిన్ అనే స్లీపింగ్ హార్మోన్‌ను ప్రేరేపించి గాఢ నిద్ర వచ్చేలా చేస్తుంది.గోరవెచ్చని నీటితో స్నానం చేయడం వల్ల శరీర కండరాలు విశ్రాంతి తీసుకుంటాయి. టైప్ 2 డయాబెటిస్ సమస్యతో బాధపడేవారు రాత్రి సమయంలో గోరువెచ్చని నీటితో స్నానం చేస్తే ఫలితం ఉంటుంది.రక్తపోటును తగ్గించుకోవాలంటే రాత్రిపూట గోరువెచ్చని నీటితోనే స్నానం చేయాలి.గుండె సమస్యలతో బాధపడేవారు ముఖ్యంగా వేడి నీటితోనే స్నానం చేయాలంటున్నారు. వేడి నీరు మంచిది కదా అని మరీ వళ్లు కాలేంతలా పోసుకోకూడదు. గోరువెచ్చగా ఉంటే సరిపోతుంది.

## ప్రతిరోజూ నువ్వులు తింటే ఈ సమస్యలన్నీ హుష్‌కాకి



నువ్వులు ఆరోగ్యానికి ఎంత మంచిదో చాలామందికి తెలియదు. తెలిసినా చేదుగా ఉంటాయని కొంచెం దూరంగా పెట్టేస్తారు. వాటిని డైరక్టుగా కాకుండా రకరకాల పిండి వంటలుగా చేసుకొని తింటే రుచితోపాటు ఆరోగ్యంగా కూడా ఉంటారు. నువ్వుల పిండి, నువ్వులుండలు ఇలా ఎలా చేసుకున్నా బాగుంటుంది. మరి నువ్వులను ప్రతిరోజూ తినడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో తెలిస్తే మరింత ఇష్టం పెరుగుతుంది. ఈ రోజుల్లో ఆహారం అయితే తింటున్నారు కాని పోషకాలున్న ఆహారం తినడం లేదు. దీనివల్ల విటమిన్ల లోపానికి గురవుతున్నారు. నువ్వుల్లో ఇనుము శాతం అధికంగా ఉంటుంది. ఇది ఒకటి తింటే చాలు ఆరోగ్యంగా ఉంటారు. కరోనా బారిన పడకుండా ఉండాలంటే రోగనిరోధక శక్తి ఎక్కువగా ఉండాలి. నువ్వుల్లో అలాంటివి పుష్కలంగా దొరుకుతుంది. రక్తహీనతతో బాధపడేవారందరికీ నువ్వులు చక్కని పరిష్కారం.

## జుట్టు రాలకుండా ఉండాలంటే..




కేశాల ఆరోగ్యానికి ప్రొటీన్లు ఎంతో అవసరం. ప్రోటీన్లు ఎక్కువగా ఉండే చికెన్, చేప, గుడ్లు లాంటి మాంసాహారంతో పాటు పాలు, పెరుగు, పప్పు ధాన్యాలు బాగా తీసుకుంటే మంచిది. వీటిని రోజులో ఓసారి తప్పనిసరిగా తీసుకోవాలి. ఇంకా శరీరానికి అవసరమైన ఐరన్, జింక్, సెలీనియం మొదలైన ఖనిజాలు ఉన్న ఆహారాన్నీ తీసుకోవాలి. మాంసాహారంతో పాటు కందులు, పెసలు, మిముములు లాంటి పప్పు ధాన్యాలు, బాదం, పిస్తా, వాల్నట్స్, అవిసె గింజలు కూడా మీ ఆహారంలో భాగంగా చేసుకోండి. వీటివల్ల జుట్టుకు అవసరమైన ఒమేగా 3 ఫాటీ యాసిడ్లు కొంత వరకు లభిస్తాయి. విటమిన్ - డి తక్కువగా ఉన్నా జుట్టు రాలుతుంది. ఒకవేళ విటమిన్ - డి చాలా తక్కువగా ఉంటే వైద్యుల సలహా మేర సప్లిమెంట్స్ వాడవచ్చు. రోజూ ఇరవై నిమిషాల పాటు ఎండలో గడపడం అలవరచుకోవాలి.

మంచి వాని కడకు మంచి వాడే జేరు!
తుమ్మెద సరసిజము తోడ చెలిమి
చేసినటుల!కప్ప
చెఱువులోనె యుండి
సరసిజము కడకు
నఱుగ బోదు!




- మల్లాది సోమేశ్వర శర్మ,
9603995769












# బిగువైన అందాలతో పిచ్చెక్కిస్తున్న దళపతి భామ..!!



మలయాళ కుట్టి మాళవిక మోహనన్.. ప్రస్తుతం సోషల్ మీడియాలో రోజు వైరల్ అవుతున్న పేరు. ఈ భామ ఒకటి రెండు హిందీ తమిళ సినిమాలు చేసినా రావాల్సినంత గుర్తింపు రాలేదు. కానీ ఇళయదళపతి విజయ్ మాస్టర్ సినిమాలోని అమ్మడి పోస్టర్ రిలీజ్ చేసేసరికి ఒక్కసారిగా హాట్ టాపిక్ అయింది. అదీగాక ఇళయదళపతి విజయ్ విజయ్ సేతుపతి లాంటి సూపర్ స్టార్లతో లీడింగ్ రోల్ చేయడమంటే మాములు విషయం కాదు. త్వరలోనే మాళవికకు మంచి రోజులు రాబోతున్నాయంటే అతిశయోక్తి కాదు. మాళవిక పేరు మొన్నటి వరకు సినిమా సౌత్ సినీ ఇండస్ట్రీలకు పెద్దగా పరిచయం లేదు. కానీ ఈ బ్యూటీ గురించి ఒక్కసారిగా సోషల్ మీడియాలో చర్చ మొదలైందంటే మాళవిక మ్యాటర్ ఎంత ఇంపార్టెంటో అన్పిస్తుంది కదా.. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ కేయూ మోహనన్ కూతురే ఈ మాళవిక మోహనన్. అలాంటిది ఇళయదళపతి విజయ్ నటిస్తున్న "మాస్టర్" సినిమా కారణంగా ఒక్కసారిగా వైరల్ అయింది. ఈ భామకు సోషల్ మీడియాలో విపరీతంగా క్రేజ్ సంపాదించుకుంది. అదికూడా తన అందాల ఆరబోత వలనే ఇంతటి క్రేజ్ దక్కించుకుంది. ప్రస్తుతం ఈ భామకు తెలుగులో ఛాన్సులు రానప్పటికీ మాస్టర్ తర్వాత ఖచ్చితంగా వస్తాయని గంపెడు ఆశలతో ఉంది. ఇప్పుడైతే సోషల్ మీడియాలో క్లీవేజ్ షోతో కుర్రకారుకు నిద్ర లేకుండా చేస్తుంది. తాజాగా ఈ భామ తన ఇంస్టాగ్రామ్ ద్వారా ఫోటో పోస్ట్ చేసింది. ఆ ఫోటోలో వి కర్వ్ డ్రెస్ ధరించి ఎద సంపద మొత్తం ప్రదర్శినగా నిలిపింది. అలా రెండు చేతులు నాజూకు నడుముకు ఆనించి చూపిస్తున్న అందాలు చూస్తూ అభిమానులు పిచ్చెక్కిపోతున్నారు. మాళవిక నిలుచున్న పోజు.. మొహంలో మత్తెక్కించే ఎక్స్ ప్రెషన్.. బిగువైన సోయగాలు చూపరులను కట్టిపడేస్తున్నాయి. ప్రస్తుతం ఈ పిక్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

# సొగసులో ముద్దుగుమ్మేనట



టాలీవుడ్ యువ హీరోయిన్ ప్రియ వడ్లమాని తెలుగు ప్రేక్షకులకు ఇప్పుడిప్పుడే పరిచయం అవుతోంది. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని జబల్ పూర్ లో పుట్టిన ఈ భామ.. బేసిగ్గా తెలుగు కుటుంబానికి చెందింది. ఇక హైదరాబాద్ లోనే పెరిగిందట. ప్రాథమిక విద్యను హైదరాబాద్ లోనే పూర్తిచేసి బెంగళూరులో ఉన్నత విద్యను పూర్తి చేసిందట. ఇక మొదటి నుండి అమ్మడికి సినిమా రంగం పై ఇంటరెస్ట్ ఉండి మోడలింగ్ లోకి ప్రవేశించింది. అలా 2016లో ఫెమినా మిస్ ఇండియా హైదరాబాద్ పోటీలలో పాల్గొంది. ఎందరో స్టార్ హీరోయిన్లుగా సినీ ఇండస్ట్రీలో ఎదుగుదాం అనుకుంటున్న అమ్మాయిలలో ప్రియా ఒకరు. నిజానికి తెలుగు ఇండస్ట్రీలో తెలుగు అమ్మాయిలే కరువు. ఎక్కడెక్కడి నుండో హీరోయిన్లను తీసుకొచ్చి సినిమాలు తీస్తుంటారు కానీ ఇక్కడే ఉన్న తెలుగు అందాలను మాత్రం ఎవరు పట్టించుకోవట్లేదు. కానీ ఇండస్ట్రీలో యాక్ట్రెస్ అయిపోవాలనే ఆశతో ప్రియ వడ్లమాని మొదటగా సహాయ దర్శకురాలిగా పనిచేసిందట. ఆ తర్వాత 2018లో 'ప్రేమకు రెయిన్ చెక్' అనే సినిమాతో తెలుగు ఇండస్ట్రీలో హీరోయినుగా అడుగు పెట్టింది. ఇక అదే ఏడాది అమ్మడికి వరుస అవకాశాలు తలుపు తట్టాయి. వరుసగా శు భలేఖలు హుషారు సినిమాలు చేసింది. ఇక హుషారు సినిమా బాక్సాఫీస్ వద్ద హిట్ అయిన సంగతి తెలిసిందే. అమ్మడు సినిమా కోసం ఎంత రిస్క్ అయినా చేయడానికి సిద్ధంగా ఉందట. అలాగే గ్లామర్ పరంగా స్కిన్ షో పరంగా అయితే ఎలాంటి హద్దులు లేనట్లే అనిపిస్తుంది. హుషారు సినిమాలో ప్రియా రొమాంటిక్ సన్నివేశాలలో కూడా మెప్పించింది. నిజానికి ఆ సినిమాలో ప్రియ గ్లామర్ కాస్త యువతకు కనెక్ట్ అయింది అనుకోండి. ఆ తర్వాత ఆవిరి సినిమాలో చివరగా కనిపించింది ప్రియా. మరి మళ్లీ ఇంతవరకు ఆమె నుండి ఏ సినిమా రాలేదు. ఇక సోషల్ మీడియాలో ప్రియాకు ఫాలోయింగ్ బాగానే ఉంది. ఇంస్టాగ్రామ్ లో వరుసగా తన గ్లామర్ ఫోటోలు పోస్ట్ చేస్తూ కుర్రకారును లైన్లో పెడుతోంది. తెలుగు భామే.. కానీ సొగసులో ముద్దుగుమ్మే అంటున్నారు నెటిజన్లు. చూడాలి మరి త్వరలో ఏదైనా సినిమాలో మెరుస్తుందేమో..!!

# 'ఆదిపురుష్' విలన్ సైఫ్ అలీ ఖాన్..!



బాలీవుడ్‌లో తానాజీ దర్శకుడు ఓంరౌత్.. టీ సీరీస్‌తో కలిసి టాలీవుడ్ టాప్ హీరో ప్రభాస్‌ని 'ఆదిపురుష్' అంటూ బాలీవుడ్‌లో ఓ సినిమాని చేయబోతోన్న విషయం తెలిసిందే. వన్ అఫ్ ద నిర్మాతగా ఓంరౌత్ ప్రభాస్ సినిమాలో భాగమయ్యాడు. 'ఆదిపురుష్' కథ నచ్చిన ప్రభాస్ వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం.. అది కాస్త పోస్టర్ రూపంలో ప్రకటన రావడం అన్ని కరోనా లాక్ డౌన్‌లోనే చకచకా జరిగిపోయాయి. ఈ సినిమా 300 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కబోతుంది. ప్రభాస్ రేంజ్ కి అది ఏమాత్రం ఎక్కువ కాదని నిర్మాతల నమ్మకంతోనే ఈ సినిమానికి ఇంత బడ్జెట్ పెడుతున్నారు. అయితే ఈ సినిమాలో ప్రభాస్ కి జోడిగా ప్రియాంక చోప్రా నటించవచ్చనే ఊహాగానాలు ఉన్నాయి. ఇక ఇలాంటి సినిమాలో విలన్ పాత్రపై కూడా బోలెడంత క్యూరియాసిటీ ఉంది. బాలీవుడ్ హీరోల్లోనే ఎవరైనా విలన్ గా నటించే ఛాన్స్ ఉందని అంటుంటే.. కాదు.. ఓంరౌత్ గత చిత్రం తానాజీలో నటించిన సైఫ్ అలీ ఖాన్.. ప్రభాస్ ఆదిపురుష్ విలన్ గా నటించే అవకాశం కలదు అంటున్నారు. సైఫ్ అలీ ఖాన్, ప్రభాస్?కి కూడా విలన్?గా నటిస్తే బాగుంటుందని ఓం భావిస్తున్నాడట. మొత్తం ఐదు భాషల్లో తెరకెక్కబోతున్న ఈ సినిమా పక్కా హిట్ అంటూ ప్రభాస్ ఫాన్స్ అప్పుడే సోషల్ మీడియాలో రచ్చ స్టార్ట్ చేసారు.


# పెళ్ళిపీటలెక్కబోతున్న మెగాహీరో..



లాక్ డౌన్ టైమ్ లో టాలీవుడ్ హీరోలు ఒక్కొక్కరుగా పెళ్ళి పీటలెక్కుతున్నారు. టాలీవుడ్ మోస్ట్ ఎలిజబుల్ బ్యాచులర్స్ అందరూ ఓ ఇంటి వారవుతున్నారు. నితిన్, నిఖిల్, రానా.. ఇలా ఒక్కొక్కరుగా పెళ్ళి బాట పడుతున్నారు. తాజాగా మరో టాలీవుడ్ హీరో పెళ్ళి పీటలెక్కబోతున్నాడు. మెగాహీరో సాయి ధరమ్ తేజ్ పెళ్ళి చేసుకుని ఓ ఇంటివాడు కాబోతున్నాడు. ఈ విషయమై సాయి ధరమ్ తేజ్ ట్విట్టర్ వేదికగా హింట్ ఇచ్చాడు. సాయి ధరమ్ తేజ్ ట్విట్టర్ లో పోస్ట్ చేస్తూ, మనం ఒక్కోసారి ఎన్నో అనుకుంటాం..కానీ ఆ టైమ్ వచ్చినపుడు మరి అంటూ అప్పట్లో సోషల్ మీడియాలో ట్రెండింగ్ అయిన వాట్సాప్ వీడియోని పోస్ట్ చేసాడు. సింగిల్ ఆర్మీ పేరుతో క్రియేట్ చేసిన వాట్సాప్ గ్రూప్ లో నిఖిల్, రానా ఒక్కొక్కరుగా బయటకి వెళ్ళిపోతున్నారు. చివరికి సాయి ధరమ్ తేజ్ రిప్లై ఇస్తూ సారీ ప్రభాస్ అన్నా అని మెసేజ్ ఉంది. మిగతా విషయాలని రేపు ఉదయం 10గంటలకి వెల్లడి చేస్తాడట. మొత్తానికి లాక్ డౌన్ టైమ్ లో సాయి ధరమ్ తేజ్ తన జీవితంలోకి భాగస్వామిని ఆహ్వానిస్తున్నాడన్నమాట.

# 'కళాపోషకులు' చిత్ర మోషన్ పోస్టర్ విడుదల

శ్రీ వెన్నెల క్రియేషన్స్ బ్యానర్ పై విశ్వకార్తికేయ, దీప ఉమావతి హీరో హీరోయిన్స్ గా తెరకెక్కబోతున్న సినిమా కళాపోషకులు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్నాయి. లవ్ స్టోరీతో పాటు ఫ్యామిలీ ఎలిమెంట్స్ ఈ సినిమాలో ఉండబోతున్నాయి. ఆ నలుగురు చిత్రంలో చైల్డ్ ఆర్టిస్ట్ గా నటించిన విశ్వకార్తికేయ ఈ సినిమాతో హీరోగా పరిచయం అవ్వడం విశేషం. ఈ సందర్భంగా నిర్మాత ఏమ్.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. 'కళాపోషకులు' చిత్రాన్ని దర్శకుడు చలపతి పువ్వుల బాగా తెరకెక్కించాడు. మహావీర్ సంగీతం అందిస్తోన్న ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులకు అలరించే విధంగా ఉండబోతోంది. నటీనటులు అందరూ బాగా చేశారు. త్వరలో ఈ సినిమాకు సంభందించిన మరిన్ని విషయాలు తెలియజేస్తాము.. అన్నారు. డైరెక్టర్ చలపతి పువ్వుల మాట్లాడుతూ.. నిర్మాత సుధాకర్ రెడ్డిగారు ఎక్కడా రాజీ పడకుండా సినిమాను నిర్మించారు. హీరో విశ్వ కార్తికేయ బాగా చేశాడు, సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చే విధంగా ఉంటుంది. కల్యాణ్ సమి కెమెరా వర్క్, ఎలెందర్ మహావీర్ మ్యూజిక్ సినిమాకు అదనపు ఆకర్షణ




# పూజా తోనే స్టార్ట్ చేస్తారట..



యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం జిల్ ఫేమ్ రాధాకృష్ణ డైరెక్షన్లో రాధే శ్యామ్ మూవీ చేస్తున్న సంగతి తెలిసిందే. పాన్ ఇండియా మూవీ గా తెరకెక్కుతున్న ఈ మూవీని గోపి కృష్ణ మూవీస్, యూవీ క్రియేషన్స్ లు సంయుక్తంగా భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఈ చిత్ర ఫస్ట్ లుక్ మధ్యనే రిలీజ్ చేసి అబిమానుల్లో ఆనందం నింపారు. ప్రస్తుతం కరోనా వైరస్ కారణంగా ఆగిపోయిన షూటింగ్ ను త్వరలోనే మొదలుపెట్టాలని చూస్తున్నారు. లాక్ డౌన్ కి ముందు జార్జియాలో చిత్రీకరణ జరుపుతున్న టీమ్ కరోనా కారణంగా కొంత షూట్ మిగిలి ఉండగానే ఇండియాకు తిరిగివచ్చేశారు. మిగిలిన బ్యాలెన్స్ పార్ట్ షూట్ ను రామోజీ ఫిల్మ్ సిటీలో తీయనున్నారు. ఈ షూటింగ్ లో ముందుగా పూజా హగ్దే పై కొన్ని సీన్లు చేయనున్నారట. పీరియాడిక్ మూవీ కావడంతో పూజా గెటప్ కూడా ఆనాటి ట్రెడిషనల్ క్లాసిక్ డాన్సర్ ను పోలి ఉంటుందని ఇప్పటికే వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే.

# ఇంతలా తెరిచి పెడితే ఎలా అమ్మడు!!..



కోలీవుడ్ ప్రేక్షకులకు సాక్షి అగర్వాల్, ఆమె అందచందాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనే లేదు. బిగ్ బాస్ తమిళ్ మూడో సీజన్‌లో పాల్గొని ప్రేక్షకులకు మరింత దగ్గరైంది. లాస్లియ, సాక్షి, కొట్లాట, కెవిన్ ట్రయాంగిల్ లవ్ స్టోరీ ఇలా ప్రతీ విషయంలో సాక్షి హైలెట్ అయింది. బిగ్ బాస్ హౌస్‌లో గ్లామర్‌కు కేరాఫ్ అడ్రస్‌గా మారిన సాక్షి మధ్యలో ఆటలోంచి బయటకు వచ్చేసింది. బయటకు వచ్చాక సాక్షి రెట్టింపు వేగంతో దూసుకుపోయింది. బిగ్ బాస్ కంటే ముందు సాక్షి చాలానే చిత్రాలు చేసింది. సూపర్ స్టార్ రజినీ కాలా సినిమాలోనూ నటించింది. అయితే సినిమాల కంటే బిగ్ బాస్ షోనే సాక్షికి ఎక్కువగా ఫాలోయింగ్‌ను తీసుకొచ్చింది. అందుకే షో నుంచి బయటకు వచ్చాక సాక్షి సోషల్ మీడియాలో బిజీ అయింది. నిత్యం వ్యాయామం అంటూ ఫిట్‌నెస్ గురించి ఎన్నో సూచనలు ఇస్తూ ఉంటుంది. చిన్నప్పుడు తన గురించి, తన ఆహార్యం గురించి ఎంతమంది ఎన్ని రకాలుగా కామెంట్ చేసేవారో ఆ మధ్య చెప్పుకొచ్చింది సాక్షి. చిన్నతనంలో అందవికారంగా ఉందని తోటీ స్నేహితులు ఎంతోహేళన చేసేవారట. మొద్దుగా ఉంది, చబ్బీగా ఉంది, లావు అంటూ ఏవేవో కొత్త పేర్లు పెట్టి పిలిచే వారని తెలిసిందే. అయితే వారిని తాను ఏమీ అనదల్చుకోలేదని, ఎందుకంటే వారు అలా అనడం వల్లే తాను ఈ రోజు ఈస్థాయిలో ఉన్నానని చెప్పుకొచ్చింది.

# స్విమ్ సూట్ జిప్ నిలవనంటోంది!



బాలీవుడ్ బోల్డ్ బ్యూటీ.. ఇషా గుప్తా పరిచయం అవసరం లేదు. ఈ మాజీ మిస్ హాట్ నెస్ కి కవ్వింతకు కేరాఫ్ అడ్రెస్. ఫెమీనా మిస్ ఇండియా దివా పోటీలకు జడ్జిగా .. మోడల్స్ శిక్షకురాలిగా సుదీర్ఘ అనుభవం ఉన్న సీనియర్ ఈ భామ. ఇషా గుప్తా స్టైల్ అండ్ ఫ్యాషన్ ఐకన్‌గా దశాబ్దాల పాటు పాపులారిటీని కొనసాగిస్తున్నారు. ఇక ఎందరో అందాల రాణుల్ని తయారు చేసే ఇనిస్టిట్యూషన్స్ లో తానో స్పెషలిస్ట్ లెక్చరర్.పబ్లిసిటీని పరాకాష్ఠకు తీసుకెళ్లడంలో ఇషా గుప్తాని కొట్టేవాళ్లే లేరంటే నమ్మగలరా? తన ఇషా ఇన్ స్టా ఫోటోలకు ఉండే ఫాలోయింగ్ అంతా ఇంతా కాదు. రెగ్యులర్ గా తనని అనుసరించే వారి సంఖ్య లక్షల్లో ఉంది. గత కొంతకాలంగా క్వారంటైన్ టైమ్ ని ఇషా ఇదిగో ఇలా లేటెస్ట్ ఫోటోషూట్లతోనే స్పెండ్ చేస్తున్నారు. తాజా ఫోటోలో స్విమ్ వేర్ లో కనిపించింది. ఇక ఇషా ధరించిన ఆ స్విమ్ సూట్ కి జిప్ నిలవనంటోంది. జన్నత్ 2 చిత్రంతో బాలీవుడ్ లో అడుగు పెట్టిన్న ఇషా తొలి ప్రయత్నం ఇమ్రాన్ హష్మి సరసన నాయికగా నటించింది. ఆ తర్వాత వేడెక్కించే సన్నివేశాల్లో ఎలాంటి మొహమాటం లేని నాయికగా పాపులరైంది. కమెండో 2 సహా ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో నటించింది. ప్రస్తుతం హేరాఫేరి 3లోనూ నాయికగా నటిస్తోంది. అలాగే దేశీ మ్యాజిక్అనే చిత్రంలోనూ నటిస్తోంది. ఇక పలు టీవీ చానెళ్లలో ఫ్యాషన్ డ్యాన్స్ రియాలిటీ షోలకు జడ్జిగానూ కొనసాగుతూ బిజీగా ఉంది.

# అమలాపురంలో రసాబాసగా మారిన వేదిక, మంత్రి, ఎమ్మెల్సీల మధ్య మాటల యుద్ధం



**మామిడికుదురు, వార్తావళి, అక్టోబర్ 9:** ముఖ్య మంత్రి వై.స్.జగన్ మోహన్ రెడ్డి నేడు ప్రారంభించిన "జగనన్న విద్యా కానుక" పథకాన్ని రాష్ట్రంలో ప్రతి గ్రామంలోను ఆయా సంబంధిత నాయకులు, అధికారులు, మంత్రులు, ఎమ్మెల్యేలు పిల్లలకు కిట్ లను అందచేస్తూ అమలు పరుస్తున్నారు. అదే విధంగా అమలాపురంలో కూడా మంత్రి విశ్వరూప్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావును ఈ కార్యక్రమానికి ఆహ్వానించారు. ఆయన సభలో మాట్లాడటం కూడా పూర్తి అయింది. అంతా సజావుగా జరుగుతున్న సమయంలో మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ "కమ్యూనిస్ట్ పార్టీ అనుబంధ సభ్యునిగా ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు చాలా మాట్లాడారు, గత కొన్ని సంవత్సరాలుగా విద్యా విషయాలపై అనేక పోరాటాలు చేసిన వారు అయి ఉండి ఇంతటి అద్భుతమయిన పథకాలు ప్రవేశపెట్టిన జగన్ మోహన్ రెడ్డిని అభినందించక పోవడం చాలా బాధాకరమని, ప్రభుత్వ పాఠశాలలు అంతరించి పోతున్నాయా, అనే పరిస్థితి నెలకొంటున్న ఈ సమయంలో, గత పాలకులు నిర్వీర్యం చేసిన ఈ విద్యా విధానాన్ని సీఎం అత్యున్నత ధ్రుష్టితో ముందుకు తీసుకెళ్తున్నారు" అని పేర్కొన్నారు. దీనికి స్పందించిన ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ "వేదిక మీద చర్చలు పెట్టకూడదు, చర్చ పెడితే చాలా అంశాలు ఉంటాయి. అలాగే నేను అధికారపక్ష మనిషిని కాదని, అలాగే ప్రతిపక్ష మనిషిని కాదు, ఇంకా చెప్పాలంటే ఈ దేశ పాలకవర్గ మనిషిని కూడా కాదు, మాది ఒక ప్రజల పక్షం, ప్రభుత్వంలో ఉండేవారు, మా ప్రభుత్వమే చేస్తుంది అని చెప్పుకుంటారు. దానిని నేను తప్పు పట్టడం లేదు అలాగే ప్రశ్నించడం లేదు కూడా, 2019 లో అధికారంలోకి వచ్చారు. గత ప్రభుత్వం వేసిన డిఎస్సి 7650 మంది, వారి అందరికి డిఎస్సి నిర్వహించి ఉద్యోగాలు ఇస్తే ఈ రాష్ట్ర ప్రభుత్వం 4, 605 కోట్లు భరించాలి. గ్రౌండ్ స్థాయి అందరూ కూడా సింగిల్ టీచర్స్ ఉన్నారు, అకాడమీక్ ఇంస్ట్రక్షన్ కోసం తక్షణమే ఒక 8000 టీచర్స్ ని ఇమ్మని అడిగాం. 7500 మనిషికి లెక్క కట్టారు కానీ ఇవ్వలేదు. ఇలాంటి వాటి గురించి మాట్లాడాలి అంటే చాలా ఉంటాయి. అమ్మ ఒడి, విద్యా కానుక లాంటి అనేక పథకాల వల్ల విద్యా విధానంలో చాలా మేలు చేకూరిందని, మార్పు వచ్చింది అని నేను చెప్పాను, కానీ మంత్రి గారి అభినందనలు తెలిపిన విధంగా నేను తెలపలేకపోవచ్చు." అని చెప్పి ముగించారు.

## "నాడు నేడు ద్వారా కొత్త శకానికి నాంది" పలికిన వైయస్ జగన్



**చీమకుర్తి, వార్తావళి, అక్టోబర్ 9:** చీమకుర్తి గరిక మిట్టకాలనీలో గిరిజన పాఠశాలలో జరిగిన జగనన్న విద్య కానుక లను విద్యార్థులకు అందించేందుకు ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సంతనూ తలపాడు ఎమ్మెల్యే టీ జే ఆర్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి విద్యా వ్యవస్థలో సమూల మార్పులు చేయడం జరిగిందని ఎమ్మెల్యే టీ జే ఆర్ సుధాకర్ బాబు తెలిపారు. నాడు –నేడు పథకం ద్వారా కొత్త శకానికి నాంది పలకడం జరిగిందని అన్నారు. అది పాఠశాల పాత భవనం అయినా, ఇరిగినఫర్నిచర్ , మెనూ అయినా, ఇలా అన్ని రకాల పాత వాటికి స్వస్తి పలికి, వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసి విద్యా వ్యవస్థని సమూల మార్పులు చేసే దిశగా వై.సీ.పి ప్రభుత్వం పని చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు విద్యా కానుకల ద్వారా నూతన దుస్తులు, బ్యాగులు మరియు ,బూట్లు తో పాటు వారికి కావాల్సిన అన్ని రకాల వసతులను కల్పించి పేద విద్యార్థులకు సమాజంలో వారికి ఉన్నత గౌరవాన్ని అందించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని దర్శి మాజీ ఎమ్ ఎల్ ఏ బూచే పల్లి శివ ప్రసాదరెడ్డి తెలియజేశారు. అలాగే ఎన్ ఎస్ పీ కాలనీ లోని స్కూలు నందు విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలు బ్యాగులు యూనిఫామ్ డ్రెస్ లను జడ్పిటిసి బూచేపల్లి వెంకాయమ్మ అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు మండల వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం మండల అభివృద్ధి కార్యాలయంలో 14వ ఆర్థిక సంఘం నిధులు మండలంలోని అన్ని గ్రామాలకు కేటాయించి పూర్తి చేసిన పనుల గురించి, కొత్తగా చేపట్టవలసిన అభివృద్ధి పనుల గురించి మండల స్థాయి నాయకులు పంచాయతీ అధికారులు తో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గోనుగుంట మరియు వారి పాలెం గ్రామాలలో పూర్తిగా శిథిలమై పోతున్న పాఠశాలల అభివృద్ధి కోసం ఆ గ్రామస్తులు అందించిన అర్జీ ని పరిశీలించిన ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్బాబు దీనికి సంబంధించిన పూర్తి వివరాలతో నివేదికను అందజేయవలసి నదిగా స్థానిక ఎమ్మార్వో మధుసూదన్రావు కు ఆదేశాలిచ్చారు.

# నకిలీ కరెన్సీ దొంగ నోట్లు ముఠా అరెస్ట్



**ఆలమూరు, వార్తావళి, అక్టోబర్ 9:** దొంగనోట్ల చలామణి చేస్తున్న ఆరుగురు ముఠా ను బిక్కవోలు పోలీసులు అరెస్టు చేశారు. వారి దగ్గర్నుంచి 49 వేల రూపాయలు నకిలీ కరెన్సీ నోట్లు కలర్ జిరాక్స్ ప్రింటర్ ను స్వాధీనం చేసుకుని ముఠా సభ్యులను గురువారం ఆలమూరు పోలీస్ స్టేషన్ లో విలేకర్ల సమావేశంలో హాజరుపరిచారు. జిల్లా ఎస్పీ అద్నన్ నయీం ఆస్మి విలేకర్ల సమావేశంలో తెలిపిన వివరాల ప్రకారం కరెన్సీ నోట్ల మార్పిడి చేస్తున్న నేరంపై పశ్చిమ గోదావరి జిల్లా ఉండ్రాజవరం కు చెందిన జస్ట్ రమేష్ చక్రవర్తి పైడిపర్రు చెందిన కూన వెంకట్ రమణ తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి ఇ మల్లయ్య పేట కు చెందిన సంధిపత్తి చక్రపాణి లక్ష్మీవరపు పేటకు చెందిన అలజంగి పార్వతి బిక్కవోలు గ్రామానికి చెందిన రాయుడు ప్రవర్త కుమార్ రాయుడు లక్ష్మీపతి రాజులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్పీ తెలిపారు. ఆయన కథనం ప్రకారం నకిలీ నోట్ల మార్పిడి లో ఆరితేరిన బిక్కవోలుకు చెందిన రాయుడు ప్రవర్త కుమార్ గత ఈ నెల 30న రంగంపేట కు చెందిన ఒక వ్యక్తికి వ్యాను అమ్మగా అందులో 37000 నకిలీ నోట్లు ఉన్నాయని తనకు న్యాయం చేయమని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై నమోదు చేసిన పోలీసులు జిల్లా ఏపీ తమదైన శైలిలో విచారణ చేపట్టారు. నకిలీ నోట్లు చలామణి చేస్తున్న ముఠాలో సభ్యుడై నా రాయుడు ప్రవర్త కుమార్ను మరో ఐదుగురి నిందితుల తో కలిసి ఇ నకిలీ నోట్లు చాలామంది చేస్తు నా వారిని గుర్తించారు. ఆరుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. కేసును త్వరితంగా చేదించిన రామచంద్రాపురం డి.ఎస్.పి డి బాలచందర్ రెడ్డి . అనపర్తి ఎస్ ఐ ఎన్ వి భాస్కర్ రావు. బిక్కవోలు ఎస్ ఐ పి వాసులను అభినందించారు.

# బోగస్ గిరిజనులపై విచారణ జరిపించండి: ఆదివాసి జెఏసి



**పాడేరు, వార్తావళి, అక్టోబర్ 9:** బోగస్ కులధృవీకరణ పత్రాలతో గిరిజనులుగా చలామణి అవుతున్న బోగస్ గిరిజనులపై విచారణ జరిపించాలని ఆదివాసీ జెఏసి నాయకులు డిమాండ్ చేసారు. మంగళవారం మండల డిప్యూటీ తహశీల్దార్ని కలసి మండలంలోని తప్పుడు కుల ధృవీకరణ పత్రాలు పొంది,ఉన్నత చదువులు పూర్తి చేసుకొని ఉద్యోగాలు చేస్తూ, అలాగే ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు కూడా పొందాలని చూస్తున్న ఆ బోగస్ గిరిజనులపై విచారణ జరిపి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, మండలంలో గిరిజనేతరులు అక్రమంగా చేపడుతున్న అక్రమ నిర్మాణాలు వెంటనే నిలిపివేయాలని వినతిపత్రం ఇచ్చి డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి జెఏసి రాష్ట్ర వైస్ చైర్మన్ మొట్టడంరాజబాబు, మండల జెఏసి కన్వీనర్ కొర్ర బలరాం, జెఏసి నాయకులు రీమెల పాల్, లకే రామచంద్రరావు పాల్గొన్నారు.

# బండి కనిపిస్తే వదలరు బడా చోరీలు



**ఆలమూరు, వార్తావళి, అక్టోబర్ 9:** వ్యసనాలకు బానిసై జల్సాలకు అలవాటుపడ్డ ఈ యువకులు ఎక్కడ బండి కనిపించినా వదలరు. ప్రశాంతతకు నిలయమైన తూర్పు గోదావరి జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలం మడికి శివారు మళ్లానితోటకు చెందిన కావడి నాని సింగం (లాజర్), బండి శివ అనే యువకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు జిల్లాల్లోని 108 ద్విచక్ర వాహనాలను దొంగిలించి మడికి శివారు మళ్ళావానితోట కేంద్రంగా స్థానికంగా ఉన్న నలుగురు యువకులతో దొంగలించిన ద్విచక్ర వాహనాలను తక్కువ ధరకే అమ్మకాలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పలు జిల్లాల్లో ద్విచక్ర వాహనాలు చోరీకి గురవుతున్నాయని అధికంగా కేసులు నమోదు అవుతున్న నేపథ్యంలో రాష్ట్ర డిజిపి గౌతమ్ సవాంగ్, ఏలూరు రేంజ్ డిఐజి కెవి మోహన్ రావు సూచనల మేరకు, తూర్పు గోదావరి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ) అద్నాన్ నయ్యిమ్ అస్మీ దీనిపై ప్రత్యేక దృష్టి సారించడంతో జిల్లా అడిషనల్ ఎస్పీ కె కుమార్, రామచంద్రపురం డీఎస్పీ బాలచంద్రారెడ్డి, మండపేట రూరల్ సిఐ కె మంగాదేవి, ఆలమూరు ఎస్సై ఎస్ శివప్రసాద్, మండపేట రూరల్ ఎస్ ఐ పి దొరరాజులు పాత నేరస్తుల కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టారు. దీనిపై ద్విచక్ర వాహనాలపై తనిఖీలు నిర్వహిస్తున్న ఆలమూరు ఎస్సైకు ఒక వాహనం పట్టుబడటంతో ఆ దిశగా దర్యాప్తు ప్రారంభించగా తీగ లాగితే డొంక కదిలినట్లుగా ఇదే ప్రాంతంలో కొందరు కొనుగోలు చేసిన ఒకటి రెండు కాదు ఏకంగా 108 ద్విచక్ర వాహనాలు పట్టుబడ్డాయి. అన్ని ద్విచక్ర వాహనాలు కేవలం ఇద్దరే తూర్పు గోదావరి 34, పశ్చిమ గోదావరి 22, విశాఖపట్నం సిటీ 42, విశాఖపట్నం రూరల్ 1, విజయవాడ 7, విజయనగరం 2 ద్విచక్ర వాహనాలను చోరీ చేసి స్థానిక యువకులతో అమ్మకాలు జరిపినట్లు పోలీసులు గుర్తించారు. ఇంత పెద్ద మొత్తంలో చోరీ సొత్తును రికవరీ చేయడం ఇదే మొదటిదని ఎస్పీ నయీమ్ అస్మీ వెల్లడించారు. దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద రికవరీ చేసిన చోరీ సొత్తుతో పాటు నిందితులను జిల్లా ఎస్పీ నయిం ఆస్మీ వెల్లడించారు. అలాగే ఇంత భారీ చోరీని ఛేదించిన ఆలమూరు ఎస్సై శివప్రసాద్, మండపేట రూరల్ ఎస్సై దొరరాజుతో పాటు సిబ్బందిని ఆయన అభినందించారు.

# విద్యా రంగంలో చారిత్రాత్మకమైన మార్పుకు శ్రీకారం జగనన్న విద్యా కానుక



**ఆలమూరు, వార్తావళి, అక్టోబర్ 9:** విద్యా రంగంలో చరిత్రాత్మకమైన మార్పుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం "జగనన్న విద్య కానుక" "నాడు–నేడు" వంటి ప్రతిష్టాత్మమైన పథకాలతో శ్రీకారం చుట్టిందని కొత్తపేట ఎమ్మెల్యే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ చైర్మన్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. తూర్పు గోదావరి జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలం కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు కొత్తపేటలో "జగనన్న విద్యా కానుక" పథకాన్ని ఆయన తూర్పు గోదావరి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి తో కలిసి గురువారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "జగనన్న విద్యా కానుక" ద్వారా కొత్తపేట నియోజకవర్గంలో గల నాలుగు మండలాల్లో విద్యార్థులకు కిట్లను అందజేయనున్నారని, ఈ కిట్టులో స్కూల్ బ్యాగ్ తో పాటు మూడు జతల యూనిఫాంలు (ఏకరూప దుస్తులు), ఒక జత షూ, రెండు జతల సాక్సులు, ఒక బెల్టు, పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు ఉంటాయన్నారు. అంతే కాకుండా ఏకరూప దుస్తులు కుట్టు చార్జీలు కూడా తల్లుల అక్కౌంట్లో జమ చేయనున్నట్లు తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఒకటి నుండి ఐదవ తరగతి వరకు విద్యార్థులకు వర్క్ బుక్స్ కూడా అందజేస్తుందని అన్నారు. కోవిడ్–19 మహమ్మారి నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్య భద్రత దృష్ట్యా ప్రభుత్వ ఆదేశాల మేరకు భౌతిక దూరం పాటిస్తూ ప్రతి పాఠశాలల్లో మూడు రోజుల్లో ఈ కిట్లను పంపిణీ చేస్తారని తెలిపారు. మాకు అందలేదని చిన్నారుల తల్లిదండ్రులు ఎలాంటి అపోహలు చెందవద్దని యూడైస్ చైల్డ్ ఇన్ఫో లో ఉన్న వివరాల ప్రకారం ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా విద్యా కానుక కిట్లను అందజేయడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. కిట్లను తీసుకున్నప్పుడు విద్యార్థి బయోమెట్రిక్, ఐరిస్ హాజరుకు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం డిఎస్పీ బాలచంద్ర రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి (ఎమ్ఇఓ) ఎన్ రామచంద్రరావు, ఎంపిడివో జెఎ జాన్సీ, మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తమ్మన శ్రీను, ఎఎంసి చైర్మన్ తమ్మన సుబ్బలక్ష్మి, రాష్ట్ర సేవాదళ్ కన్వీనర్ చల్లా ప్రభాకరరావు, నెక్కంటి వెంకటరాయుడు (బుజ్జి), నామాల శ్రీను, ఆర్ఐ జానకి రాఘవ పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# కాపు కులాన్ని కించపరిస్తే సహించం వేగుళ్ళ లీలా కృష్ణ



**మండపేట, వార్తావళి, అక్టోబర్ 9:** కుల రాజకీయాలు చేయడం వైకాపా కు తగదని మండపేట నియోజకవర్గ జన సేన ఇంచార్జ్ వేగుళ్ళ లీలకృష్ణ పేర్కొన్నారు. గురువారం స్థానిక మీడియా తో ఆయన మాట్లాడుతూ జనసేనపార్టీకి కుల రంగు పులమొద్దని హితవు పలికారు. కాపు కులాన్ని కించపరిస్తే సహించేది లేదన్నారు. వైస్సార్సీపీ సోషల్ మీడియా ను ఆ పార్టీ నేతలు అదుపులో పెట్టుకోవాలని హితవు పలికారు. సామాజిక మాధ్యమాలలో వైస్సార్సీపీ సోషల్ మీడియా నిన్నటి దాకా కమ్మ కులాన్ని తిట్టి, ఇప్పుడు కాపుకులాన్ని, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, ఆయన కుటుంబ సభ్యులను ఉద్దేశపూరితంగా కించపరిచే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఖండించారు. తెలుగు రాష్ట్రాలలో శాంతి భద్రతకు ఇబ్బంది కలిగేలా ప్రవర్తిస్తున్నారని దుయ్యబట్టారు. కాపు కులాన్ని చాలా అనుచిత వ్యాఖ్యలతో దూషించినందున వైస్సార్సీపీ పార్టీ అధినేత వై.యస్. జగన్ మోహన్ రెడ్డి, సోషల్ మీడియా ఇంచార్జ్ విజయ్ సాయి రెడ్డి లు కాపు కులానికి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నిరంతరం సేవాకార్యక్రమాలలో నిమగ్నమై ప్రజాశ్రేయస్సుకు పాటుపడే కాపుకులాన్ని, నేత్రదానం, రక్తదానం తో ఎందరికో ప్రాణదానాలు చేసిన మెగాఫ్యామిలీ పై విమర్శలు చేయడం తగదని ధ్వజమెత్తారు. నాలుక అదుపులో పెట్టుకోకపోతే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. మతిచలించి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.

# అన్నదాన కార్యక్రమం



**మండపేట, వార్తావళి, అక్టోబర్ 9:** అంతర్జాతీయ లయన్స్ క్లబ్ వరల్డ్ సర్వీస్డేను పురస్కరించుకుని మండపేట లో గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండపేట గాంధీనగర్ లోని డొక్కా సీతమ్మ ఆదర్శ హెల్పింగ్ హాండ్స్ అన్నదాన శిబిరంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుపేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాదా ప్రసాద్ రావు, పూర్వపు రీజియన్ చైర్మన్ చక్కా రాంబాబు, ఎం వి రమణారావు,లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.

## జగనన్న విద్య కానుక పంపిణీ



**ఎస్ రాయవరం, వార్తావళి, అక్టోబర్ 9:** భీమవరంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కిట్లు పంపిణీ చేశారు. మూడు జత ఫిష్ష యూనిఫామ్స్, ఒక జత షూ, రెండు జతల సాక్సులు, బెల్టు, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఎస్జిటీ టీచర్ కళ్యాణి, వైయస్సార్ పార్టీ నాయకులు గరగ శ్రీను, మోహన రావు, వెంకటేశ్వరరావు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ శాఖ మంత్రి హాస్పటల్ నుండి క్షేమంగా తిరిగి రావాలని ప్రత్యేక ప్రార్థనలు



**రామచంద్రపురం, వార్తావళి, అక్టోబర్ 9:** సంఘ కాపరులు మరియు సువార్తికులు అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ జాన్ విక్టర్ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణు గోపాల కృష్ణ క్షేమంగా హాస్పటల్ నుండి తిరిగి రావాలని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాన్ విక్టర్ నంద మాట్లాడుతూ మంత్రి చెల్లుబోయిన వేణు గోపాల కృష్ణ హాస్పటల్ నుండి క్షేమంగా ఇంటికి తిరిగి వచ్చి, ఎప్పటిలాగే అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఎన్.ప్రసాద్, సెక్రెటరీ ప్రభు కుమార్, ట్రెజరర్ జె.జాషువా, అడ్వైజర్ సూర్య ప్రభాకర్ రావు, వై. ఇమ్మానుల్, ఆకుమర్తి చిన్న సంఘ కారులు పాల్గొన్నారు.

## మండపేటలో జగనన్న విద్యా కానుక



**మండపేట, వార్తావళి, అక్టోబర్ 9:** స్థానిక జిల్లా పరిషత్ పాలడుగు చంద్రమౌళి బాలికోన్నత పాఠశాల నందు జగనన్న విద్యా కానుక కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి సరోజినీ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమం లో పేరెంట్స్ కమిటీ చైర్మన్ శ్రీమతి నానిపల్లి దేవి వైస్ చైర్మన్ బొమ్ము చంద్ర శేఖర్ కమిటీ సభ్యులు కొవ్వాడ అప్పన్నబాబు పెన్నెడ్డి కృపావతి కె లక్ష్మిదేవి వాణీ ఉపాధ్యాయులు మందేశ్వరావు ఎన్. వెంకటలక్ష్మదితరులు ఉపాధ్యాయులు, పేరెంట్స్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కాపు కులంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తీవ్ర పరిణామాలు

**మండపేట, వార్తావళి, అక్టోబర్ 9:** చిరంజీవి కుటుంబ సభ్యులపై, కాపు కులంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని మండపేట కాపు అభ్యుదయ సంఘం నాయకులు హెచ్చరించారు. మండపేట పట్టణ కాపు అభ్యుదయ సంఘం అత్యవసర సమావేశం గురువారం కాపు అభ్యుదయ భవన్ లో జరిగింది. సామాజిక మాధ్యమాలలో దీపికా కడారి అనే మహిళ కాపుకులాన్ని, మెగాఫ్యామిలీని ఉద్ధేశపూరితంగా కించపరిచే విధంగా ఓ వీడియోలో అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా సమావేశంలో నాయకులు స్పందించారు. నిరంతరం



సేవాకార్యక్రమాలలో నిమగ్నమై ప్రజాశ్రేయస్సుకు పాటుపడే కాపుకులాన్ని, నేత్రదానం,రక్తదానం తో ఎందరికో ప్రాణదానాలు చేసిన మెగాఫ్యామిలీ పై విషంచిమ్మే ఆమె సభ్యసమాజానికి ఎంతో ప్రమాదకరమని ధ్వజమెత్తారు. నాలుక అదుపులో పెట్టుకోకపోతే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఆమె మాట్లాడిన మాటలు మహిళాలోకానికే సిగ్గు చేటు అని మండిపడ్డారు. మతిచలించి చేసిన వ్యాఖ్యలకు మండపేట కాపు అభ్యుదయ సంఘం తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జిన్నూరి సత్య సాయిబాబా, సెక్రటరీ యాళ్ళ శ్రీనివాస్, కాపు నాయకులు మెండు బాపిరాజు, కంఠంశెట్టి సత్తిబాబు, అధికారి శ్రీనివాస్,టపా పుల్లేశ్వరరావు, ఉంగరాల రాంబాబు, దూలం చక్రయ్య,దూలం నాగేశ్వరరావు, శెట్టిరవి,కొంతం ప్రసాద్,కోళ్ళ శ్రీనివాస్, సాధనాల చక్రపాణి, పేపకాయల సూరిబాబు, మామిడాల మనో పాల్గొన్నారు.




## గ్యాస్ సిలిండర్ పేలి ఆరుగురు వ్యక్తులు తీవ్ర గాయాలు

### ఇంటి యజమానురాలు మహేశ్వరి పరిస్థితి విషమం

**విశాఖ సిటీ, సబ్బవరం, అక్టోబర్ 9:** విశాఖ జిల్లా సబ్బవరం మండల కేంద్రంలో శుక్రవారం ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని అప్పారావు ఇంటిలో సంభవించిన గ్యాస్ సిలిండర్ పేలుడు ఆరుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఇంటి యజమానురాలు అప్పారావు భార్య మహేశ్వరి (45) తీవ్రగాయాలతో బాధ పడుతున్నట్లు తెలిసింది. ఈ సంఘటనకు సంబంధించి ప్రత్యక్ష సాక్షులు, ఫైర్ఆఫీసర్ దిలీప్ కుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఇక్కడ ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని ఆదిరెడ్డి పాలెం కు చెందిన ఒక వ్యక్తి ఇంట్లో లో లో అప్పారావు కుటుంబం అద్దుకుంటున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం 11 గంటల సమయంలో అప్పారావు భార్య మహేశ్వరి తమ వంటగదిలో ఇండియన్ గ్యాస్ కొత్త సిలిండర్కు కనెక్షన్ అమర్చేందుకు ప్రయత్నం చేసింది. ఆ సమయంలో ఇండియన్ కంపెనీకి చెందిన గ్యాస్ సిలిండర్ నుంచి చి గ్యాస్ లీక్ అవ్వడం ని గుర్తించిన మహేశ్వరి ఆ పక్కనే ఉన్న హరిత హోమ్ నీడ్స్ వద్దగల రాయపూర్ అగ్రహారం చెందిన అప్పారావు, గంగరాజు లను సాయం కోసం పిలిచారు. దీంతో ఆ ఇద్దరు యువకులు వచ్చి మహేశ్వరి తో పాటు లీకుఅవుతున్న గ్యాస్ను సరి చేసే ప్రయత్నం చేశారు. కానీ ఆ సిలిండరు కనెక్షన్ నా బ్ నుంచిగ్యాస్ లీకై మంటలు రావడంతో వంటగదిలోని గౌరీ మహేశ్వరి, కుమార్తె అమూల్య (15), పక్క పోర్షన్లోని నివాసం ఉంటున్న నేహా(22), సహాయపడేందుకు వెళ్ళిన అప్పారావు, గంగరాజులు బయటకు వచ్చే ప్రయత్నం చేస్తుండగా నే పెద్ద శబ్దంతో సిలిండర్ పేలింది. దీంతో తో ఆరుగురు క్షతగాత్రులు సుమారు యాభై అడుగుల దూరంలో బయటికి ఎదురుపడ్డారు. ప్రమాద తీవ్రతకు ఇంట్లోని ఫర్నిచర్, కిటికీలు, గోడలు, ధ్వంసం, కావడంతో పాటు ప్రహరీ గోడ విరిగి పడింది.

ఈ సమాచారం అందుకున్న దానికి ఫైర్ ఆఫీసర్ దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో మంటలను అదుపు చేసి, క్షతగాత్రులను 108లో మెరుగైన చికిత్స కోసం విశాఖ తరలించినట్లు ఫైర్ఆఫీసర్ తెలిపారు. సాధారణంగా ఏజెన్సీలు మావో యిస్టులు ల్యాండ్ మైండ్ అమర్చినప్పుడు అవి అవి పేలడంతో విధ్వంసం సృష్టించిన విధంగా సంఘటనా స్థలం మారటం పలువురిని ఆందోళనకు గురి చేసింది. గ్యాస్ సిలిండర్ పేలి ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మహేశ్వరి, అమూల్య, సౌమ్య, లు విశాఖలో చికిత్స పొందుతుండగా, సాయపడేందుకు వెళ్లిన ఆర్పి అగ్రహారం యువకులు అప్పారావు, గంగ రాజులకు స్థానిక ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ప్రథమ చికిత్స అందించి విశాఖ తరలిస్తున్నట్లు కృతజ్ఞతలు తెలిపారు.

## మైనర్ బాలికపై అత్యాచారం అమానుషం

**అనకాపల్లి, వార్తావళి, అక్టోబర్ 9:** ప్రజా సంఘాల ప్రతినిధులు ఒక ప్రైవేట్ కార్యాలయంలో సమావేశమై, గాజువాకలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన మైనర్ బాలికపై జరిగిన అత్యాచారాన్ని ఖండిస్తున్నామని, ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ బొట్టా చిన్నియాదవ్ తెలిపారు, ఈ కార్యక్రమంలో నూకాంబిక దేవస్థానం మాజీ చైర్మన్ బొడ్డేడ అప్పారావు



గారు మాట్లాడుతూ ,ప్రశాంత వాతావరణానికి నిలయమైన విశాఖ నగరంలో, జీవీఎంసీ గాజువాక పరిధిలో, 65 వ వార్డు వాంబే కాలనీ కి చెందిన16 సంవత్సరాల మైనర్ బాలికపై ఒక పాస్టర్ అత్యాచారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇటువంటి దురాగతానికి పాల్పడిన మానవ మృగాం పాస్టర్ పై దిశ చట్టం కింద కేసు పెట్టి కఠినంగా శిక్షించాలని, ఇటువంటి దుశ్చర్యలకు మరెవరూ పాల్పడకుండా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు, ఆంధ్ర దళిత సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సూదికొండ మాణిక్యాలరావు మాట్లాడుతూ, ఒక దళిత మహిళ అయినా 16 సంవత్సరాల మైనర్ బాలికపై ఒక పాస్టర్ అత్యాచారం చేయడం అమానుషమని, ఇటువంటి నీచానికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని మైనర్ బాలికను ప్రభుత్వం ఆదుకొని ఆమెకు మంచి భవిష్యత్తు ఏర్పాటు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు, ఈ కార్యక్రమంలో లో పట్టణ యాదవ సంక్షేమ సంఘం మాజీ ఉపాధ్యక్షుడు పల్లా సత్య అప్పారావు, యాదవ సంక్షేమ సంఘం నాయకుడు కిల్లాడ నూకరాజు, సామాజిక నాయకులు కుంచ చిన్ను తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో అన్‌లాక్ 5.0 గైడ్ లైన్స్ విడుదల...

ఇటీవల కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన అన్‌లాక్ 5.0 మార్గదర్శకాలకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. గతంలో లాగే రద్దీగా ఉండే ప్రదేశాల్లో మాస్కులు,భౌతిక దూరం తప్పనిసరి అని పేర్కొంది. మాస్క్ ధరించకుండా వచ్చేవారిని మాల్స్,సినిమా హాల్స్‌లోకి అనుమతించవద్దని ఆదేశించింది. అలాగే అన్ని సినిమా హాళ్లు, షాపింగ్ మాల్స్, షాపుల వద్ద శానిటైజర్లు ఏర్పాటు చేయాలని సూచించింది. ప్రజా రవాణా,ప్రార్థనా మందిరాల్లోనూ కోవిడ్ నిబంధనలు తప్పనిసరి అని తెలిపింది.కోవిడ్ 19 నిబంధనలు సరిగా అమలవుతున్నాయో లేదో పర్యవేక్షించేందుకు ప్రత్యేక అధికారిని నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రద్దీ ఎక్కువగా ఉండే బస్టాండ్లు,రైల్వే స్టేషన్లలో మైక్ సెట్స్ ద్వారా కోవిడ్ 19 జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించింది. అలాగే సినిమా హాళ్లలో సినిమా ప్రదర్శనకు ముందు కోవిడ్ 19 జాగ్రత్తలకు సంబంధించి టెలీ ఫిలిం ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.స్కూళ్లు,విద్యా సంస్థలు,పారిశ్రామిక కార్యకలాపాలు జరిగేచోట కేంద్ర మార్గదర్శకాలను తప్పక పాటించాలని ఆదేశించింది. విద్యార్థులు,టీచర్లు ప్రతీ పీరియడ్ తర్వాత చేతులను శానిటైజ్ చేసుకునేలా యాజమాన్యాలకు ఆదేశాలివ్వాలని అధికారులకు సూచించింది.కేంద్ర ప్రభుత్వం సెప్టెంబర్ 30న అన్‌లాక్ 5 మార్గదర్శకాలను విడుదల చేసిన సంగతి తెలిసిందే. తాజా మార్గదర్శకాల్లో అక్టోబర్ 15 నుంచి సినిమా థియేటర్లు, మల్టీప్లెక్సులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 50 శాతం సీట్లతో థియేటర్లు,మల్టిప్లెక్సుల నిర్వహణకు అనుమతినిచ్చింది. అక్టోబర్ 15 నుంచి స్కూళ్లు,విద్యా సంస్థల రీఓపెన్‌కు అనుమతినిచ్చిన కేంద్రం... దీనిపై తుది నిర్ణయాన్ని మాత్రం రాష్ట్రాలకే వదిలిపెట్టింది. స్విమ్మింగ్ పూల్స్‌లో కేవలం క్రీడాకారులకు శిక్షణ అందించేందుకు మాత్రమే అనుమతిచ్చింది. బిజినెస్ టూ బిజినెస్ ఎగ్జిబిషన్స్ కోసం సంబంధిత శాఖల అనుమతి పొందాలని తెలిపింది. ఇక అంతర్జాతీయ విమాన సర్వీసులపై నిషేధాన్ని కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ 31 వరకు పొడగించింది.

## 12న టేకు చెట్టు వేలం

**శ్రీకాకుళం, వార్తావళి, అక్టోబర్ 9:** పాతపట్నం సబ్ జైలు ఆవరణలో గల టేకు చెట్టును ఈ నెల 12వ తేదీన బహిరంగ వేలం వేయనున్నట్లు శ్రీకాకుళం సబ్ జైళ్ళ అధికారి బి.కృష్ణారావు శుక్ర వారం ఒక ప్రకటనలో తెలిపారు. జైలు ఆవరణలో ప్రమాదకరంగా ఉన్నందును దానిని తొలగించుటకు జైళ్ళ శాఖ అధిపతి అనుమతించారని పేర్కొంటూ అటవీ శాఖ అధికారుల అంచనా ప్రకారం రూ.5.50 మీటర్ల పొడవు గల చెట్టుగా ఉందని ఆయన చెప్పారు. 12వ తేదీ ఉదయం 10 గంటలకు రాజమహేంద్రవరం కోస్తాంధ్రా రేంజ్ జైళ్ళ ఉప శాఖ అధికారి ఆధ్వర్యంలో బహిరంగ వేలాన్ని పాతపట్నం జైలు ఆవరణలో నిర్వహిస్తున్నామని వివరించారు. ఆసక్తిగల వారు ప్రభుత్వ నిబంధనల ప్రకారం బహిరంగ వేలం సమయానికి ముందుగానే ధరావత్తు ధర రూ.9,200 పాతపట్నం సబ్ జైలు పర్యవేక్షణ అధికారి కార్యాలయంలో చెల్లించి వేలంలో పాల్గొనవచ్చని ఆయన తెలిపారు. వేలంలో దక్కించుకోని వారికి దరావతు సొమ్మును తిరిగి చెల్లించడం జరుగుతుందని, వేలంలో దక్కించుకున్న వ్యక్తి మొత్తం సొమ్ముతోపాటు జి.యస్.టిని చెల్లించి స్వాధీనం చేసుకోవాలని ఆయన సూచించారు. వివరాలకు సూపరింటెండెంట్, సబ్ జైలు, పాతపట్నం 9494633358, 9491160860., ఇన్ ఛార్జ్ జిల్లా సబ్ జైలు అధికారి 9494633327, 9440828285 ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చని ఆయన వివరించారు.

## 83వ వార్డులో జగనన్న విద్యా కానుక

**అనకాపల్లి, వార్తావళి, అక్టోబర్ 9:** అనకాపల్లి పట్టణం 83వ కార్పొరేట్ వార్డు పరిధిలో గల లక్ష్మీదేవి పేట ఉన్న ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో జగనన్న విద్యా కానుక కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వైఎస్ఆర్ సీపీ యువజన అధ్యక్షులు మరియు 83వ కార్పొరేట్ వార్డు పార్టీ ఇంచార్జ్ జాజుల రమేష్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. జాజుల రమేష్ మాట్లాడుతూ శాసనసభ్యులు లిశ్రీ గుడివాడ



అమర్ నాథ్‌లి గారి ఆదేశాల మేరకు ప్రతీ ప్రభుత్వ పాఠశాలలో జగనన్న విద్యా కానుక కిట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల విద్యా కమిటీ ల ఆధ్వర్యంలో ప్రతి చదువుకున్న విద్యార్థులందరికీ అందే విదంగా చూడాలనీ చెప్పడం, ఇప్పటికే అనేక పథకాలు మన ప్రియతమ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వై యస్ జగన్మోహన్ రెడ్డి గారు అమ్మవడి, జగనన్న గోరుముద్ద, వైఎస్ఆర్ కంటి వెలుగు, నాడూ నేడు, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, వంటివి చదువుకునే పిల్లలకు ఏర్పాటు చేసి నేటి బాలలే రేపటి పౌరులు, రాబోయే భావితరాలకు ఆదర్శవంతమైన యువతను తయారుచేయాలనే సంకల్పంతో, చదువుకునే రోజులు పోయి చదువు కొనే రోజులు రావడం పేద మద్య తరగతి తల్లిదండ్రులు చాలా ఇబ్బందులతో వారి పిల్లలను చదివించడం కోసం వారు పడుతున్న ఇబ్బందులను పాదయాత్రలో వారు చెప్పడం ,అప్పుడిచ్చిన మాటకు కట్టుబడి ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్కూల్లకు దీటుగా వసతులను ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాలలోనే చెరే విదంగా కార్యక్రమాలు చేపట్టి ఇతర రాష్ట్రాల వారికి ఆదర్శంగా నిలుస్తున్న నాయకుడు వై యస్ జగన్మోహన్ రెడ్డి అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ మహిళా అధ్యక్షురాలు ఏవి రత్న కుమారి, బుద్ద బాస్కర్, మొల్లేటి కొండలరావు, బుద్ద పెంటారావు, గంటా సముద్రాలు,రాయవరపు జోగి రాజు, పాము సన్నిబాబు, కొమ్మన శంకర్, మేడిశెట్టి గణేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యాకమిటీ, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు పాల్గొనడం జరిగింది.

## బిఎస్‌పి వ్యవస్థాపకులు కాన్షిరాంకు ఘన నివాళులు



**అనకాపల్లి, వార్తావళి, అక్టోబర్ 9:** బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మహనీయులు కాన్షిరాం గారి 14 వ వర్ధంతి కార్యక్రమం బి ఎస్ పి అనకాపల్లి పట్టణ అధ్యక్షులు కోరిబిల్లి విరాస్వామి ఆధ్వర్యంలో జరిగింది అనకాపల్లి ఆర్ టి సి బస్టాండ్ ఎదురుగా రిక్షా స్టాండ్ వద్ద జరిగిన ఈ కార్యక్రమం కు ముఖ్య అతిధిగా బహుజన్ సమాజ్ పార్టీ అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ సూదికొండ మాణిక్యాలరావు హాజరు అయి మహనీయ కాన్షిరాం గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు ఈ సందర్బంగా మాణిక్యాలరావు మాట్లాడుతూ సమాజం లోని అణగారిన వర్గాల బలహీనవర్గాల ప్రజల అభివృద్ధి కోసం మహనీయులు డా బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఆలోచన విధానం తో వారి ఆశయం అయిన బహుజన రాజ్యాధికారం అనే లక్ష్యం సాధన కోసం తన ఉద్యోగమును తన కుటుంబం ను సైతం త్యాగం చేసి నిరంతరం బహుజనులు సంక్షేమము కోసం జీవితం ను త్యాగం చేసిన మహనీయుడు కాన్షిరాం గారు అని అన్నారు ఆ మహనీయుని ఆదర్శంగా తీసుకోని బహుజన వర్గాల ప్రజలు బహుజన రాజ్యాధికార సాధనే లక్ష్యంగా కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమం లో రిక్షా కార్మికుల నేతలు గురుంపిల్లి వెంకటరావు మరియు నారాయణరావు రమణ నర్సింగరావు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## సకల సదుపాయాలతో ప్రభుత్వ పాఠశాలలు


**అనకాపల్లి, వార్తావళి, అక్టోబర్ 9:** స్థానిక 82 వార్డుజీవీఎంసీ గాంధీ నగర్ హై స్కూల్ లో శుక్రవారం జగనన్న విద్యా కానుక పట్టణ వైసిపి అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏ ప్రభుత్వంలో కూడా విద్యకు ప్రాధాన్యత ఇవ్వలేదని ఒక్క జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లోనే విద్య పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని



విద్యార్థి విద్యార్థులకు కార్పొరేట్ విద్య అందించాలనే ప్రభుత్వ ఉద్దేశ్యమని ఆయన తెలియజేశారు. శాసనసభ్యులు గుడివాడ అమర్నాథ్ సారథ్యంలో నియోజవర్గంలో ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ స్కూల్ దీటుగా అభివృద్ధి చేశామని అయనతెలియజేశారు. పేదవాడు కలలు సాధించాలంటే ఒక్క విద్య తోసాధ్యమని ఆయన అన్నారు. వీటితోపాటు స్కూల్లో నాడు నేడు. అమ్మ ఒడి. గోరుముద్ద. వంటి పథకాలు జగన్మోహరెడ్డి ప్రవేశపెట్టారని ఇటువంటి పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో కూడా అమలు చేయలేదని ఆయన అన్నారు. వాలెంటరీ ద్వారా ప్రజలకు ఇంటికే సంక్షేమ పథకాలు అందిస్తున్నారని, స్థానిక లక్ష్మీ దేవి పేట వ్యవసాయ క్షేత్రంలో ముప్పై మూడు ఎకరాల విస్తీర్ణంలో మెడికల్ కాలేజీ సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి నిర్మించడం జరుగుతుందని, డిసెంబర్ నెలలో ముఖ్యమంత్రి జగన్మోహన్ మెడికల్ కాలేజీ శంకుస్థాపన చేస్తారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పలక రాము. జాజుల రమేష్. ఏవి రత్నకుమారి. స్కూల్ ప్రధానోపాధ్యాయులు నాగ శివ లింగేశ్వర రావు. స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ నంబరి లక్ష్మి. చందన సతీష. కె రవి కుమార్.లక్ష్మి ఆకుల సంతోష్. దుర్గ . నంబర్ అప్పారావు. అల్లు మల్ల జయరామ్. రాజా శ్రీను. నూకమ్మ. పలక వాసు. శ్రీనివాస్.ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా అధ్యక్ష ఎన్నికలు : ట్రంప్ జో బిడెన్ .. ఎగ్జిట్ పోల్స్ ఎవరికి అనుకూలం .. !

అతి త్వరలో అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు జరగబోతున్నాయి. దీనితో అమెరికా మొత్తం ఎన్నికల హడావిడి మొదలైంది. ఇప్పుడు ఎక్కడ చూసిన కూడా అమెరికా అధ్యక్షుడి ఎన్నికల గురించే చర్చించుకుంటున్నారు. ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడిగా



మళ్లీ ట్రంప్ గెలుస్తారా ? లేక జో బిడెన్ అధ్యక్షుడిగా వైట్ హౌస్ లోకి అడుగుపెడతాడా ? అని అందరూ ఆతృతగా ఎదుచూస్తున్నారు. ప్రస్తుతం ప్రచారంలో ఇద్దరు దూసుకుపోతున్నారు. ఈ నేపథ్యంలో అగ్రరాజ్యం అమెరికా అధ్యక్ష బరిలో ఎవరూ ముందు వరసలో ఉన్నారు.. ఎగ్జిట్ పోల్స్ ఏం చెబుతున్నాయో చూద్దాం.జో బిడెన్ 1970 నుంచి రాజకీయాల్లో కొనసాగుతున్నారు. బరాక్ ఒబామా నేతృత్వంలో ఉపాధ్యక్షుడిగా బిడెన్ వెలుగులోకి వచ్చారు. అయితే నాలుగేళ్లలో ట్రంప్ ప్రభుత్వం ఏమీ చేయలేదని.. కరోనా వైరస్ నియంత్రణ వ్యాక్సిన్ ఆర్థిక మాంద్యం తదితర అంశాలపై ఫోకస్ చేశారు. అయితే ప్రెసిడెంట్ పోల్స్ లో బిడెన్ ముందువరసలో ఉన్నారు. బిడెన్ 52 శాతం ఓట్లతో ఉండగా మొదటి ప్లేస్ లో కొనసాగుతుంటే ట్రంప్ 42 శాతం ఓట్లతో ఉన్నారు. అయితే ఇదీ ఎన్నికల సమయం వరకు ఇలాగే కొనసాగుతుంది అని చెప్పలేము. గతంలో హిల్లరీ క్లింటన్ కు ఇలాగే జరిగింది అని నిపుణులు సూచిస్తున్నారు. 2016లో హిల్లరీ క్లింటన్ కు ట్రంప్ కన్నా 3 మిలియన్ ఓట్లు ఎక్కువగా వచ్చాయి. కానీ అమెరికాలో గల ఎలక్టోరల్ కాలేజ్ సిస్టమ్ వల్ల ట్రంప్అధ్యక్షుడిగా ఎన్నికైయ్యారు. ఈ సారి కూడా అలా జరిగితే మరోసారి ట్రంప్ విజయం సాధించే అవకాశం ఉంది. కానీ విశ్లేషకులు మాత్రం ట్రంప్ బిడేన్లలో ఎవరూ విజయం సాధిస్తారనే అంశంపై కరెక్టుగా అంచనా వేసి చెప్పలేకపోతున్నారు. మిచిగాన్ పెన్సిల్వానియా విస్ కోన్సిన్ రాష్ట్రాల్లో బిడెన్ లీడ్ లో ఉన్నారు. 2016లో మాత్రం లోవా ఓహియో టెక్సాస్లో 8 నుంచి 10 శాతం ఓట్లతో ముందువరసలో ఉన్నారు. అయితే ఈ సారి మాత్రం ట్రంప్ బిడేన్ మధ్య హోరా హోరీ పోరు కొనసాగుతోంది. అయితే ఈ ఇద్దరిలో ఎవరిదీ పై చేయి అంటే నవంబర్ 3 వరకు వేచి చూడక తప్పదు.

## పోరాటాల ఫలితమే హమాలీల వేతనాల పెంపుదల

**అనకాపల్లి, వార్తావళి, అక్టోబర్ 9:** సివిల్ సప్లై హమాలీల పోరాటాల ప్రభావంతోనే వేతనాలు పెంపుదలకు ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింద ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు వైఎన్ భద్రం, కోన లక్షణ పేర్కొన్నారు. గత డిసెంబర్ 2019లో కూలి రేట్లు ఎగ్రిమెంట్ పూర్తయిందని. 2020 జనవరి నుంచి నూతన కూలి రేట్లు అమలు చేయాల్సిన ప్రభుత్వం చెయ్యలేదుఅని దీంతో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దశలవారీ శాంతియుత ఆందోళన చేసినప్పటికీ ఈ ప్రభుత్వం స్పందించ లేదన్నారు ఈనెల ఎనిమిదో తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు పిలుపునివ్వడంతో ప్రభుత్వం ఆగమేఘాల మీద రాత్రి 10 గంటలకు జీవో నెంబర్ 41 విడుదల చేసిందని ఇది హమాలి కార్మికుల పోరాటాల పలితమేనని వారు స్పష్టం చేశారు. యూనియన్ ప్రతిపాదించిన అన్ని డిమాండ్లను పరిష్కరించ కుండా. యూనియన్ నాయకులు చర్చలకు ప్రభుత్వం పిలవకుండా జీవో విడుదల చేయడం పట్ల వారి ఆక్షేపణ వ్యక్తం చేశారు కరోనా సమయములో కూడా తమ ప్రాణాలు సైతం లెక్క చేయకుండా ప్రజలకు నిత్యావసర సరుకులు అందించిన కార్మిలకుకూలి రేట్లు పెంచకుండా నిర్లక్ష్యం వహించిన ప్రభుత్వం. కార్మికుల సమ్మెతో కూలి రేట్లు పెంపుదల చేయడం జరిగిందని గుర్తు చేశారు కార్మికుల ప్రయోజనకరంగా ఉండే ఇతర సౌకర్యాలను జీవో లో చేర్చకపోవడం ఆందోళన వ్యక్తం చేశారు జనవరి నుంచి రావలసిన ఎరియర్స్, దసరా పండగ సందర్భంగా ఆనవాయితీగా ఇస్తున్న బోనస్ ,బట్టలు,ఇతర సౌకర్యాలను సాధించేందుకు కృషి చేయవలసిన అవసరం ఉందని అన్నారు కరోనా కాలంలో విధులు నిర్వహిస్తున్న కార్మికులుకు 50 లక్షల రూపాయలు జీవిత బీమా సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు పని సమయంలో జరిగే ప్రమాదాల నుంచి కాపాడుకోవడానికి ఆర్థిక సహకారం అందించాల్సిన ఈ ఎస్ ఐ సౌకర్యం కొంతకాలంగా కోర్టులో పెండింగ్‌లో ఉందని ఆ కేసును తక్షణమే ప్రభుత్వం ఉపసంహరించుకోవాలన్నారు.

## మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తిని సత్కరించిన ఎంఎల్‌సి నాగజగదీశ్



**పరవాడ, వార్తావళి, అక్టోబర్ 9:** శుక్రవారం ఉదయం వెన్నెల పాలెం లో మాజీ మంత్రివర్యులు పెందుర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు శ్రీ బండారు సత్యనారాయణమూర్తి స్వగ్రామంలో అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షులుగా నియామకం జరిగిన తర్వాత మర్యాదపూర్వకంగా మాజీ మంత్రి గారి సలహాలు సూచనలుతీసుకోవడానికి కలిసిన సందర్భంగా సత్యనారాయణ మూర్తి గారిని ఎమ్మెల్సీ నాగ జగదీష్ శాలువా వేసి సత్కరించారు నా నియోజకవర్గం నుంచి సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా సత్యనారాయణమూర్తి తెలియజేశారు.



## శ్రీ కనకదుర్గ అమ్మవారి రాట కార్యక్రమం



**అనకాపల్లి, వార్తావళి, అక్టోబర్ 9:** గవరపాలెం సతకం పట్టు శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం వద్ద దసరా నవరాత్రి సందర్భంగా అమ్మవారి రాట కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. శరన్నవరాత్రుల సందర్భంగా. ఆలయ ప్రధాన అర్చకులు భోగాపురపు వెంకటరమణ ఆధ్వర్యంలోరాట మహోత్సవం నిర్వహించారు. అనంతరం శుక్రవారం నుండి కార్యక్రమాలు అన్ని ప్రారంభిస్తామని ఆలయ వర్గాలు తెలియజేశాయి. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ దాడి జైవీర్. ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ. ఆలయ నిర్వాహకులు. కాంద్రేగుల నాయుడు. కొణతాల మురళీకృష్ణ. దాడి కృష్ణ. సూరిశెట్టి నర్సింగరావు. కొణతాల బాబురావు. పొలిమేర శ్రీను. మద్దాల శంకర్రావు. కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు. రవి. కే యం నాయుడు. బుద్ధ సంతోష్. పాల్గొన్నారు.

## పేదల ఇళ్ళ నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యం

**శ్రీకాకుళం, వార్తావళి, అక్టోబర్ 9:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా ఇళ్ళ నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని గృహ నిర్మాణ శాఖ ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయ తలపెట్టిన గృహనిర్మాణ పథకం అమలులో నాణ్యత, తదితర అంశాలను పాటిచడంలో తీసుకోవలసిన చర్యలపై గృహనిర్మాణ సంస్థ ఇంజినీర్లకు శిక్షణ ఇప్పించడానికి తిరుపతి ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐ.ఐ.టీ)తో గృహనిర్మాణ శాఖ అవగహన ఒప్పందం కుదుర్చుకుంది. ఇందులో భాగంగా గృహ నిర్మాణ సంస్థ ఇంజనీర్లకు, గ్రామ సచివాలయ ఇంజనీరింగు సహాయకులకు నాలుగు రోజుల ఇంటర్నెట్ ఆధారిత శిక్షణా తరగతులు గురువారం ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం నుండి ఇంటర్నెట్ ద్వారా గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరక్టర్ టి.వేణుగోపాల్, కార్యనిర్వాహక ఇంజనీర్లు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు, సహాయ ఇంజనీర్లు, గ్రామ సచివాలయ ఇంజనీరింగు సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖపట్నం వార్తలు

## కేజిహెచ్ సూపరిండెంట్‌గా డాక్టర్ మైథిలి



**విశాఖపట్నం, దక్షిణం, వార్తావళి, అక్టోబర్ 9:** సీనియారిటీని ఆలస్యముగా గుర్తించి నీతికి, నిజాయితీకి పట్టం కట్టిన ప్రభుత్వానికి అభినందించారు. డాక్టర్ మైధిలి, డాక్టర్ పి సుందరయ్య, యాదవ్ డాక్టర్ సుందరయ్య యాదవ్ కేజీహెచ్ ఆర్థో విభాగంలో పనిచేసి కష్టమైన సర్జరీలలో భాగస్వామ్యం అయ్యారు.రాబోయే రోజులలో కే జి హెచ ని అభివృద్ధి పథంలో తీసుకు వెళ్తారని సహా డాక్టర్స్, ఉద్యోగులు వీరికి సంపూర్ణ మద్దతు ఇవ్వాలని ఆశిద్దాం.

## అక్కచెల్లెమ్మలకు బాసట!



**విశాఖపట్నం, దక్షిణం, వార్తావళి, అక్టోబర్ 9:** ఛైర్మన్ శ్రీ ద్రోణంరాజు శ్రీనివాసరాజు ఆద్వర్యంలో 41వ వార్డు వైకాపా కార్పొరేటరు అభ్యర్ధిని శ్రీమతి యాంద్రపు ఫాతిమా రాణిగారి నేతృత్వంలో వార్డు గణేష్ సహకారంతో డ్వాక్రా అక్కచెలెమ్మలకు జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలపై వారి అవగాహన కల్పించటం వారి సమస్యలు వినడటం జరిగినది. ఈ కార్యక్రమంలో నీలి భారతి మరియు ఆమె యొక్క 23 సంఘాల తాలుకా 210 మంది డ్వాకా మహిళలు హాజరయ్యారు.

## ఏపీలో భారీ వర్షాలు



**అమరావతి, వార్తావళి, అక్టోబర్ 9:** ఏపీలో భారీ వర్షాలు కురస్తాయంటోంది వాతావరణశాఖ. దక్షిణ కోస్తాంధ్ర పరిసరాల్లో 3.1 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది.. మధ్య ఒడిశా మీదుగా ఉపరితల ద్రోణి ఏర్పడింది. రాయలసీమ మీదుగా దక్షిణ తమిళనాడు వరకు ఉపరితల ద్రోణి.. ఉత్తర అండమాన్ సముద్రాన్ని ఆనుకుని తూర్పు మధ్య బంగాళాఖాతంలో శుక్రవారం అల్పపీడనం ఏర్పడనుంది. 24 గంటల్లో అది వాయుగుండంగా మారి పశ్చిమ వాయువ్య దిశగా ప్రయాణించి, 11న ఉత్తరాంధ్ర-దక్షిణ ఒడిసా మధ్య తీరం దాటే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. తెలంగాణ పరిసరాల్లో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. వీటి ప్రభావంతో రెండు రోజుల పాటూ భారీ వర్షాలు కురస్తాయంటోంది వాతావరణశాఖ.

## విమానం సీటు కిందే 3 కిలోల బంగారం పెట్టుకొచ్చాడు



కస్టమ్స్ అధికారులు స్మగ్లింగ్ పైన ఎంతటి నిఘా పెట్టినప్పటికీ కేటుగాళ్లు మాత్రం తమ పనిని యధేచ్ఛగా సాగిస్తున్నారు. తాజాగా చెన్నై అంతర్జాతీయ విమానాశ్రయంలో దుబాయ్ నుంచి వచ్చిన ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానంలో ఏకంగా 3.15 కిలలో బంగారాన్ని పట్టేశారు.ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ఫ్లైట్ 1644లో 3.15 కిలోల బంగారాన్ని రెండు పార్శిళ్లలో పెట్టుకుని ఇద్దరు తమతమ సీట్ల కింద ఏదో మామూలు సామాగ్రలా పెట్టుకొచ్చారు. ఐతే ఈ బంగారాన్ని ఇంత ధైర్యంగా వారు తమ సీట్ల కిందే పెట్టుకువచ్చారంటే ఇందులో ఎయిర్ పోర్ట్ అధికారుల ప్రమేయం కూడా వుండొచ్చన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాగా స్వాధీనం చేసుకున్న బంగారం విలువ సుమారు రూ. 1.64 కోట్లు వుంటుందని అంచనా వేస్తున్నారు అధికారులు.

## జర్నలిస్టులకు విజ్ఞప్తి

ఈ నెల 4వ తేదీలోగా ఆన్‌లైన్‌లో అక్రిడిటేషన్లు కోసం దరఖాస్తు చేసుకున్న వారు ఈ నెల 13వ తేదీ లోగా printout of applications, with necessary supporting documents, ఉప సంచాలకులు, సమాచార పౌర సంబంధాల శాఖ, విశాఖపట్నం వారి కార్యాలయంనకు అందజేయవలసినదిగా కోరడమైనది.

## మేమిచ్చే తీర్పులపై అసహనం ఉంటే సుప్రీంకోర్టు కెళ్లండి...



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ సభాపతి తమ్మినేని సీతారాంపై ఏపీ రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానమైన హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. తామిచ్చే తీర్పులపై అసహనం ఉంటే సుప్రీం కోర్టు వెళ్లాలంటూ ఘాటైన వ్యాఖ్యలు చేసింది. ఏపీలో వైకాపా ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఆ పార్టీ నేతలు అధికార బలంతో హైకోర్టు ఇచ్చే తీర్పులను తూర్పారబడుతూ, విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ వ్యాఖ్యలపై జాతీయ స్థాయిలో తీవ్రమైన విమర్శలు వచ్చాయి. అదేసమయంలో కోర్టు తీర్పులపై వైకాపా నేతల విమర్శలను ఆక్షేపణ చేస్తూ హైకోర్టులో ఓ పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారణ జరిపిన కోర్టు... న్యాయ వ్యవస్థను ఉద్దేశించి ఏపీ స్పీకర్ తమ్మినేని సీతారాం చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేసింది. బాధ్యతా యుతమైన రాజ్యాంగబద్ధ పదవిలో ఉండి న్యాయవ్యవస్థపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదని హితవు పలికింది. హైకోర్టు వెలువరించిన తీర్పులపై అసహనం ఉంటే సుప్రీంకోర్టును ఆశ్రయించాలని... బహిరంగంగా కోర్టు తీర్పులపై వ్యాఖ్యలు చేయడం మంచి పద్ధతి కాదని చెప్పింది. ఏపీలో నెలకొన్న పరిస్థితులు దేశంలో మరెక్కడా లేవని అసహనం వ్యక్తం చేసింది.

## నంద్యాలలో దారుణం

**నంద్యాల, వార్తావళి, అక్టోబర్ 9:** నంద్యాలలో దారుణం జరిగింది. వైఎస్సార్‌సీపీ నేత, న్యాయవాది సుబ్బారాయుడు దారుణ హత్యకు గురయ్యారు. వివరాల్లోకెళ్తే.. నంద్యాల పట్టణానికి చెందిన సుబ్బరాయుడు ఉదయం వాకింగ్‌కు వెళ్లిన సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు మాటువేసి కర్రలతో కొట్టి హత్యచేశారు. విజయ పాల డెయిరీ సమీపంలో ఈ ఘటన జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి విచారణ వేగవంతం చేశారు. ఘటనా స్థలంలో క్లూస్ టీమ్ ఆధారాలను సేకరిస్తోంది. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.



## మరికొన్ని రైళ్లకు గ్రీన్ సిగ్నల్



తెలుగు రాష్ట్రాల ప్రజలకు గుడ్‌న్యూస్.. మరికొన్ని రైళ్లు పట్టాలెక్కనున్నాయి. కరోనా ప్రభావంతో నిలిచిపోయిన సర్వీసులను రైల్వే శాఖ దశల వారీగా మళ్లీ ప్రారంభిస్తోంది. ఇటీవల దేశ వ్యాప్తంగా 39 రైళ్లు నడిపేందుకు అనుమతించగా.. తాజాగా ప్రయాణికుల సౌకర్యం కోసం దక్షిణ మధ్య రైల్వే మరో ఎనిమిది ప్రత్యేక రైళ్లను నడిపేందుకు సిద్ధమైనట్లు తెలిపింది.

## నగరానికి రైలొచ్చి నేటికీ 146 ఏళ్లు నిండాయి

రైల్వే వ్యవస్థ ఆధునీకతను సంతరించుకుంటూ మెరుగైన ప్రయాణాన్ని సులభతరం చేసింది. భాగ్యనగరంలో నిజాం రాజులు ఒకటిన్నర శతాబ్దం క్రితమే రైల్వే వ్యవస్థకు శ్రీకారం చుట్టారు. కరోనా మహమ్మారి వల్ల లాక్‌డౌన్‌తో రైల్వే వ్యవస్థ కుదేలైపోయిన విషయం విదితమే. ఎంతో చరిత్ర కలిగిన కాచిగూడ రైల్వే స్టేషన్ లాక్‌డౌన్‌తో నేటికీ తెరచుకోక పోగా సికింద్రాబాద్, హైదరాబాద్ రైల్వే స్టేషన్లకు పరిమితంగానే రైళ్లను నడుపుతున్నారు.



## కరోనా పోయింది.. కానీ ఈ అప్పులే గుదిబండగా మారాయి!

కరోనా వైరస్ మిగిల్చిన విషాదాలు.. ఆర్థిక ఇబ్బందులు ప్రజలను పట్టి పీడిస్తున్నాయి. వైరస్ ను ఎదుర్కొని బతుకు జీవుడా అంటూ బయటపడిన వారు కూడా ఆస్పత్రుల్లో ఖర్చులు చూసి ఆర్థిక భారంతో చస్తున్న వారు ఎందరో ఉన్నారు. కరోనాను జయించి బతికినా.. చేసిన అప్పులు తీర్చే మార్గం లేక కుమిలిపోతున్న పరిస్థితి నెలకొంది. చైనాలో పుట్టిన కరోనా వైరస్ మొదట పట్టణాల్లోనే విజృంభించింది. ఆ తరువాత పల్లెలకు పాకి ప్రజల జీవనవ్యవస్థను చిన్నాభిన్నం చేసింది. కరోనా రాకుండా ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా ఏదో రకంగా వైరస్ బారినపడడం ఇప్పుడు కామన్ అయిపోయింది. మన ఊర్లోనే కాదు.. మన పక్కనే కరోనా ఉన్నా కూడా తెలియని పరిస్థితి నెలకొంది. కరోనా వైరస్ ప్రజల ఆరోగ్యాన్నే కాకుండా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసింది. ప్రస్తుతం వైరస్ వ్యాప్తి తగ్గి ఆర్థికంగా పుంజుకుంటుందని అందరూ అంటున్నా గ్రామాల్లో పరిస్థితి మాత్రం భయానకంగా ఉంది. కరోనా వైరస్ ప్రభావం తగ్గినా కానీ కొన్ని గ్రామాలు పట్టణాల్లోని పేదలు మధ్యతరగతి వారు ఆర్థికంగా తీవ్రంగా దెబ్బతిన్నారు. ఇందుకు ఉదాహరణంగా ఆంధ్రప్రదేశ్లోని తూర్పుగోదావరి జిల్లా ఉదాహరణగా తీసుకోవచ్చు. దేశంలోనే కరోనా తీవ్రతలో రెండోస్థానంలో ఆంధ్రప్రదేశ్ ఉంది. రాష్ట్రవ్యాప్తంగా చూస్తే తూర్పుగోదావరి జిల్లా మొదటి స్థానంలో ఉంది. కరోనా ప్రారంభ సమయంలో ఈ జిల్లాలో పెద్దగా ప్రభావం లేకున్నా ఆ తరువాత కేసులు విజృంభించాయి. రాష్ట్రవ్యాప్తంగా లాక్డౌన్ ఉన్నా కొందరికి లక్షణాలు కనిపించడంతో ఆసుపత్రిల్లో జాయిన్ అయ్యారు. ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం లేని కొందరు ప్రైవేట్లో చికిత్స చేయించుకున్నారు. వైరస్ నుంచి కోలుకున్నా ఆర్థికంగా తీవ్ర అప్పుల్లో కూరుకుపోయారు. కరోనా చికిత్సకు 5 నుంచి 20 లక్షల వరకు చేసిన పేదలు మధ్యతరగతి వారు ఇప్పుడు అప్పులు తీర్చే మార్గం లేక.. ఉపాధి లేక బతికి చెడ్డ వారుగా మిగిలిపోతున్నారు. ఈ పరిస్థితి ఎక్కువగా ఎగువ మధ్యతరగతి వారికే ఉందని తెలుస్తోంది. సామాన్యులు కూలీలు వారి పనులు చేసుకుంటూ జీవనం గడుపుతున్నారు. మధ్యతరగతి వారి పరిస్థితి మాత్రం చెప్పలేని పరిస్థితి దాపురించింది. కరోనా వైరస్ సోకి ఆసుపత్రిలో చికిత్స చేసుకున్నవారికి ఏపీ ప్రభుత్వం రూ. 2వేలు ఇస్తానని తెలిపింది. అలాగే మృతి చెందిన వారికి రూ.15 వేలు అందిస్తామన్న హామీ మరిచింది. తొలుత కరోనా సోకి ఇంట్లో చికిత్స తీసుకుంటున్న వారికి ప్రభుత్వం కిట్లు అందజేసింది. ఆ తరువాత దానిపై శ్రద్ధ ఉంచకపోవడంతో బాధితులు ప్రైవేట్లో కొనుగోలు చేసుకున్నారు. దీంతో ఉన్న ఆదాయమంతా మందుల ఖర్చులకే పోయిందంటున్నారు. అటు ప్రోత్సాహం లేక.. ఇటు ఆదాయంల లేక మధ్యతరగతి జీవుడు ఇప్పటికీ కుమిలిపోతున్నాడు. కరోనా ప్రభావం కొంతకాలమే అనుకున్నా.. ఆర్థికంగా మాత్రం శాశ్వతంగా నష్టపోయే అవకాశముందని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## భూమి లాంటి గ్రహాలు మరో 24..

అంగారకుడిమీద నీటి జాడలు కనిపించాయి. చంద్రుడి మీద మనం నివసించవచ్చు.. అంతరిక్షంలో రెస్టారెంట్లు కట్టవచ్చు.. అనే వార్తలు ఇప్పటివరకు చాలా విన్నాం. కానీ ఇతర గ్రహాల్లో నివసించవచ్చా.. అక్కడ నివాసయోగ్యంగా ఉంటుందా? అన్న విషయంపై చాలా కాలంగా శాస్త్రీయ ఆధారాలు లేవు. చంద్రుడి మీద కొంతప్రాంతం నివాసయోగ్యం ఉందని.. అమెరికా అక్కడికెళ్లి వెంచర్లు ఏర్పాటు చేయబోతున్నదని కొంతకాలం క్రితం వార్తలు వినిపించాయి. ఇతర గ్రహాల్లో నివసించడం.. ఇప్పటివరకు మనం సినిమాల్లో నవలల్లో మాత్రమే చదివాము. కానీ అమెరికాకు చెందిన వాషింగ్టన్ స్టేట్ యూనివర్సిటీ మాత్రం ఈ విషయంపై కొంత లోతైన పరిశోధన చేసింది. మానవాళి నివసించడానికి భూమికాకుండా మరో 24 గ్రహాలు ఉన్నట్టు వర్సిటీ శాస్త్రవేత్తలు కనిపెట్టారు. వాషింగ్టన్ స్టేట్ యూనివర్సిటీ శాస్త్రవేత్త డిర్క్ షుల్జే మాకుచ్ ఆధ్వర్యంలో పరిశోధనలు జరిగాయి. అంతేకాకుండా ఈ పరిశోధనలకు సంబంధించిన పలు అధ్యయనాలు ఆస్ట్రోబయాలజీ జర్నల్ లో కూడా ప్రచురితం అయ్యాయి. ఈ 24 గ్రహాల్లో మనుషులు ఇతర జీవరాశులు ఉండొచ్చని.. అంతే కాకుండా ఈ గ్రహాలు వేల ఏళ్ల క్రితమే ఏర్పడ్డాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అయితే అక్కడ వాతావరణం భూమికంటే కొంచెం వేడిగా ఉండొచ్చని వారు అభిప్రాయపడుతున్నారు. తేమ ఎక్కువగా ఉంటుందని గుర్తించారు. వీటిలో కొన్ని గ్రహాల కక్ష్యలోని నక్షత్రాలు మన భూమి కంటే బాగా ఉన్నట్టు పేర్కొన్నారు. వీటిపై జీవం సులభంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ 24 గ్రహాలు 100 కాంతి సంవత్సరాలకు పైగా దూరంలో ఉన్నట్టు షుల్జే మాకుచ్ తెలిపారు.

## చంద్రబాబు అక్రమాస్తుల కేసు విచారణ


### లక్ష్మీపార్వతి పిటిషన్‌పై ఏసీబీ కోర్టులో..

మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబునాయుడి అక్రమాస్తులపై విచారణ కోరుతూ వైసీపీ నేత లక్ష్మీపార్వతి దాఖలు చేసిన పిటిషన్ ఇవాళ మరోసారి హైదరాబాద్ ఏసీబీ కోర్టులో విచారణకు వచ్చింది. 2004 ఎన్నికల అఫిడవిట్‌లో చంద్రబాబు చూపిన ఆస్తుల ఆధారంగా లక్ష్మీపార్వతి గతంలో ఈ పిటిషన్ దాఖలు చేశారు. 1987 నుంచి 2005 మధ్య చంద్రబాబు భారీగా అక్రమాస్తులను పెంచుకున్నారని ఆరోపిస్తూ గతంలో వైసీపీ నేత లక్ష్మీపార్వతి ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఏసీబీ కేసు కొనసాగుతున్న నేపథ్యంలో 2005లో హైకోర్టు నుంచి పొందిన స్టే ఈ మధ్య వరకూ కొనసాగింది. అయితే పెండింగ్‌లో ఉన్న స్టేలు ఎత్తేయాలని సుప్రీంకోర్టు తీసుకున్న నిర్ణయంతో చంద్రబాబు స్టే ఎత్తేశారు. దీంతో ఈ కేసు రెగ్యులర్ విచారణ కొనసాగుతోంది. అయితే కరోనా కారణంగా ఈ విచారణకు ఆటంకం కలిగింది. మేనమామగా మారిన సీఎం జగన్.... మీరు చదవండి నేను చదివిస్తా... రూ.650 కోట్ల ఖర్చుతో...!! కరోనా కాస్త తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో హైదరాబాద్‌లో పలు కోర్టుల కార్యకలాపాలు తిరిగి ప్రారంభం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో చంద్రబాబు ఆస్తుల కేసు కూడా విచారణకు వచ్చింది. దీనిపై ఇవాళ వాదనలు విన్న న్యాయస్థానం వచ్చే నెల 21కి వాయిదా వేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రజాప్రతినిధులపై కేసులను సత్వరం పరిష్కరించాలని కేంద్రం, సుప్రీంకోర్టు నుంచి ఒత్తిడి పెరుగుతున్న ఈ నేపథ్యంలో ఈ కేసులోనూ సాధ్యమైనంత త్వరగా విచారణ పూర్తిచేసేందుకు ఏసీబీ కోర్టు సిద్దమవుతోంది.

## శ్రీ పార్వతి జడలరామలింగేశ్వరస్వామి ఆలయం, చెరువుగట్టు, నార్కెట్‌పల్లి

నల్గొండ జిల్లాలో అతి పురాతనమైన ఆలయాల్లో ఒకటిగా పేరుగాంచిన ఆలయం చెర్వుగట్టు జడల రామలింగేశ్వరస్వామి వారి ఆలయం. పరశురాముడు ఈ శివలింగాన్ని ప్రతిష్టించినట్లు ప్రతీతి. క్షత్రియ సంహారానంతరం, తన పాప ప్రక్షాళన కోసం పరశురాముడు 108 శివలింగాలను ప్రతిష్టించాడనీ, ఆయన ప్రతిష్టించిన 108 శివలింగాలలో చివరి లింగం జడల రామలింగేశ్వర స్వామిదని స్థలపురాణం. నల్గొండ జిల్లా నార్కట్ మండల కేంద్రానికి ఆరు కిలో మీటర్ల దూరంలో ఎల్లారెడ్డి గూడెం అనే అందమైన గ్రామంలో ఈ ఆలయం వెలసింది. ఆ గ్రామానికి తూర్పు వైపున ఒక చెరువు, ఆ చెరువు గట్టున పార్వతీ సమేత మల్లిఖార్జున స్వామి దేవాలయం ఉంది. ఆ దేవాలయానికి పశ్చిమాన గల కొండపై శ్రీ జడల రామలింగేశ్వర స్వామి ఆలయం భక్తులను విశేషంగా ఆకర్షిస్తోంది. ఈ క్షేత్రం నల్గొండకు 14 కిలో మీటర్ల దూరంలో, అద్దంకి నార్కట్ పల్లి ప్రధాన రహదారికి ఒక కిలో మీటరు దూరంలో ఉంది.

**స్థలపురాణం:** పూర్వం హైహయ వంశ మూలపురుషుడు, కార్త వీర్జార్జున చక్రవర్తి సపరివారంగా వేటకోసం దండకారణ్యానికి బయలుదేరాడు. అవిశ్రాంతంగా వేటాడిన పిదప బడలికకు గురైన చక్రవర్తి, సపరివారంగా సమీపంలోని జమదగ్ని ఆశ్రమానికి వెళ్ళాడు. అప్పుడు జమదగ్ని మహర్షి తన దగ్గరున్న ధేనువు సాయంతో క్షణాలతో వేలాది సంఖ్యలలో ఉన్న రాజ పరివారానికి షడ్రసోపేతమైన విందు భోజనాన్ని ఏర్పాటు చేసాడు. ఆ ధేనువు మహత్తును మహర్షి దగ్గర అడిగి తెలుసు కున్న కార్తవీర్యార్జునుడు తనకు ఆ ధేనువు కావాలని అడుగుతాడు. అందుకు మహర్షి తిరస్కరించడంతో కుపితుడైన కార్తవీర్యార్జునుడు, జమదగ్నిని సంహరించి ధేనువును తీసుకుని



వెళతాడు. ఆ సమయంలో పరశురాముడు బయటకు వెళ్లి, తిరిగి పరశువుతో (దొడ్డలి) కార్త వీర్యార్జుని సంహరించి, ఇరవై ఒక్కసార్లు భూ ప్రదక్షిణం చేసి క్షత్రియ సంహారం చేస్తాడు. క్షత్రియ వధానంతరం, తాను చేసిన పాప పరిహారార్థం దేశం నలుమూలలా 108 శివలింగాలను ప్రతిష్టించి, ఒక్కొక్క లింగం చెంత వేలాది సంవత్సరాలు తపస్సు చేసి, ఆ తపోఫలాన్ని, ఆ క్షేత్రానికి ధారపోసి, మానవ కళ్యాణానికి పాటుబడ్డాడు. అలా ప్రతిష్టించిన శివలింగాలలో చిట్టచివరిదైన 108వ శివలింగం ఈ చెర్వుగట్టు క్షేత్రంలోని జడల రామలింగేశ్వరుడు. ఈ ప్రదేశంలో పరశురాముడు శివుని వేడుతూ.. ఎంతకాలం తపస్సు చేసినప్పటికీ శివుడు ప్రత్యక్షం కాకపోవడంతో, కోపగించుకున్న పరశురాముడు తన గడ్డలితో శివలింగం ఊర్ధ్వభాగంపై ఒక దెబ్బ వేశాడు. అప్పుడు శివుడు ప్రత్యక్షమై, ఇంత కాలం నువ్వు తపస్సు చేసిన ప్రాంతం, ప్రముఖ శైవ క్షేత్రంగా వెలుగొందుతుందని, కలియుగాంతం వరకు తానిక్కడే ఉండి భక్తులకు అనుగ్రహిస్తుంటానని చెప్పాడు. అనంతరం పరశు రాముడు కూడ ఇక్కడే లింగాకృతిని పొంది శివసాయుజ్యాన్ని పొందాడట. పరశురాముని ఆత్మలింగము జడల రామలింగేశ్వరాలయానికి దరిదాపుల్లో వేరొక గుహలో ఉంది. రామలింగేశ్వరుని ఊర్ధ్వభాగాన పరశురాముడు గండ్ర గొడ్డలితో దెబ్బవేసిన చోట జడల వంటి నిర్మాణాలు ఉన్నాయి. అందుకనే స్వామిని జడలరామలింగేశ్వర స్వామి అని అంటారు. కొండపై గుహలోగల జడల రామలింగేశ్వరునికి 12వ శతాబ్దానికి చెందిన కాకతీయ గణపతిదేవ చక్రవర్తి గుహాలయాన్ని నిర్మించాడు. ఈ ఆలయంలో తొలి ఏకాదశినాడు, కార్తీక సోమవారాల్లో, పౌర్ణమి, మహాశివరాత్రి పర్వదినాలలో కడువైభవంగా ఉత్సవాలు జరుగుతుంటాయి.

**చెరువుగట్టు రామలింగేశ్వర ఆలయానికి ఎలా చేరుకోవాలి???**

**రైలు మార్గం :**

సమీప రైల్వే స్టేషన్లు చిత్యాల 11 కి.మీ, నల్గొండ 23.5 కి.మీ, రామన్నపేట 20 కి.మీ చెరువుగట్టు శ్రీ పార్వతి జడాల రామలింగేశ్వర స్వామి ఆలయానికి సమీప స్టేషన్లు.

**రోడ్డు మార్గం:**

సమీప బస్సు స్టేషన్లు నార్కెట్‌పల్లి 4.5 కి.మీ, నల్గొండ 23.5 కి.మీ, రామన్నపేట 20 కి.మీ చెరువుగట్టు శ్రీ పార్వతి జడాల రామలింగేశ్వర స్వామి ఆలయానికి సమీప బస్ స్టాప్.

**విమాన మార్గం :** రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం, శంషాబాద్ 101 కి.మీ మరియు వరంగల్ వద్ద 120 కి.మీ.ల వరంగల్ విమానాశ్రయం ఈ ఆలయానికి సమీప విమానాశ్రయాలు.

Printed, Published and Owned by B.V.Subrahmanyam, RK Printers, 49-23-27-1 Lalitha Nagar, Flot No: 101, Sai Tirumala Enclave, Visakhapatnam - 530016 Andhra Pradesh.
Editor B.V.Subrahmanyam, RK Printers, 49-23-27-1 Lalitha Nagar, Flot No: 101, Sai Tirumala Enclave, Visakhapatnam - 530016 Andhra Pradesh. Email : bulusu009@gmail.com, Cell : 8500159006